తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 12 వెల : 8.00





అసోంలోని తేజ్‌పూర్‌లో శనివారం సుఖోయ్ యుద్ధవిమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

# సీమకు మళ్లిస్తాం

≫ పాటు మార్కెట్ లింకేజీ చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో అరటి రైతులు 45వేల టన్నులను ప్రతియేటా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేసి రికార్డు సృష్టిస్తున్నారు. దీనికి కారణం టిడిపి ప్రభుత్వ హయాంలో అరటి రైతుల కోసం అప్పుడు సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్నచర్యలే కారణం అన్నారు. అరటి రైతులను ప్రోత్సహించినట్లే చీనీ, పట్టు రైతులు ఇతర రైతులు పండించిన పంటలకు, పండ్లకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయానికి టెక్నాలజీని అనుసంధానం చేసే విషయంలో టిడిపి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. నేటి యువత బెంగళూరు, హైదరాబాద్, ఇతర నగరాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతోంది. ఆ యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ రంగాన్ని ప్రక్షాళన చేసి అన్ని విధాలా రైతులకు మేలు కల్పించేందుకే చర్యలు తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ రేట్లు విపరీతంగా పెరిగాయి. వాటివల్లే ఎరువులు, క్రిమి సంహారక మందులు, ఇతర యంత్రాల ధరలు పెరిగాయని లోకేష్ అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుని, ఎరువులు, క్రిమి సంహారక మందులు ఇతర వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటాం. బటన్ నొక్కితేనే సబ్సిడీ ధరలతో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ధరలతో అందే విధంగా టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. రైతులకు పంటనష్టం జరిగితే ఆదుకునే విధంగా ఇన్సూరెన్స్ ప్రీమియర్‌ను మేమే కడతామని ప్రభుత్వం చెప్పింది కానీ ఆచరణలో చేతులెత్తేసిందన్నారు. పంట నష్టంపై రాజకీయ కోణంలో వైఎస్సార్ ప్రభుత్వం చూస్తూ వైఎస్సార్సీపీ రైతులకే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. చీనీ రైతులకు సంబంధించి ఇప్పటికీ మార్కెట్లో మధ్య దళారీ వ్యవస్థ ఉందని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

**తలపాగా చుట్టి.. పంచె కడతా..:**

యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తూ.. పాదయాత్రను పూర్తి చేసి రైతుల మనస్సును గెలిచిన తర్వాత టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. తాత ఎన్టీరామారావు తరహాలో తలపాగా చుట్టి పంచె కడతానని యువనేత నారా లోకేష్ వెల్లడించారు. విశ్రాంత ప్రొఫెసర్ రమేష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోకేష్ మాట్లాడుతూ.. ఏదో ఫోజులు ఇవ్వాలని ఇప్పుడు తలపాగా చుట్టి, పంచెలు కట్టడం సరికాదని, రైతుల మనస్సు గెలిచిన తర్వాతనే తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల బాగుకోసం ప్రయత్నిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ప్రభుత్వంపైన పోరాడుతున్నాని, ప్రజలు కూడా తగిన రీతిలో స్పందించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా స్పందించాలన్నారు. పిల్లల ఆలోచనలను బట్టి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఏతల్లిదండ్రులకైనా ఉందని, తన కుమారుడు దేవాన్ష్ వ్యవసాయంపై మొగ్గు చూపితే తప్పక ప్రోత్సహిస్తానని లోకేష్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# అవినీతిపై కొరడా

≫ లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం. మండల స్థాయి వరకు కూడా ఏసిబిని బలోపేతం చేయాలిఅవినీతి నిరోధం, దిశ, ఎస్ఈబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లో ఉండాలి, ఈ మూడు అంశాలను పర్యవేక్షించడానికి ప్రతి జిల్లా స్థాయిలో ఒక అధికారి ఉండాలి. దిశ మాదిరిగా అవినీతి నిరోధానికి ఒక యాప్‌ను పెట్టాలనే ఎసిబి యాప్ తీసుకుని వచ్చామన్నారు. నెలరోజుల్లోగా యాప్‌ను తయారు చేయాలి, కార్యచరణ కూడా సిద్ధం చేయాలి. దీని ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు, తమ వద్దనున్న ఆడియో, వీడియో సహా పత్రాలను నేరుగా అప్‌లోడ్ చేయొచ్చు వీటిని నిర్ధారించడానికి అధునాతన ఫోరెన్సిక్ వ్యవస్థలు కూడా ఉండాలన్నారు. లంచాల కేసుల్లో అరెస్టయిన వారికి వేగంగా శిక్షలుకూడా పడాలన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను పరిశీలించి, మార్పులు, చేర్పులు ఉంటే చేసి సమర్థవంతంగా అమలు చేయాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాల్లో అవినీతికి, లంచాలకు తావు ఉండకూడదు. ఏ అవినీతి వ్యవహారంపైన ఏసిబి పర్యవేక్షణ చేపట్టాలి ప్రభుత్వ పథకాల్లో అవినీతిపైన వచ్చిన ఫిర్యాదులపైన ఎసిబి దృష్టి పెట్టాలి సంబంధిత శాఖలు ఆ ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను ఎసిబి పర్యవేక్షించాలి దీనికోసం వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎసిబి మధ్య సినర్జీ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలిఏసిబికి ఫిర్యాదు చేయాల్సిన నంబర్‌ను ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా బాగా కనిపించేలా హోర్డింగ్స్ పెట్టాలి-యాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయొచ్చుఅన్నదానిపై తగిన సూచనలు కూడా ఈ హోర్డింగ్‌లో ఉండాలి. దిశయాప్‌లు ఇంకా డౌన్‌లోడు కావాల్సి ఉంది. ఈ యాప్ కచ్చితం అందరు ఆడపిల్లల దగ్గర ఉండాలి. ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టిన ప్రతి బాలిక, మహిళ చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు. ఆపద, అవసరత సమయాల్లో ఎస్ఓఎస్ బటన్ నొక్కినా ఫోన్‌ను 5 సార్లు అటు, ఇటు ఊపితే చాలు 10–15 నిముషాల్లో పోలీసులు ఉంటారు. ఎంత వేగంగా ఘటనా స్థలానికి చేరగలిగితే అంతే వేగంగా నేరాన్ని నివారించగలుగుతాం. దీని వల్ల మహిళలు, బాధితులకు భద్రత కల్పించే విషయంలో గొప్ప మార్పు వస్తుంది. మద్యం అక్రమ రవాణా, అక్రమ మద్యం తయారీలను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. విద్యా సంస్థల మీద పూర్తిగా నిఘా పెట్టాలి. ఎక్కడ ఏం జరిగిన.. మనకు వెంటనే సమాచారం వచ్చేలా అందుకు తగ్గ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేవలం డ్రగ్స్‌ను విక్రయిస్తున్న వారిపైనే కాకుండా.. మూలాల్లోకి పోయి.. ఆ వ్యవస్థలను కూకటి వేళ్లతో పెకలించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీసుకు కూడా దిశ, ఎస్ఈబి, ఏసిబి ఈ మూడింటి కార్యకలాపాలపైన అవగాహన కల్పించాలని సిఎం జగన్ అన్నారు. యాప్స్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు, దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న వారికి సలహాలు, సూచనలను నోటిఫికేషన్స్ రూపంలో పంపించాలని సిఎం జగన్ సూచించారు. దీనివల్ల ఘటన జరగ్గానే యాప్‌ను చురుగ్గా వాడుకునేలా సిద్ధంగా ఉంటారని సీఎం జగన్ అన్నారు. నేర నిర్ధారణకు అత్యంత కీలకమైన ఫోరెన్సిక్ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. అవసరమైన వాటిని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అధికారులకు స్పష్టం చేసిన సిఎం. ఏసిబికి యాప్ ద్వారా ఆడియో ఫిర్యాదు సైతం చేయొచ్చని పేర్కొన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనని ఆయన అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లోగా ఏసిబి యాప్ రూపకల్పన జరగనుందని, నేర నిర్ధారణకు ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. అలాగే మండల స్థాయి వరకు ఏసిబి స్టేషన్లు ఉంటాయని చెప్పారు. ఇతర విభాగాల్లో అవినీతి ఫిర్యాదులపైన ఏసిబి పర్యవేక్షణ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారాలకు రాష్ట్రంలో చోటు ఉండరాదని తెలిపారు. ఇందుకోసం.. విద్యాసంస్థల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చీకటి ప్రపంచంలో వ్యవహారాలను నిర్మూలించాలని తెలిపారు. ప్రతినెలా ఈ అంశాల్లో ప్రగతిని నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఈబికి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ దిశ తరహాలో అవినీతి ఫిర్యాదులకు గాను ఎసిబి యాప్ తేవాలని ఆయన అధికారులకు సూచించారు. ఏసిబి, దిశ, ఎస్ఈబిలు కార్యకలాపాలు సహా సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు చెక్ పెట్టాలన్నారు. అందుకు వీటికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనన్నారు.

## కిరణ్ కీలకం!

సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కలుసుకునే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కిరణ్‌కుమార్ భారతీయ జనతాపార్టీలో చేరిన సందర్భంలో సమైక్యాంధ్ర ఉద్యమ నేపథ్యంలో ఆయనతో సన్నిహితంగా ఉండి ఇప్పుడు టిడిపిలో కీలకంగా పనిచేస్తున్న కొందరు నేతలు బిజెపి తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.



శనివారం హైదరాబాద్‌లో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై చిత్రంలో ఉన్నారు

# పేదలకు ఉచిత వైద్యం

≫యాడారు. కడప నగరంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండేవి. నూతనంగా 9 అర్బన్ హెల్త్ సెంటర్లను కడప నగరంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3 అర్బన్ హెల్త్ సెంటర్లను ఈ రోజు ప్రారంభం చేసినట్లు చెప్పారు. రూ.80లక్షల ఎన్ఆప్రభుత్వ నిధులు కేటాయిస్తే మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి రూ.15లక్షల నుంచి రూ.16లక్షలు చొప్పున ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్‌లకు రూ.95 లక్షలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని 172 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని 63 ల్యాబ్ టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతోందని ఇక్కడ ఒక ఎంబీబీఎస్ డాక్టరు సుమారుగా 12 మంది పారా మెడికల్ సిబ్బంది అర్బన్ హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచితంగా నెలకు సరిపడే మందులు ఇస్తారని తెలిపారు. ఉచితంగా రక్తపరీక్షలు నిర్వమిస్తారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9 గంటల సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్‌బేగం, కార్పొరేటర్లు అజమతుల్లాఖాన్, షఫీ, పాకా సురేష్, కె.బాబు, నాయకులు తోట క్రిష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్ బాషా, నిరంజన్‌రెడ్డి, రెడ్డిప్రసాద్, జమాల్ వలీ, రామచంద్రయ్య, కాంట్రాక్టర్లు బసవరాజు, సుదాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు, అదనపు డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఈ రత్న రాజు, ఈఈ నారాయణ, డీఈలు రాజేష్, వేణుగోపాల్, ఏఈలు అంజనీ కుమార్, అబ్దుల్, వైద్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి

≫గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు. బిజెపి నేతలు రాష్ట్రంలో కుటుంబ పార్టీలను అంగీకరించమని చెప్పినట్లు సమాచారం. పోలవరం విషయంలోను అవగాహనతో మాట్లాడాలని వారు పవన్‌కు సూచించినట్లు సమాచారం. పవన్, నాదెండ్ల తాము బిజెపితో కలిసి నడుస్తామని, ఈ క్రమంలో తమ లక్ష్యం సీఎం జగన్‌ను గద్దెదించడం తమ ఆశయమని, టిడిపితో కలిసి నడవాలని చెప్పినట్లు వారే మీడియాకు వెల్లడించారు. దీనిప బిజెపి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రధాని నరేంద్రమోడీ హైదారాబాద్‌లో కుటుంబ పార్టీలపై తమ వైఖరి వెల్లడించారు. ఎపీలో జనసేనతో తాము కలిసి నడుస్తామని కుటుంబ పార్టీలతో కలిసే పనిలేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పలు పర్యాయాలు స్పష్టం చేసారు. ఇటీవల గుంటూరు వచ్చిన బిజెపి మాజీ ఎంపీ యలమంచిలి సుజన చౌదరి తన బంధువు టిడిపి నేత ఆలపాటి రాజేంద్ర ఇంటికి వచ్చిన సందర్భంలో నర్మగర్భంగా టిడిపితో తమ పార్టీ కలిసి వెళ్లాలనే భావన వ్యక్తం చేసారు. ఆ సందర్భంలోను సోము వీ ర్రాజు కుటుంబ పార్టీలతో తమ పార్టీ కలిసి అడుగులు వేయదని తెల్చిచెప్పారు. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ చివరి (మాజీ)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నిన్న బిజెపిలో చేరారు. ఆయనకు పార్టీ జాతీయ కార్యదర్శి బాధ్యతను అప్పగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయనకు ఎపి, కర్ణాటక, తెలంగాణా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అంతేకాకుండా రాజంపేట ఎంపీగా నిలిపే ఆలోచనలో ఉందంటున్నారు. ఈ పరిణామాల మధ్య సోము వీర్రాజు ఢిల్లీ చేరుకున్నారు. ఆయన మూడు రోజులు అక్కడ పార్టీ జాతీయ అధ్యక్షుడితో పాటు అమిత్‌షాతో సహా అందరు కీలకనేతలతో మాట్లాడతారు. కిరణ్‌కుమార్‌రెడ్డి చేరికను సోము హర్షిస్తున్నారు. అందువలన పార్టీ కేంద్రనాయకత్వం ఇద్దరి సమన్వయంతో కొన్ని కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి కీలకాదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. పార్టీ నాయకత్వంతో సోము రాష్ట్రంలో వైకాంగ్రెస్ పాలన, ఆ పార్టీ వైఖరిని గురించి అధిష్టానానికి తెలుపనున్నారు. ఇటీవల ఎంఎల్‌సీ ఎన్నికల్లో గెలవడానికి అవకాశం ఉన ్నప్పటికి బిజెపి ఎంఎల్‌సీ మాధవ్‌కు సహకరించని జనసేన నేత పవన్ తీరును వివరించే అవకాశం ఉందంటున్నారు.

# గ్రీన్ సిగ్నల్

≫ ఇటల రాజేందర్ స్వాగతం పలికారు. బేగంపేట్ నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోడీ సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు.

**రైల్వే స్కూల్లో చదివే విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ప్రధాని**

వందే భారత్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా రైల్లో ప్రయాణించేందుకు ట్రైన్ ఎక్కిన రైల్వే స్కూల్ విద్యార్థులను ప్రధాని ఎంతో ఆత్మీయంగా పలకరించి వారితో ముచ్చటించారు. అదేవిదంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా రైల్వే స్టేషన్లలో ప్రజలు, బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో ట్రైన్‌కు స్వాగతం పలికారు. మరికొందరు ట్రైన్ వద్ద సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్త పరిచారు.

సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ బిజేపీ కార్యాలయ సిబ్బందితో ఆప్యాయంగా పలకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీసుకున్న చొరవతో ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు పీఎం కార్యాలయం అనుమతి నిచ్చింది. దీంతో స్టేషన్‌కు చేరుకున్న సిబ్బందితో మోడీ మాట్లాడారు. ఎలా ఉన్నారంటూ వారి యోగ క్షేమాలను అడిగారు. ఎన్నిఏళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నారని వారిని అడిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న డ్రైవర్, ఆఫీస్ స్వీపర్, ఆఫీస్ బాయ్, బంగారు శ్రుతి, ఆఫీస్ ఇంచార్జి కేవీఎస్ఎన్‌రాజు, ఉమాశంకర్‌తో పాటు అక్కడికి వచ్చి మరికొందరి సిబ్బందితో ఆప్యాయంగా ప్రధాని మాట్లాడారు. దేశప్రధానిని కలిసే అదృష్టం తమకు దక్కడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# భారీగా ఐపిఎస్‌ల బదలీ

≫ పట్టణం లా అండ్ ఆర్డర్ డీసీపీగా, అక్కడ డీసీపీగా ఉన్న గరుడ్ సుమిత్ సునీల్ ఎస్ఐబీ ఎస్పీగా బదిలీ అయ్యారు. పాడేరు అదనపు ఎస్పీ తుహిన్ సిన్హా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. కాకినాడ ఎస్పీని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయమన్నారు. వెయిటింగ్‌లో ఉన్న కెవి మురళీ కృష్ణను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేసారు. అక్కడ ఎస్పీగా ఉన్న గౌతమిశాలిని విశాఖపట్టణం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండంట్‌గా బదిలీ చేసారు. డాక్టర్ అంబెద్కర్ కోనసీమ ఎస్పీ సిహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను కోనసీమ జిల్లా ఎస్పీగా బదిలీ చేసారు. విజయవాడ శాంతిభద్రతలు డిసిపి డి.మేరీ ప్రశాంతిని ఏలూరు ఎస్పీగా నియమితులయ్యారు. ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మను విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న తిరుమలేశ్వర్‌రెడ్డిని నెల్లూరు జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు, నెల్లూరు ఎస్పీ సీహెచ్ విజయరావు కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు. ఎసిబి ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నమయ్యజిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. అక్కడి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును సిఐడి ఎస్పీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కె.వి శ్రీనివాసరావును ఎస్పి అనంతపురంగా నియమితులయ్యారు. అనంతపురం ఎస్పీ ఫక్కీరప్పను ఎస్పి సిఐడిగా నియమితులయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న ఎస్‌వి మాధవరెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా ఏస్పీగా నియమితులయ్యారు. అక్కడి ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్‌ను విజయవాడ రైల్వే ఏస్పీగా నియమించారు. రంపచోడవరం అదనపు ఏస్పీ ఆపరేషన్ జి.కృష్ణకాంత్‌ను ఎస్పీ కర్నూలుగా నియమించారు. అక్కడి ఎస్పీ సిద్దార్ధ కౌశల్‌ను ఆక్టోపస్ ఏస్పీగా నియమించారు. అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ అజిత వేజెండ్లను డిసిపి విజయవాడగా నియమించారు. చిత్తూరు ఎస్పీ(పరిపాలన) పి.జగదీష్‌ను అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా నియమించారు. పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) బిందు మాధవ్ గరికపాటిని గ్రేహౌండ్స్ ఎస్పీగా నియమితులయ్యారు,

**మరికొందరు ఐఎఎస్ అధికారులు బదిలీ**

రాష్ట్రంలో మరి కొంతమంది ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇటీవల 57 మందిని ప్రభుత్వం బదిలీ చేసిన నేపథ్యంలో కొత్తగా ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు ఇందన ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇప్పటి వరకు సర్వశిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాసరావును బదిలీ చేసారు. ఆయన స్థానంలో బి.శ్రీనివాసరావును నియమించారు. ఐఎఎస్ అధికారి వెట్రిసెల్వి బదిలీ చేస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది. ప్రసవ సెలవుపై వెళ్లిన నారపురెడ్డి మౌర్యను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న హరితను తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ చేసారు. ఆయన స్థానంలో వికాస్ మర్మత్ నియమితులయ్యారు. సిసిఎల్ఏ జాయింట్ సెక్రెటరీ (విజిలెన్స్) చామకూరి శ్రీధర్‌ను, బాపట్ల జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌ను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు.

## వారం - వర్జ్యం

9-4-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
తదియ ఉ.09-09; విశాఖ మ.01-43
వర్జ్యం సా.05-38 ల 07-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతాన ప్రాప్తి. రుణాలు లభిస్తాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విద్యార్థులకు శ్రమ అధికం. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కన్య:** వాహన యోగం. సాహితీ సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** రుణాలతో ఇబ్బందులుంటాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. శారీరక శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శ్రమ అధికం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురయ్యే ఆస్కారం. ఉద్యోగులకు అధిక వత్తిడి.

**మీనం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 30818
3rd Prize Rs.3500/-
05339 14626 41481 43891 48887
58406 58887 63647 64362 66549
4th Prize Rs.200/-
0903 4395 5271 5281 5297 5446 6493
7749 9203 9792
5th Prize Rs.100/-
0350 1041 1224 1603 4627 5088 5950
6195 9305 9774
6th Prize Rs.50/-
0093 1392 2849 5210 6592 7727 8959
0265 1715 3274 5303 6725 7728 8984
0375 1792 3553 5486 6834 7789 8990
0471 1847 3585 5571 6975 7869 9106
0523 1945 3729 5587 7093 7872 9185
0561 1992 3770 5763 7109 7879 9215
0633 2145 3942 5782 7153 7962 9488
0659 2208 4011 5825 7277 8430 9555
0953 2242 4454 6062 7282 8588 9563
0966 2262 4501 6114 7345 8623 9828
0981 2288 4838 6180 7399 8656
1075 2324 4840 6350 7540 8675
1203 2506 4867 6486 7567 8775
1229 2603 5082 6515 7595 8799
1234 2645 5175 6576 7724 8942

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 524537
2nd Prize Rs.7000/- 97990
3rd Prize Rs.3500/-
07555 20982 27546 30191 37084
42039 48511 70174 95458 95989
4th Prize Rs.200/-
0346 1225 1565 1874 3413 6598 7491
7785 9020 9758
5th Prize Rs.100/-
3401 3469 3924 4157 4620 5737 5770
7578 9035 9861
6th Prize Rs.50/-
0100 1083 2199 3671 5468 7082 9308
0228 1271 2201 3683 5654 7168 9435
0264 1335 2403 3792 5703 7221 9601
0423 1346 2420 3837 5724 7385 9615
0491 1349 2673 3935 6248 7386 9694
0517 1379 2983 4010 6295 7579 9721
0555 1398 3013 4061 6351 7674 9732
0583 1511 3107 4077 6370 8057 9750
0699 1524 3126 4426 6420 8177 9855
0712 1625 3190 4596 6430 8227 9888
0721 1626 3271 4668 6437 8459
0745 1629 3388 4869 6699 8558
0756 1654 3520 4920 6849 8685
0810 1915 3529 4949 6886 8902
0841 2189 3603 5437 6978 9184

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 146749
2nd Prize Rs.7000/- 88020
3rd Prize Rs.3500/-
18165 19812 28117 50730 55552
66938 68138 70560 87910 89962
4th Prize Rs.200/-
0500 0643 1468 1630 2387 4357 4471
6558 8512 8624
5th Prize Rs.100/-
0963 1435 2598 3302 3530 3653 5050
6188 6989 9803
6th Prize Rs.50/-
0042 2025 2975 4853 6351 7445 8691
0129 2027 2980 4946 6360 7738 8700
0179 2227 3166 4968 6458 7773 8957
0229 2253 3256 5058 6465 7861 9020
0348 2259 3326 5102 6546 7885 9121
0443 2275 3648 5141 6700 7928 9395
1037 2528 3763 5270 6725 8137 9406
1436 2619 3814 5429 6770 8168 9522
1443 2640 4025 5451 7017 8245 9556
1496 2665 4093 5453 7059 8274 9685
1581 2692 4098 5620 7247 8284
1748 2767 4229 5659 7279 8408
1909 2881 4496 5719 7332 8458
1938 2898 4781 5882 7337 8640
2014 2932 4823 6237 7419 8653

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 863891
2nd Prize Rs.7000/- 72286
3rd Prize Rs.3500/-
08207 26395 52755 61780 69500
71168 85454 88589 91861 94614
4th Prize Rs.200/-
3153 3501 4509 4929 5573 5768 6107
7890 8598 9599
5th Prize Rs.100/-
0381 0849 0987 1559 2034 4403 4550
7152 8526 9992
6th Prize Rs.50/-
0024 2100 4185 5668 6782 8150 9279
0328 2171 4197 5699 6785 8181 9311
0366 2236 4257 5725 6888 8239 9322
0393 2285 4603 5770 6914 8244 9611
0660 2330 4628 5947 6924 8293 9640
0699 2515 4919 6095 6930 8453 9711
0851 2535 5003 6112 6978 8462 9758
0880 2824 5243 6134 7030 8493 9887
1190 2915 5316 6151 7204 8726 9908
1332 3163 5362 6193 7214 8908 9958
1477 3212 5481 6349 7270 8983
1480 3482 5651 6406 7370 9047
1591 3918 5653 6581 7406 9171
1801 3961 5656 6724 7586 9266
2053 3990 5660 6737 7632 9277

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 621852
2nd Prize Rs.7000/- 49123
3rd Prize Rs.3500/-
04061 07486 23292 28896 30253
36950 42844 49149 72949 93105
4th Prize Rs.200/-
1784 2969 2978 3174 3253 3532 3795
8137 8434 8655
5th Prize Rs.100/-
0648 1156 2498 5171 5337 6608 6689
7408 7730 9808
6th Prize Rs.50/-
0248 1712 3182 4481 6157 7872 9088
0403 2046 3262 4629 6219 7981 9190
0491 2148 3337 4683 6222 7993 9231
0575 2153 3415 4733 6500 8184 9466
0619 2201 3541 4810 6605 8185 9491
0636 2417 3550 4911 6944 8335 9590
0643 2502 3558 5219 6988 8377 9756
0667 2534 3789 5311 7108 8515 9880
0748 2582 3839 5498 7201 8554 9958
0794 2635 3903 5578 7389 8576 9975
0876 2707 3924 5691 7446 8648
1273 2819 3971 5751 7481 8669
1398 2897 4040 5864 7516 8967
1664 2973 4338 5974 7693 8996
1709 3070 4381 6144 7803 9037

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 469573
2nd Prize Rs.7000/- 90980
3rd Prize Rs.3500/-
04835 21621 27954 29282 41535
42528 46551 53415 55528 90995
4th Prize Rs.200/-
0181 0742 0750 0881 2529 3844 4014
4050 6463 9662
5th Prize Rs.100/-
0717 1993 2961 3183 6294 7245 7559
7946 8866 9857
6th Prize Rs.50/-
0306 1860 3413 4512 5889 7791 9168
0309 1896 3449 4736 6066 7814 9207
0394 1920 3452 4776 6191 7971 9227
0417 2540 3507 4916 6477 8035 9336
0548 2591 3558 5104 6654 8100 9598
0559 2628 3581 5143 6674 8182 9683
0622 2805 3588 5197 6858 8232 9826
0791 2869 3612 5234 6879 8278 9905
0898 2972 3671 5456 6974 8346 9920
0987 2974 3681 5460 6983 8397 9987
0996 3025 4000 5695 7052 8422
1381 3162 4052 5717 7502 8441
1415 3226 4216 5779 7562 8769
1603 3242 4395 5861 7665 8800
1820 3397 4438 5875 7667 8922

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 355238
2nd Prize Rs.7000/- 78725
3rd Prize Rs.3500/-
02250 26109 37537 38002 65106
66836 74282 80175 91584 97274
4th Prize Rs.200/-
0099 1350 2098 3085 4303 5654 5982
7956 8829 9421
5th Prize Rs.100/-
2272 2597 2635 3937 5117 5421 5903
6069 6480 8211
6th Prize Rs.50/-
0095 1906 4060 5290 6798 8132 9158
0318 2289 4095 5291 6874 8340 9174
0365 2865 4172 5320 6928 8353 9248
0612 2911 4180 5490 7084 8416 9389
0639 2944 4304 5653 7308 8547 9610
0676 2980 4333 5947 7337 8555 9651
0708 3186 4364 6170 7379 8565 9696
1006 3253 4719 6247 7431 8573 9746
1126 3361 4860 6311 7454 8752 9894
1169 3435 4882 6333 7566 8916 9897
1254 3656 4911 6432 7567 8981
1581 3693 5086 6456 7611 9003
1640 3711 5123 6461 7768 9004
1784 3732 5154 6663 7931 9040
1902 3923 5180 6725 8092 9119

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 578475
2nd Prize Rs.7000/- 78626
3rd Prize Rs.3500/-
14548 16351 20983 21604 24737
25610 35588 80019 96981 98461
4th Prize Rs.200/-
1416 1719 2258 4450 5391 5704 7198
7837 9812 9916
5th Prize Rs.100/-
0612 0961 3009 4832 6373 6697 7129
8803 9235 9378
6th Prize Rs.50/-
0060 1624 3136 5193 6049 7776 8967
0068 1673 3191 5241 6117 7798 9042
0217 1910 3350 5291 6227 8036 9269
0258 1994 3512 5299 6240 8051 9339
0300 2431 3517 5367 6370 8105 9397
0362 2480 3615 5463 6435 8295 9451
0580 2537 3644 5491 6483 8340 9459
0696 2676 3746 5509 6760 8436 9547
0868 2773 3758 5575 6842 8553 9695
1043 2859 3866 5827 7015 8744 9807
1107 2966 3870 5854 7153 8765
1148 2991 3982 5861 7241 8776
1310 2997 4210 5880 7295 8852
1529 3119 5013 5945 7536 8893
1584 3131 5151 5971 7649 8901

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 662925
2nd Prize Rs.7000/- 35389
3rd Prize Rs.3500/-
03724 04208 09348 25086 42306
42603 56039 73685 81134 89618
4th Prize Rs.200/-
0878 1452 5519 6083 6474 7774 9227
9499 9637 9747
5th Prize Rs.100/-
0251 1106 1825 4355 4960 6166 6189
7457 9053 9579
6th Prize Rs.50/-
0100 1584 2762 4455 6237 7661 8983
0302 1683 2770 4545 6291 7685 9015
0346 1701 3093 4754 6340 7716 9156
0401 1832 3337 4856 6414 7747 9190
0510 1842 3366 4888 6421 7781 9247
0513 1862 3495 5129 6462 7786 9249
0552 1872 3683 5171 6486 7829 9441
0631 2011 3714 5184 6578 8328 9632
0668 2038 3737 5458 6954 8408 9690
0716 2182 3742 5496 6969 8451 9700
0919 2259 4159 5674 6972 8600
1092 2362 4195 5685 7081 8608
1151 2559 4343 5714 7177 8657
1243 2689 4382 5986 7344 8780
1483 2739 4433 5987 7604 8949

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 432637
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
06330 12371 25206 26676 31152
45382 46321 52319 61720 86393
4th Prize Rs.200/-
1639 3113 4132 5086 5198 6493 7357
8100 8564 9181
5th Prize Rs.100/-
1586 1775 2029 3218 4003 5761 6097
6610 6943 7076
6th Prize Rs.50/-
0004 1472 2098 3983 5376 7548 8869
0091 1488 2294 4013 5392 7607 9049
0159 1513 2437 4088 5456 7610 9058
0361 1573 2535 4185 5527 7758 9472
0373 1576 2542 4407 5809 7782 9511
0445 1614 2805 4493 5951 7839 9553
0460 1657 2929 4587 6105 8027 9571
0545 1743 3087 4618 6338 8065 9667
0588 1766 3274 4740 6711 8288 9932
0657 1841 3423 5157 6751 8467 9970
0718 1890 3505 5165 6876 8489
0758 1917 3559 5177 6931 8493
0824 1980 3618 5295 6954 8771
0834 1993 3780 5326 7155 8782
1013 2073 3857 5341 7398 8797

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 173776
2nd Prize Rs.7000/- 48583
3rd Prize Rs.3500/-
12795 25849 35902 37650 43751
58897 63482 74229 81352 96336
4th Prize Rs.200/-
0006 1018 1660 2141 4623 4719 5210
6239 7939 8199
5th Prize Rs.100/-
0493 0760 0812 2306 4116 6157 7790
7850 8615 9369
6th Prize Rs.50/-
0027 1511 2989 4828 6087 7615 8923
0071 1943 3064 4844 6171 7631 9195
0181 1981 3377 4875 6344 7634 9239
0191 2113 3378 4936 6371 7666 9278
0193 2184 3444 4987 6373 7730 9351
0322 2237 3477 5013 6464 7752 9354
0445 2289 3478 5041 6532 7762 9424
0455 2304 3522 5145 6698 7779 9469
0467 2369 3919 5265 6984 7973 9541
0795 2468 4091 5291 7091 8024 9841
0867 2525 4180 5507 7396 8428
0891 2576 4270 5576 7485 8441
0927 2659 4312 5702 7527 8592
1073 2696 4655 5986 7541 8875
1353 2748 4670 6014 7589 8886

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 237493
2nd Prize Rs.7000/- 94638
3rd Prize Rs.3500/-
17847 23683 36897 41245 58858
63585 69446 74689 82367 99792
4th Prize Rs.200/-
1246 1793 4956 5139 5178 6018 6640
8146 8891 9790
5th Prize Rs.100/-
0568 0854 1742 1788 2722 2743 3088
4312 4628 5104
6th Prize Rs.50/-
0031 1973 3374 4508 6969 7852 9292
0115 1995 3400 4758 7016 7898 9293
0117 2035 3498 5097 7022 8042 9336
0219 2037 3504 5362 7143 8069 9469
0511 2128 3735 5544 7146 8113 9664
0628 2368 3856 5838 7167 8114 9727
0889 2484 3880 5911 7332 8152 9734
1074 2625 3883 5954 7351 8228 9878
1137 2719 3974 6118 7477 8258 9914
1432 2947 4131 6131 7529 8351 9943
1506 3006 4252 6203 7536 8650
1715 3179 4357 6334 7586 8812
1722 3220 4401 6383 7682 8826
1724 3230 4445 6680 7713 9210
1902 3330 4458 6743 7851 9241

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 12 వెల : 8.00

**గంజాయి సాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్**

**10, 11 తేదీల్లో అమిత్‌షా అరుణాచల్ పర్యటన**

# అవినీతిపై కొరడా

- అన్ని ప్రభుత్వ యంత్రాంగాల్లో అవినీతి నిరోధానికి కఠిన చర్యలు
- దిశ ఎస్ఇబికి అత్యంత ప్రాధాన్యత
- పారదర్శకంగా గోరుముద్ద, సంపూర్ణ పోషణ: సిఎం జగన్



**విజయవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి** :రాష్ట్రంలో అన్ని యంత్రాంగాల్లో అవినీతిని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంలో అవినీతి నిరోధకశాఖ అత్యంత అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించాలని సిఎం జగన్ ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎసిబి, దిశ ఎస్ఈబి కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలవైపు ఏకాగ్రతతో ముందుకు సాగాలన్నారు. అవినీతి నిరోధానికి ఏసిబిలో 14400 నెంబర్ పెట్టామన్నారు. ఈ నెంబర్‌ను మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలి. ఏసిబి విధులేంటి, ఎలా పనిచేస్తుందన్నది విస్తృతంగా తెలియాలన్నారు. అవినీతికి ఎక్కడ కూడా ఆస్కారం ఉండకూడదు. ఎక్కడ కూడా అవినీతి అన్నది కనిపించకూడదు. ఏసిబికి ఇది ప్రాథమిక విధి కావాలన్నారు. ఆడియో, వీడియో రికార్డింగ్ సాక్ష్యాలున్నా వాటిని ఎసిబి నెంబరు చేరవేసే ఏర్పాటు ఉండాలన్నారు. అందుకు తగినట్టుగా నెంబరు ఏర్పాటు చేసి, దాని విస్తృతంగా ప్రచారం చేయాలి. అవినీతి కేసులు ఎక్కువగా నమోదవుతున్న విభాగాల్లో మరింత దృష్టి పెట్టాలన్నారు. గ్రామ, వార్డుసచివాలయాలు అవినీతికి దూరంగా ఉన్నాయి. భవిష్యత్తులో కూడా ఈ వ్యవస్థలో అవినీతి వ్యవహారాలు కనిపించకూడదన్నారు. దీనికోసం అవసరమైన ఎస్‌ఒపిలు తయారు చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి సబ్ రిజిస్ట్రారు వ్యవస్థలు వస్తున్నాయి. సర్వేయర్లు వస్తున్నారు. భూముల పంపకాల వల్ల వచ్చే డివిజన్, సర్వే, రిజిస్ట్రేషన్ తదితరప్రక్రియలన్నీ సచివాలయాల్లోనే జరుగుతాయన్నారు. అలాంటి సందర్భాల్లో కూడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు.
అవినీతి చోటు చేసుకుంటున్న వ్యవస్థలను క్లీన్ చేసుకుంటూ వెళ్లాలన్నారు. అవినీతి జరుగుతున్నట్టుగా ఆడియో రికార్డు ఉన్నా, దాన్ని పంపించినా సరే .. చర్యలు తీసుకునేటట్టుగా వ్యవస్థ ఉండాలి. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మద్యవర్తులు లేకుండా ఎక్కడా కూడా పైసా అవినీతి, వివక్షకు తావు లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం. దేవుడి దయవల్ల ఎలాంటి అవినీతికి చోటు లేకుండా ఇవన్నీ చేస్తున్నాం. మండల స్థాయివరకు కూడా ఎసిబిని బలోపేతం చేయాలి. అవినీతి నిరోధం, దిశ, ఎస్ఇబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లు ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మద్యవర్తులు లేకుండా ఎక్కడ కూడా పైసా అవినీతి, వివక్షకు తావు ≫2



శనివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో వందేభారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని

## సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్‌కు

# గ్రీన్ సిగ్నల్

### పచ్చజెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్...తిరుపతి మధ్య నడవనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో జెండా ఊపి ప్రారంభించారు. 10వ నెంబర్ ఫ్లాట్‌ఫాం వద్ద ఆయన ట్రేన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా ప్రధాని సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులకు, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా 13 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను ప్రారంభించారు. మొత్తం రూ.11వేలకోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని స్వీకారం చుట్టారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్న ప్రధాని మొదట వందేభారత్ ట్రైన్ ఎక్కి అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి గవర్నర్ తిమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజేపీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డా.లక్ష్మణ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్యే ≫2

# ఇక కిరణ్ కీలకం!

## కర్ణాటక ఎన్నికలలో ప్రత్యేక బాధ్యతలు!

### ఢిల్లీలో అమిత్‌షా, నడ్డాతో భేటీ

### కిషన్ రెడ్డి ఇంట్లో సోము వీర్రాజుతో సమావేశం



శనివారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన కిరణ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ(చివరి)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా నివాసంలో అమిత్‌షాను కిరణ్ కుమార్‌రెడ్డి కలుసుకున్నారు. అమిత్‌షాతో నల్లారి తాజా రాజకీయాలపై కొద్ది సేపు చర్చించారు. నడ్డా నివాసంలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కర్ణాటక మాజీ సిఎం యడ్యూరప్పను, కర్ణాటక ప్రస్తుత ముఖ్యమంత్రి బొమ్మైలను కిరణ్‌కుమార్‌రెడ్డి కలిసారు. అనుసరణగా జెపి నడ్డాఇంట్లోనే జరిగిన కర్ణాటక ఎన్నికలపై చర్చలోను కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.
కర్ణాటక ఎన్నికల్లో అనుసరించాల్సిన వైఖరి, అభ్యర్ధుల ఖరారు, ఇతరంశాలపై ఈచర్చ సాగినట్లు సమాచారం. కర్ణాటక ఎన్నికలకు సంబంధించి కిరణ్‌కుమార్‌రెడ్డికి పలు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా తెలుగు ఓటర్లను ఆకర్షించేందుకు బెంగుళూరు కేంద్రంగా కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు వినియోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ప్రధాన మంత్రి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరి, పార్టీ పార్లమెంటరీ బోర్డు భేటీలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో భేటీకి ముందు గాని, తరువాతగాని నరేంద్రమోడీని మాజీ ≫2

# రాష్ట్రంలో భారీగా ఐపిఎస్‌ల బదలీ

## ఏలూరు రేంజ్ డిఐజిగా అశోక్ కుమార్

### విశాఖ కమిషనర్‌గా త్రివిక్రమ వర్మ

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను బదలీ చేసారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎసిబి అదనపు డైరెక్టర్ జివిజి అశోక్‌కుమార్‌ను ఏలూరు రెంజ్ డిఐజిగా బదిలీ చేసారు. ఏలూరు డిఐజి జి.పాలరాజును గుంటూరు ఐటి దిశకు, ఏఐజీ, శాంతి భద్రతలు ఆర్ఎన్ అమ్మిరెడ్డిని అనంతపురం డిఐజిగా బదిలీ చేసారు. అనంతపురం డిఐజిను డిఐజి సెబ్‌కు బదిలీ చేసారు. దిశ డీఐజీ బి,రాజకుమారిని ఏపీఎస్పీ బెటాలియన్ డిఐజిగా, సర్వశ్రేష్ట త్రిపాఠి వెయింటింగ్ నుంచి డిఐజి పరిపాలన, పోలీసు ప్రధాన కార్యాలయానికి బదలీ అయ్యారు. కమాండెంట్ ఏపీఎస్పీ విశాఖపట్టణం బెటాలియన్ కోయ ప్రవీణ్ డిఐజీ గ్రేహౌండ్స్‌కు బదిలీ అయ్యారు. డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శంఖబ్రత బాగ్చీ అదనపు డిజిపి, శాంతిభద్రతల విభాగం, అదనపు డిజిపి పర్సనల్ అండహ్ అడ్మిన్ అదనపు బాధ్యతలు అప్పగించారు. రవిశంక్ అయ్యాన్నార్ అదనపు డిజిపి శాంతిభద్రతల విభాగం డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్సుమెంట్‌కు బదిలీ అయ్యారు.
అదనపు డిజిపి ప్రోవి జన్స్అండ్ లాజిస్టిక్ అతుల్‌సింగ్ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా, అదనపు డీజీపీ, ఏపీఎస్పీ బెటాలియన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పోలీసు నియామక మండలి చైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా సెలవులో వెళ్ళారు. ఐజీ సిఐడిగా శాఖ పట్టణం పోలీసు కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ నియమితులయ్యారు. విశాఖ కమీషనర్‌గా గుంటూరు ఐజి సిఎం త్రివిక్రమవర్మ నియమితులయ్యారు. ఐజీ ట్రైనింగ్ సెంటర్ పి.వెంకట్రామిరెడ్డి ఎండీ, పోలీసు గృహ నిర్మాణసంస్థ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విజయనగరం ఏపీఎస్పీ కమాండెంట్ విక్రాంత్‌పాటిల్ పార్వతీపురం మన్యంఎస్పీగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆజిల్లా ఎస్పీగా ఉన్న వాసన్ విద్యాసాగర్ విశాఖ ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా మిన్నంటిన నిరసన సెగ

## ఎపి జెఎసి మలిదశ ఉద్యమం షురూ

**సచివాలయం, మార్చి8, ప్రభాతవార్త:** ఎపి జెఎసి అమరావతి తన మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల డిమాండ్లను సకాలంలో జీతాలు చెల్లించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన కూడళ్లలో శనివారం పోస్టర్లను విడుదల చేశారు. నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులతో విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని కోరారు. 11 పీఆర్సీ ప్రతిపాదిత స్కెల్ అమలు చేయాలన్నారు. మలిదశ కార్యాచరణకు సంబంధించి బొప్పరాజు వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 17, 20వ తేదీల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి మద్దతు కోరతామని తెలిపారు. ఏప్రిల్ 21న సెల్‌డౌన్ యధావిధిగా ఉంటుందని.. 27వ తేదీన కారుణ్యనియామకాలకు సంబంధించి కుటుంబాలను కలిసే కార్యక్రమం ఉంటుందన్నారు. మే 5వ తేదీన మరోసారి సమావేశమై మరోసారి చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



## ఒక్క రోజులో 6155 కొత్త కేసులు

### విజృంభిస్తున్న కరోనా, మృతులు-11

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 6155 కేసులునమోదుకాగా క్రియాశీల కేసులు ఇపుడు మొత్తం 31,194కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. భారత్‌లో కొవిడ్‌కేసులు ఇపుడు మొత్తంగా 4,47,51, 259కిపెరిగాయి. మరణాలుకూడా 11 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య 5,30, 954కి చేరింది. క్రియాశీలకేసులు మొత్తం 0.07శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.74శాతం కాగా మరణాలు 1.19 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 5.63శాతంగా ఉంది. గత 24 గంటల్లో 1963 వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు తేలింది. దేశంలో ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు బులిటెన్‌లో వివరించింది.



శనివారం సింగనమల ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న లోకేష్ తదితరులు

## గోదావరి జలాలు

# సీమకు మళ్లిస్తాం

### యువత వ్యవసాయంవైపు మళ్లే విధంగా చర్యలు

### బటన్ నొక్కగానే ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అందజేస్తాం: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త బ్యూరో:** పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసినరిబ్బన్ కటింగ్ చేసేది రాబోయే టిడిపి ప్రభుత్వమే. పోలవరం పూర్తి చేసే విషయంలో మూడు సార్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక పోలవరం పూర్తి చేసి అటు విశాఖకు, ఇటు రాయలసీమకు సాగు నీరు, తాగునీరు ఇస్తామని గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం జమ్ములదిన్నెలో శనివారం సాయంత్రం జరిగిన రైతు ప్రతినిధులతో ఇష్టాఘోష్టి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి విశ్రాంత ప్రొఫెసర్ రమేష్, ఇతర రైతు ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడి అందే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా ప్రాసెసింగ్ సెంటర్లతో ≫2

# పేదలకు ఉచిత వైద్యం

## కడప నగరంలో మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గత టిడిపి పాలనలో వైద్య రంగాన్ని వ్యాపార పరంగా మార్చి వేశారని, జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజానీకానికి, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. విద్య, వైద్యం, వ్యసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైద్య రంగంలో 40 వేల కాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. శనివారం కడప నగరపాలక సంస్థ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలో మోచంపేట, పక్కీరుపల్లె, మారుతీనగర్‌లలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగరమేయర్ సురేష్‌బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2వేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో హెల్త్ సెంటర్‌లో ఒక డాక్టర్ కూడా ఉండేవారు కాదని ప్రస్తుతం ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తారని తెలిపారు. మరో వైద్యుడు సమీప ఆరోగ్య కేంద్రానికి రాలేని వారికి రోగుల ఇంటికివెళ్లి అక్కడే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్‌ను సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొని ≫2

# సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి



**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు శనివారం ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీర్రాజు ఢిల్లీపర్యటన ఆసక్తికరంగా మారింది. సోము వీర్రాజు ఢిల్లీలో మూడు రోజులుంటారు. నిజానికి శుక్రవారం ఢిల్లీ వెళ్లాల్సి వుంది. అయితే వీర్రాజు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలదృష్ట్యా ఆయనవెళ్లలేదు. ఈరోజు ఢిల్లీ వెళ్లారు. ఇటీవల జనసేన నేతలు పవన్, నాదెండ్ల మనోహర్‌లు ఢిల్లీలో పర్యటించారు. వారు బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జ్ మురళీధరన్, జలశక్తివనరుల మంత్రి ≫2

# పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల్లో టెన్షన్

ఇక్కడ రెండు ప్రశ్నపత్రాలు కూడా పరీక్ష ప్రారంభం కంటే ముందుగా బయటికి రాలేదు.పరీక్షలు ప్రారంభమైన తరువాతనే బయటికి వచ్చాయి. అంటే కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ప్రశ్నపత్రాలు, పరీక్షలు ప్రారంభమైన తరువాత బయటికొచ్చాయి. మొదటి రోజు ఉపాధ్యాయులు సెల్‌ఫోన్స్ తీసుకెళుతున్నారో లేదో చెక్ చేయకుండా లోపలికి పంపించడం వల్ల, అలాగే రెండోరోజు జరిగిన ఘటనలో పాఠశాలకు చుట్టుపక్కల ఎలాంటి పరిస్థితులున్నాయి.. వాటి ద్వారా ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయనే అంచనా అనేది పరీక్షల నిర్వహణలో ఉండే స్థానిక అధికారులకు అవగాహన లేకుండా పోయింది. దీంతో పరీక్షా కేంద్రం ఉన్న పాఠశాల పక్కనే ఉన్న చెట్టుపైకి ఎక్కిన నిందితుడు తనకు కావల్సిన ప్రశ్నపత్రాన్ని విద్యార్థి నుంచి బలవంతంగా లాక్కొని ఫోటో తీసుకొని ప్రశ్నపత్రాన్ని బయ




టికి తీసుకొచ్చాడు.గతంలో ఇటువంటిఘటనలు జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొనివిధుల్లో ఉన్న ఉన్నతాధికారులు వాటిపై స్థానికంగా ఉండే వారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం లేదా?అనే ప్రశ్నాలు తలెత్తుతున్నాయి. టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలకు సంబంధించిన పేపర్ల లీకేజీ కావడానికి కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ నేమ్,పాస్‌వర్డ్ బహిర్గతంకావడంకారణమైతే 10వ తరగతి ప్రశ్నపత్రాలు బయటికి రావడానికి పరీక్షా కేంద్రాల దగ్గర,పరీక్షల నిర్వహణలో భద్రతా వైఫల్యాలు కారణాలుగాకన్పిస్తున్నాయి. వీటిని అనుభవాలుగా తీసుకొని భవిష్యత్‌లో జరగబోయే పోటీపరీక్షలను వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, టెన్త్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు పరీక్ష ప్రారంభమైన తరువాత బయటికి రావడంతో పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు, వార్షిక పరీక్షల కోసం కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రమైన టెన్షన్ పడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, తిండి తిప్పలు మాని పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు ఇప్పుడు వారురాసిన పరీక్షలు ముందే లీకైనట్టు తెలియడంతో ఎంతో నిరాశతో ఉన్నారు.ఇక 10వ తరగతి విద్యార్థులు అయితే వారి పరీక్షల కోసం రాత్రి, పగలు కష్టపడి భయంతో పరీక్షలు రాసిన విద్యార్థులకు వారు పరీక్షలు రాస్తుంటే ప్రశ్నపత్రాలు బయటికి రావడంతో ఇటు విద్యార్థులు,అటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివిన వారికి కష్టపడకుండా ప్రశ్నలు తెలుసుకున్న వారికి ఒకేలాగా మార్కులు వస్తే తాము కష్టపడి చదివి ఏమీ ఉపయోగమని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్‌లో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించినదాదాపు అన్ని పోటీపరీక్షల ప్రశ్నపత్రాలను దొంగిలించి ఆర్థికలబ్ధి పొందడమే కాకుండా స్వామికార్యం స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటివరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ ఛైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంతవరకు దారితీసిందో అర్థంచేసుకోవచ్చు. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది. అప్పటి నుంచి డిసెంబర్ డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు




జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే ఒకే ఏడాది గ్రూప్-1, 2,3, 4 తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 22నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీ చేసింది. ఇందులో గ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరికొన్ని పరీక్షలను పూర్తిచేసింది. గత ఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీచేసి ఇప్పటి వరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడవుతోంది. సిట్ విచారణలో భాగంగా ఎన్నో విషయాలు బయటికి వస్తున్నాయి. మొదట ఒక్క ప్రశ్నపత్రం మాత్రమే హ్యాక్ చేశారని భావించి విచారించాలని పోలీసు కేసు నమోదు చేసిన టీఎస్‌పీఎస్‌సీ.. ఆ తరువాత తవ్వినకొద్దీ విషయాలు బయటికొస్తున్నాయి. కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిలోనే 26 మంది గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయడం,అందులో 8మంది మెయిన్స్‌కు అర్హత సాధించడం అందులో ఇద్దరికి 100కిపైగా మార్కులు రావడం ఇది గతంలో ఎప్పుడు ఏ కమిషన్ కార్యాలయంలోనూ జరగలేదు. కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నారంటే ఇంకా ఆ కమిషన్‌కు సాంటిటీ ఏముంటుంది,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి నమ్మకం ఎలా కలుగుతుంది. ఇంతమంది పరీక్ష రాస్తున్నారంటే కమిషన్‌లో ఉన్న ఉన్నతాధికారులకు గానీ కమిషన్ సభ్యులకు గానీ అనుమానం రాలేదంటే లోపం ఎక్కడుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇంటిలోనే దొంగలను పెట్టుకొని ఎక్కడో వెతికి ప్రయోజనం ఏముంటుందని నిరుద్యోగులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు సిద్ధమైన వారు ఇప్పుడు పరీక్షలను రద్దు చేయడంతో వారు తీవ్రఆందోళనలో ఉన్నారు. మళ్లీ పరీక్షలు రాయాలని, అప్పుడు కూడా ఇలా జరగదనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల వ్యవహారం బయటికెలా వెళ్లింది. వాటికి సంబంధించిన కాన్ఫిడెన్షియల్ పాస్‌వర్డ్, యూజర్‌నేమ్‌లు ఇతరులకు చెప్పాల్సిన పనేంటి అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ ఐడీ, పాస్ వర్డ్ బయటికి వెళ్లడంవల్లనేప్రశ్నాపత్రాలు బయటికి వచ్చాయని సిట్‌విచారణలో వెల్లడైనట్టు అధికారులు చెబుతున్నారు. సిట్‌విచారణలో కుట్ర కోణంఉందా.. లేకపోతే కేవలం ఆర్థికంగా లబ్ధిపొందడం అలాగే ఉద్యోగాలు సంపాదించడం ఇవే ప్రధాన కారణాలా? అనే అంశంపై ఇంకా లోతుగా విచారణ చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ప్రశ్నాపత్రాలను లీకేజ్ చేసిన నిందితులు ఆర్థికంగా లబ్ధి పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా జరిగినట్టు తెలుస్తోంది.కుట్రకోణం ఏమైనా ఉందా? అనే అంశంపై కూడా సిట్ అధికారులు విచారిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ నెల3నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. వాటి కోసం రాష్ట్రవ్యాప్తంగా 4,96,620 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్ఎస్‌సీవిద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం కోసం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు.ఈ నెల3న జరిగినతెలుగు ప్రశ్నపత్రం పరీక్ష ప్రారంభమైన 7నిమిషాలకే అంటే ఉదయం 9.37గంటలకే వాట్సాప్ ద్వారా బయటికి వచ్చింది. తాండూర్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ తన ఫోన్ ద్వారా ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి మరో పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇదిఅంతా కూడా పోలీసు విచారణలో తేలింది.ఘటనపై జిల్లాకలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి సాయంత్రం నలుగురిని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరుసటి రోజు అంటే ఏప్రిల్ 4న హిందీ ప్రశ్నపత్రం కూడా ఉదయం 9.50 గంటలకు బయటికి వచ్చింది. ఇది ఎలా జరిగిందంటే హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి అంతస్తులో పరీక్ష రాస్తున్నవిద్యార్థి నుంచి చెట్టుపైకి ఎక్కిన ఒక వ్యక్తి బలవంతంగా ప్రశ్నపత్రం లాక్కొని ఫోటో తీసుకొని తిరిగి విద్యార్థికి ఇచ్చాడు. ఆ నిందితుడు తనకు తెలిసిన ఒక మాజీ జర్నలిస్టుకి వాట్సాప్ చేశాడు.ఆ మాజీ జర్నలిస్టు తనకు తెలిసిన మీడియా మిత్రులకు, కొందరు బ్యూరో చీఫ్‌లకు, రాజకీయ నాయకులకు కూడా హిందీ ప్రశ్నపత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇది కూడా పోలీస్ కేసు నమోదు అయిన తరువాత పోలీసు విచారణలో బయటికొచ్చింది. ఈ ఘటన జరిగిన తరువాత హిందీ ప్రశ్నపత్రం బయటికి వెళ్లిన రూమ్‌లో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గణితం ఉపాధ్యాయురాలు సబియా మదాహత్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులిచ్చారు. మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. అలాగే తెలుగు ప్రశ్నపత్రం బయటికి రావడానికి కారణమైన ఇద్దరు ఉపాధ్యాయులను కూడా సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ●


# పేర్లతో రణం!

అరుణాచల్‌ప్రదేశ్

మన ఇంటిలో ఉన్న వస్తువులను ఎవరైనా వచ్చి తమవే అన్నా, వాటికి వారు ఏవో కొత్త పేర్లు పెట్టుకున్నా, ఎవరికైనా ఎలా ఉంటుంది! చైనా వ్యవహారం చూస్తుంటే భారత్‌కు కూడా ఇప్పుడు అలాగే ఉంది. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో చైనా తాడుతెగేదాకా లాగుతోందని ఇటీవల ఆ దేశం చర్యలను చూస్తే స్పష్టమవుతుంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం. భారత్ రాజ్యాంగం ప్రకారమే అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడి ప్రజలు భారత ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వంకూడా ఇతర రాష్ట్రాల మాదిరిగానే అరుణాచల్‌కు కేటాయింపులు జరుపుతోంది. మరి ఈ చైనా జోక్యం ఏమిటి? కారణం చైనా సరిహద్దులో అరుణాచల్ ఉండడమే. ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు తమవేనని ఒక సారి,మొత్తం రాష్ట్రమే చైనాలో అంతర్భాగమని మరో సారి ఆదేశం వాదిస్తోంది. ఇప్పుడు ఇంకొంచెం శ్రుతి మించి అరుణాచల్‌లోని 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టి, వాటిని తమ మ్యాప్‌లో చూపడంతో అంతర్జాతీయంగా ఈవిషయం మళ్లీ వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని రెండు భూభాగాలు, రెండు జనావాసాలు, ఐదు పర్వతప్రాంతాలు, రెండునదులకు మొత్తం 11 ప్రాంతాలకు సొంత పేర్లు పెడుతూ చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ గతవారం ఆ జాబితాను విడుదల చేసింది. చైనా తెంపరితనానికి ఇదిపరాకాష్ట. చైనా అధికార వార్తా సంస్థ అయిన గ్లోబల్ టైమ్స్ గత సోమవారం హఠాత్తుగా ఈ జాబితాను విడుదలచేస్తూ ఇకనుంచి ఆ ప్రాంతాలను చైనా పేర్లతో పిలవడం జరుగుతుందని తెలిపింది. నిజానికి చైనా ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలా రెండుసార్లు పేర్ల మార్పిడికి పాల్పడింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో అప్పట్లో కొంత వెనక్కి తగ్గి, ఇప్పుడు మరికొన్ని కొత్త పేర్లను ప్రకటించింది. అసలు అరుణాచల్‌ప్రదేశ్ పేరునే 'జాంగ్నాన్' గా మార్చేసింది. చైనా తన అధికార ప్రకటనలలో 'జాంగ్నాన్' అనే పిలుస్తూంటుంది. 1987లో అసోంను విభజించి

**ఎ.వి.వి ప్రసాద్**

అరుణాచల్‌ను ఏర్పాటు చేసినప్పటి నుంచి చైనా దుందుడుకు చర్యలు మరింత పెరిగాయి. ఈ రాష్ట్రంపై తనపట్టును ఎలాగైనా పెంచుకోవాలని తహతహలాడుతున్న చైనా అందుకే అరుణాచల్ ప్రాంతాలకు తమ పేర్లు పెట్టుకుంటోంది. దాదాపు రెండు వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఇప్పటికే ఆక్రమించినట్లు ఆధారాలున్నాయి. దానికితోడు కొత్తగా ఈ పేర్ల మార్పిడి కొత్తసమస్యలు సృష్టిస్తోంది. చైనా దురాక్రమణవాదం ఈనాటిది కాకపోయినా, ఇటీవల మరింతగా పెరగడమే ఆందోళనకరమైన అంశం. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా పరిగణిస్తూ, దానిపై సర్వహక్కులు తమవేనని చైనా ప్రకటించడం, దానిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టడం గతంలో చాలా సార్లే జరిగాయి.


అరుణాచల్ మ్యాప్

బౌద్ధమతగురువు దలైలామా భారత్‌లో ఉంటూ టిబెట్‌లో తన కార్యకలాపాలను సాగిస్తుండడంతో దానిపై మరింత ఆగ్రహించి చైనా తనదుందుడుకు చర్యలను పెంచింది. 2017లో ఆరు ప్రదేశాలకు చైనా తన పేర్లుపెట్టి, అరుణాచల్ లోని ఆ ప్రాంతాలపై తమదే అధికారమని చైనా ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా, మరికొన్ని దేశాల మద్దతుతో భారత్ చైనా ప్రయత్నాలను అప్పట్లో గట్టిగానే వ్యతిరేకించింది. అయినా రెండేళ్ల క్రితం మళ్లీ 15 ప్రాంతాలకు చైనా భాషలో డ్రాగన్ ప్రభుత్వం పేర్లు పెట్టింది. ఇప్పుడు మరో 11 ప్రాంతాలకు మళ్లీ తన పేర్లు పెట్టుకుంది. ఇలా మొత్తం అరుణాచల్ ప్రాంతాలన్నీ తమవే అని చెప్పుకొనడానికి చైనా వ్యర్థ ప్రయత్నాలు చేస్తోంది. భారత్ ఇరుగుపొరుగు దేశాలన్నిటిని తన అధీనంలోకి తెచ్చుకొని,తద్వారా భారత్‌పై పెత్తనం చెలాయించాలనే చైనా దురాక్రమణవాదానికి ఈ పేర్లమార్పిడి మరింత ఊతమిస్తుందనే చెప్పాలి. చైనా రూపొందించిన కొత్త సరిహద్దు చట్టంపట్ల భారత్ ఇప్పటికే తన నిరసనను ప్రకటించింది కానీ అది చైనా దుందుడుకు చర్యలను నిరోధించలేకపోతున్నదనే చెప్పాలి. ఈ కొత్త చట్టం పరిధిలోకి అరుణాచల్‌ను తీసుకురావడానికి చైనా గట్టిగా ప్రయత్నిస్తోంది. చైనా అప్పుడప్పుడు తనవిగా ప్రకటించిన ఇతర దేశాల భూభాగాలను స్వాధీనం చేసుకొనడానికి ఈ కొత్త చట్టం చైనా ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది. చైనా తన ఇష్టం వచ్చినట్లుగా అందుకే చొరబాట్లకు పాల్పడుతోంది. కొద్ది నెలల క్రితం తవాంగ్ సెక్టార్‌లోని ఒక సైనిక పోస్టును చైనా దురాక్రమించుకొని సరిహద్దులను మార్చివేయడానికి ప్రయత్నించింది. అంతేగాక చైనా, భారత్ సరిహద్దు ప్రాంతంలో కొన్ని శాశ్వత నిర్మాణాలు చేపట్టి క్రమంగా ముందుకు కదులుతోంది. భారత్ సార్వభౌమాధికారాన్ని పట్టించుకోకుండా చైనా పాల్పడుతున్న ఈ దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజం అనేకసార్లు ఖండించింది. కానీ డ్రాగన్ మాత్రం తన దుర్మార్గబాటలోనే సాగుతోంది. చైనా అంతర్గతంగా ఏ దేశానికి ఏపేరు పెట్టుకున్నా, ఏ దేశంలోని ఏ ప్రాంతానికి ఏ పేరు పెట్టుకున్నా వచ్చిన నష్టమేమీలేదు. కానీ తాను పేరు పెట్టుకున్న ప్రాంతాలన్నీ తమవే అనడమే హాస్యాస్పదంగా ఉంది. గతంలో లడఖ్‌లోని డెమ్‌చోక్ ప్రాంతం తమదే అని ప్రకటిస్తూ దానికి పరిగాన్ అని పేరు పెట్టినప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించి ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకు వెళ్లింది.అమెరికా, సమితి చేసిన కృషితో చైనా అప్పట్లో కొంతవెనక్కి తగ్గింది. చైనా తెంపరితనాన్ని నిలువరించడంలో భారత్ విఫలమైతే అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. త్వరలో జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత్ దీనిపై గట్టి చర్యలు తీసుకొనకపోతే మరిన్ని ప్రమాదాలను స్వాగతించినట్లవుతుంది. కేంద్ర నాయకత్వం పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రష్యా పొరుగుదేశాలకు 'నాటో' భరోసా!

బెల్జియం

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఇపుడు ఉక్రెయిన్ లాంటి దండయాత్రల భయాలు తమకు కూడా భవిష్యత్తులో ఎదురవుతాయన్న ముందస్తు వ్యూహంతో కొన్ని యూరోపియన్ చిన్నదేశాలు నాటో కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఉక్రెయిన్ రష్యా వివాదం నాటో కూటమిలో చేరిక నుంచే ప్రారంభం కావడంతో ఇతరత్రా చిన్నదేశాలు కూడా ఇపుడు నాటో కూటమిలో చేరడం ద్వారా తమ సైనిక మద్దతును పెంచుకోవచ్చని భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ వారం సుదీర్ఘకాలంగా నాటోలో చేరేందుకు యత్నిస్తున్న చిన్నదేశం ఫిన్‌ల్యాండ్ ఎట్టకేలకు నాటోలో చేరగలిగింది. ఫిన్‌ల్యాండ్‌ను నాటో కూటమిలోకి స్వాగతిస్తున్నట్లు నాటో ఛీఫ్ స్టోల్టెన్‌బర్గ్ ప్రకటించడంతో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు నాటో కూటమిలో సభ్యత్వం లభించినట్లయింది. మరో చిన్న దేశం స్వీడన్ కూడా నాటోలో చేరిక కోసం దరఖాస్తు చేసింది. గడచిన 200 ఏళ్లుగా ఇతర పాశ్చాత్య సైనిక కూటమిలో చేరని స్వీడన్ ఇపుడు ఉక్రెయిన్ రష్యా యుద్ధంతో నాటోలో చేరేందుకు దరఖాస్తు చేసింది.ఈ దరఖాస్తును టర్కీ, హంగరీ దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటోలో చేరాలన్న దేశం పట్ల కూటమిలోని ఏ ఒక్కదేశం అభ్యంతరం చెప్పినా ఆ దేశం నాటోలో చేరడం వాయిదాపడుతూ వస్తుంటుంది. ఇప్పటికి అలా పలు పర్యాయాలు ఈ రెండు దేశాల చేరిక వాయిదా పడింది. ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు లైన్‌క్లియరవడంతో ఇక స్వీడన్ వంతు వచ్చింది. ఫిన్‌ల్యాండ్ చేరికతో ఇపుడు నాటోకూటమిలో సభ్యదేశాల సంఖ్య 31కి పెరిగింది. రెండోప్రపంచ యుద్ధంలో సోవియట్ సేనల చేతిలో ఓటమి చెందినప్పటినుంచి ఫిన్‌ల్యాండ్ తటస్థవైఖరితోనే కొనసాగింది. అయితే ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యానుంచి ఎప్పటికైనా ముప్పుతప్పదన్న భావనతో ఇపుడు ఆదేశం నాటో కూటమిలో చేరింది. 1949 నాల్గవ తేదీ నాటో ఆవిర్భావం జరిగింది. 74వ వార్షికోత్సవం రోజున ఫిన్‌ల్యాండ్ నాటోలో చేరడాన్ని అమెరికా, బ్రిటన్,

**గన్ని మోహన్**

ఫ్రాన్స్ వంటి దేశాలు స్వాగతించాయి. ఫిన్‌ల్యాండ్‌తో పాటు ఇపుడు ఉత్తర యూరోప్‌లోని దేశాలుసైతం నాటోలో చేరికకు ఉత్సాహం చూపుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ కూటమి కూడా నాటో నైతిక మద్దతుతో సరిహద్దును అంగుళం కూడా పోనివ్వకుండా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసింది. రష్యాతో ఫిన్‌ల్యాండ్‌కు 1340 కిలో మీటర్ల సరిహద్దు ఉంది. ఎప్పటికైనా మళ్లీ తమపైకి దాడికి రావచ్చన్న భావనతో నాటోలో చేరాలనే దృఢ సంకల్పానికి వచ్చింది. ఫిన్‌ల్యాండ్ పార్లమెంటు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1939 ఆ తర్వాత 1940ప్రాంతాల్లో ఫిన్‌ల్యాండ్‌కు తక్కువ సైనిక బలగం ఉందని గుర్తించి రష్యా దాడికి దిగింది.


నాటో

వింటర్‌వార్‌గా చెప్పుకునే ఈ యుద్ధంలో కొంతభూభాగం కోల్పోయినా ఫిన్నిష్ బలగాలు రష్యాసేనలను తిప్పి కొట్టాయి. అప్పటి నుంచి సైనిక బలగాలను పెంచుకుంటున్న ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు 2.80 లక్షలమంది సైనిక బలగం ఉంది. ఇపుడు నాటోలో చేరడంద్వారా 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఈ చిన్నదేశం అన్ని రంగాల్లోను రక్షణ వ్యవస్థను పెంచుకున్నట్లయింది. అంతేకాకుండా 1995నుంచి యూరోపియన్ యూనియన్ సభ్య దేశంగా కూడా ఉంది. నాటో కూటమి విస్తరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రష్యా ఇపుడు ఆ కూటమి చర్యలను తీవ్రంగా ప్రతిఘటి స్తామని చెపుతోంది. సైనిక చర్య, లేదా దౌత్యపరం గాను, మిలిటరీ, టెక్నికల్ ఇతర అన్ని మార్గాల్లోనూ ప్రతీకారం తీర్చుకుంటామని చెపుతోంది. నాటోలోనికి ఫిన్‌ల్యాండ్‌ను ఆహ్వానించడం వల్ల తమ దేశ సరిహద్దు చుట్టూ నాటో కూటమి విస్తరించేందుకు కుట్రలు చేస్తోందని, ఎంతమాత్రం ఆమోదించబోమని చేసిన రష్యా హెచ్చరికలను కూడా నాటో లక్ష్యపెట్టలేదు.భూగోళంపై ఎదురవుతున్న యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) విస్తరణ ప్రణాళికలు అమలు చేయాల్సిందేనని వాదిస్తోంది. ఫిన్‌ల్యాండ్ చేరడం వల్ల నాటో తన ఆయుధ సామగ్రి, స్థావరాలను, వైమానిక, నావికా స్థావరాలను కూడా ఆ సరిహద్దుల్లో మొహరించి తమకు యుద్ధ హెచ్చరికలను జారీచేసే ప్రమాదం ఉందని చెపుతోంది. రష్యాకు ఇప్పటికే ఫిన్‌ల్యాండ్‌తో సరిహద్దు వివాదాలున్నాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్నట్లే రష్యా ఫిన్‌ల్యాండపైకి వస్తే భద్రతకోసం ఆ దేశం కోరిన పక్షంలో భారీ సైనిక బలగాలు, ఆయుధ సామగ్రిని తరలిస్తామని చెప్పడం ద్వారా నాటో చీఫ్ ఇపుడు రష్యాకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయింది. నాటో సభ్యత్వం వల్ల ఫిన్‌ల్యాండ్ భద్రతకు కూటమి ఇనుపచట్రం లాంటి రక్షణ వ్యవస్థను కల్పించినట్లయిందని, అలాగే ఇక స్వీడన్‌ను కూడా అడ్డంకులన్నింటినీ అధిగమించి కూటమిలో చేర్చుకునేందుకు త్వరలోనే ముహూర్తం ఖరారవుతుందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు రష్యా యుద్ధవిస్తరణకు కొంత బ్రేకులు వేసినట్లయింది. అయితే నాటో కూటమిలో చేరాలన్న ఉక్రెయిన్ కాంక్ష ఇప్పటికీ అనిశ్చిత స్థితిలోనే ఉంది. అసలు ఈ నాటో సభ్యత్వం ప్రతిపాదనే ఇపుడు రష్యా ఆగ్రహానికి కారణం అయిందన్న వాదన కూడా ఉంది. ఇపుడు ఫిన్‌ల్యాడ్ చేరిక ద్వారా నాటో విస్తరణకు మార్గం మరింత సులువయింది. ఇప్పటికే నాటో ఉనికిని మరింత విస్తరిస్తామని, మరిన్ని కసరత్తులు చేస్తామని, నార్డిక్ ప్రాంతంలో తమ ఉనికి, పట్టు, స్థావరాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు నాటో సైనిక కూటమి మరింత విస్తరణ దిశగా ముందుకు పోతున్నదని నిస్సందేహంగా చెప్పగలం. ●

# కాలం చెల్లిన మార్గంలో మావోయిస్టులు!


వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరిపై రూ.25 లక్షల చొప్పున, మరో ఇద్దరిపై రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉందని ఆ రాష్ట్ర డిజిపి అజయ్ కుమార్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా రెండు ఎ.కె 47 తుపాకులు, రెండు నాటు తుపాకులు, మరికొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరికొందరు మావోయిస్టులు గాయపడి ఉంటారని కూడా చెప్పారు. ఏప్రిల్ ఒకటిన మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లక్షరూపాయల రివార్డుగల ఓ మావోయిస్టు మరణించాడని పోలీసు అధికారులు ప్రకటించారు. మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో సముంద్ అలియాస్ సుమన్ సింగ్ సంజయ్ కుమార్ ఊసిండీ, పరాశరం ధన్‌గుల్ అనే కీలక మావోయిస్టులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు పలు ప్రాంతాల్లో వాహనాలు దగ్ధం, పోలీసు ఇన్‌ఫార్మర్ల పేర అమాయకులను హత్య చేశారని తెలుస్తోంది. అలాగే పోలీసులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన పెద్దమందు పాతరను పోలీసులు నారాయణ్‌పూర్ జిల్లాలో నిర్వీర్యం చేశారు.దాంతో ప్రమాదంతప్పింది. ఇది కేవలం మూడు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో మావోయిస్టులు హల్‌చల్,వారు ఎదుర్కొన్న ఎదురు దెబ్బలు. అంతేగాక ఇంకా ఎంతో నెత్తురు నేలపాలైంది. వీటిని పరిశీలిస్తే ఇవి కాలానుగుణమైన కార్యక్రమాలేనా? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాదు, కానేకాదు అన్న సమాధానం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సాధికారతను కాపాడుతూ వారి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలి. అది వారి ధర్మం, లక్ష్యం. మావోయిస్టుల కార్యాచరణ, ఆలోచన ఇందుకు పూర్తి భిన్నంగా కొనసాగడం విషాదం. దశాబ్దాలుగా ఇదే వ్యవహారం కొనసాగిస్తే అదెలా ఆమోదయోగ్యమవుతుంది? వారి చర్యలపై ప్రశ్నాచిహ్నాలు తప్పక తలెత్తుతాయి. తలెత్తాలి కూడా. వారి హింసాకాండ, ఆయుధాల ప్రదర్శన కారణంగా చాలా మంది మౌనం వహించడం, నోరు మెదపకపోవడమంటే సమాజం మద్దతు తమకుందని మావోయిస్టులు తమకు తాము భావించుకుని చెలరేగిపోతే అదెలా సబబు అనిపించుకుంటుంది?ఒకపక్క ప్రపంచం కుంచించుకుపోయి చిన్న దవుతుంటే, సాంకేతిక పరిజ్ఞానం విశ్వరూపంతో సరి హద్దులు చెరిగిపోతుంటే డిజిటల్ టెక్నాలజీ పల్లెలకు సైతం పాకి, ఇంటర్‌నెట్ సౌకర్యం ఇంటింటికి అందు తూ ఉంటే కొత్త తరాలు తమ ఆకాంక్షల కనుగుణంగా తమ జీవితాలను పండించుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే,అటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ఇటు గుజరాత్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశమంతా ఓ సరికొత్త జోష్‌తో, గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని వీక్షిస్తూ, ఆస్వాదిస్తూ అనుభవిస్తూ తమశక్తి సామర్థ్యాల మేరకు ఎదుగుతూ దేశ పురోభివృద్ధిలో తాము ఓ సమిధలా మారుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తున్న వేళ మావోయిస్టుల ఈ నిరర్థక హింసాకాండ, హత్యాకాండ, కాలం చెల్లిన మార్గంలో రక్తం చిందించడం నిందనీయం. ప్రపంచమంతా ప్రజాస్వామ్యం ఇరుసుపై తిరుగుతోంది.ప్రజల చుట్టూనే సమస్తం కొనసాగుతోంది. దీన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇది పెట్టుబడి దారుల ప్రపంచం,సామ్రాజ్యవాద శక్తులువిజృంభిస్తున్న సందర్భం అంటూ వారి నివారణ పేర, వారిని నిలువరించే మిషతో ఇలా ఆయుధాలు పట్టి అరణ్యాలలో తిరిగితే ప్రయోజనం ఉంటుందా? ఫలితం వస్తుందా? ఇది కోటి రూకల ప్రశ్న. ఫలితం శూన్యమని చరిత్ర చర్విత చరణంగా చాటిచెబుతూనే ఉంది. చివరకు మావో ఏ చైనాలో భూతలస్వర్గం సృష్టిస్తానని, కష్టజీవుల నియంతృత్వ పాలనలో సమసమాజం ఏర్పడుతుందని నమ్మి పోరాడారో ఆ చైనా ఇప్పుడు ఎలా ఉంది? మావో ఆలోచనల్ని ఆయన మరణం తరువాత పూర్తిగా పక్కన పెట్టి, సంపద సృష్టికీలకం అన్న ఏకైక సూత్రంతో మావో అనుచరులు ముందడుగు వేశారు. వారిలో



డెంగ్ జియావో పింగ్ ప్రాతఃస్మరణీయుడు.గత 45 ఏళ్లలో చైనా రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. ఈ అద్భుతం ఎలా జరిగింది? మావో సిద్ధాంతాలు, మార్క్స్ సూత్రాల వల్ల మాత్రం కాదని భారత మావోయిస్టులకూ తెలుసు. అయినా ఇక్కడ ఆ కాలం చెల్లిన మార్గంలోనే ప్రయాణించ బూనుకోవడంలో ఏమైనా అర్థం ఉందా? ఇది ప్రజలను వంచించడం కాదా?వారి ఆకాంక్షల్ని అభివృద్ధిని కాలరాయడమవదా? అందరూ నిశితంగా ఆలోచించవలసిన అంశమిది. కేవలం తమ మనో కామనను సంతృప్తి పరుచుకోవడానికి, తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అంటూ వాదిస్తూ పిడివాదంతో వాస్తవాలను పరిణామక్రమాన్ని, అత్యద్భుతంగా విరబూసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, శ్రమశక్తిని ప్రత్యామ్నాయంగా యంత్రశక్తి, కృత్రిమ మేధాశక్తి పెద్దఎత్తున ఆవిర్భవించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మూతకరీతిలో వ్యవహారాలు నడవడం, శాస్త్రీయమంటూ అశాస్త్రీయంగా ఆలోచించడం, వింతైన పోకడ తప్ప, ప్రజోపయోగ పోరాటమవదు.శ్రమ దోపిడీ నిర్వచనం సంపూర్ణంగా కనుమరుగైన సందర్భంలో దానిపేరసాయుధ పోరాటమంటూ దండకారణ్యంలో సైన్యం ఏర్పాటునకు సిద్ధపడటం ఏమైన విజ్ఞత అనిపించుకుంటుందా? మానవ వనరులు, ఇతర వనరులు పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి వారి కొత్త తరాల్లో సమకాలీన జ్ఞానవృద్ధికి వెచ్చిం చడంలో అర్థం ఉంటుంది కాని, తమ రాజ్యకాంక్ష రాజ్యాధికార దాహం లాలసకోసం కోట్లాది మంది ప్రజలను పణంగా పెట్టడం 21వ శతాబ్దంలో క్షమించరాని నేరమే అవుతుంది తప్ప గొప్ప త్యాగం అనిపిం చుకోదు. ప్రపంచమంతా ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోంది. అగ్రరాజ్యాలు సైతం సాధించ లేని ఆర్థిక ప్రగతిని దేశం సాధిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతులు పెరుగుతున్నాయి. సేవలరంగంలో నెంబర్ వన్‌గా నిలిచాం. ఆవిష్కరణల్లో స్టార్టప్ సంస్కృతిలో అగ్రభాగాన ఉన్నాం. దేశవ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్, రోడ్లు, రవాణా అనూహ్యరీతిలో అభివృద్ధిని సాధించాయి. వందేభారత్ రైళ్లు ఇందుకు తాజా నిదర్శనం. పల్లెల్లోనూ ప్రగతి ఫలాలు కనిపిస్తున్నాయి. చివరకు ఆదివాసీ గూడాల్లోనూ ఆ ఛాయలు అగుపిస్తున్నాయి. ఆశించినంత జరగ లేదన్న అసంతృప్తి ఉండటం వేరు, అసలేం జరగడం లేదని వాపోవడం వేరు. మావోలు అలా వాపోతూ ఆయుధాలు పట్ట మంటున్నారు. పిండికొద్దిరొట్టె అన్న మాట అభివృద్ధికి అతికినట్టు సరిపోతుంది. మరింత వేగంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే మరింత సంపద సృష్టి అవసరం. అటువైపే అడుగులు బలంగా పడుతున్నాయి. అందుకే చైనా స్థాయికి చేరు కోవాలన్న స్పర్థ అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఇవి ఉత్తమాటలు కాదు. ఆచరణలో గణాంకాల రూపంలో కనిపిస్తున్న వాస్తవాలు. చివరికిప్పుడు డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపాయి కాబోతుందన్న మాట బలంగా నిపుణులనోట వినబడుతోంది. అంటే ఏమిటి అర్థం? సంపద పెరుగుతోందనేగా? అగ్రరాజ్యమైన బ్రిటన్‌కు చెందిన 72 ఉపగ్రహాలను ఇటీవలి ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశ పెట్టి ఘనతను సాధించడమేగాక పెద్దమొత్తంలో వేలకోట్ల ఆదా యం ఆర్జించింది.ఇది కేవలం మచ్చుకు ఒక విషయం మాత్రమే. ఈ గ్రోత్,పంథా మావోయిస్టులకు నచ్చడం లేదు. తమ సిద్ధాం తాల ప్రకారం జరగాలంటున్నారు. వారి సిద్ధాంతాలను అటు చైనా, రష్యా,కాంబోడియా, వియత్నాం తూర్పు యూరప్‌దేశాలు, తాజాగా నేపాల్ మావోలు సైతం పక్కన పెట్టారన్న విషయం మరిచి ఇంకా వందయాభై ఏళ్ల వెనక్కి వెళ్లి మార్క్స్ కాలపు సూత్రాలు, సిద్ధాంతాలు, సమీకరణాలనే ఆదర్శంగా తీసుకుని ఆయుధాలతో రెచ్చిపోయి, అడవులను ఎర్రబార్చి, వనరులను ధ్వంసం చేసి, పాత వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి దాని స్థానంలో నూతన వ్యవస్థ సమసమాజాన్ని ఏర్పాటు చేస్తామని పదేపదే కలవరిస్తూ కల్లోలం సృష్టించడం నిజంగా దురదృష్టకరం. ఆ విప్లవాల యుగం గతించిందని తెలిసినా పునఃప్రతిష్టిస్తామని వీరంగం వేయడం మహావిషాదం. ఇది డిజిటల్ విప్లవాల కాలం. కృత్రిమ మేథశాసిస్తున్న సందర్భం.పొలాల్లో కార్ఖానాల్లోనూ ఇదే దర్శనమవుతోంది. చివరికి మావోయిస్టుల చేతుల్లో ఆధునిక కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తాయి. అయినా సుత్తి కొడవలి, ఎర్రజెండా ఎర్రకోటపై ఎగరేస్తామని పంతం పట్టి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఏరకంగానూ ప్రసాంగికం కాదు. కాబట్టి మావోలు ఆత్మపరిశీలన, ఆత్మవిమర్శ చేసుకుని సరైన మార్గంలో పేదలను నడిపిస్తారని విశ్వసిద్దాం. ●



మాచర్లలో శ్రీ చెన్నకేశవస్వామి ఉత్సవాల సందర్భంగా ఎడ్ల బండలాగుడు ప్రదర్శన ప్రారంభంలో ఎమ్మెల్యే పీఆర్కే తదితరులు (మాచర్ల-ప్రభాతవార్త) వివరాలు 8లో

గుంటూరు వార్త

# చంద్రబాబు కుయుక్తులను నమ్మొద్దు: మంత్రి నాగార్జున



కొల్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్తః తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కుయుక్తులను నమ్మవద్దని, సిఎం జగన్‌కు ప్రజలంతా అండగా ఉండాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్లూరులోని వైకాపా కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు గోడపత్రికలను ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పేదవానికైనా, కోటీశ్వరునికైనా ఒకే విధమైన ఓటు హక్కును అంబేద్కర్ ఇచ్చారని ఆయన తెలిపారు. ఓటు వేసేటప్పుడు ఎవరు ఈ రాష్ట్రానికి ఉపయోగపడతారో ఆలోచించి ఓటు వేయాలని, ఎన్నికలు వచ్చినపుడు ప్రజలు సిఎం జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. జగన్‌కు అండగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని ఇంకా ముందుకు తీసుకువెళతామన్నారు. జగనన్నకు బాసటగా ఉంటామని ఆయన తెలిపారు. ప్రజలంతా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని ఆయన అనా న్నరు. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా మేము ప్రజలకు ఈ సేవ, సహాయం, సంక్షేమం, అభివృద్ధి చేశాం ఇంకా చేస్తాం మాకు ఓటేయండి అనే పార్టీ ఉందా అని ఆయన ప్రశ్నిస్తూ ఇలా అడిగి ఓటు వేయమనే హక్కు ఒక్క జగన్మోహనరెడ్డికి మాత్రమే ఉందన్నారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కోగంటి లవకుమార్, బొల్లిముంత ఏడుకొండలు, మండల వైసిపి అధ్యక్షుడు సూర్యదేవర రామకృష్ణ, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, కె సాంబశివరావు, ఉప్పు శ్రీనివాసరావు, చిలక ప్రకాశం, కూచిపూడి మోషే, ఐ సుబ్బారావు, నర్రా బుల్లబ్బాయి, కనపర్తి మోహనరావు, రత్నాకర్, మండల పరిదిలోని వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13న కంచి పీఠాధిపతి రాక



గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : జగద్గురు శ్రీకంచి కామకోటి పీఠ శంకరాచార్య శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ఈనెల 13న నగరానికి విచ్చేయనున్నారని బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పాలకమండలి అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు. ధర్మప్రచార నిమిత్తం చేస్తున్న విజయయాత్రలో భాగంగా పీఠంతో సహా స్వామివారు వస్తున్నారన్నారు. భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ సారథ్యంలో 13వ తేది సాయంత్రం వరకు మహాత్రిపుర సుందరి సమేత శ్రీచంద్రమౌళీశ్వరస్వామి త్రికాల పూజలు, చండీయాగం నిర్వహిస్తారన్నారు. సాయంత్రం అనుగ్రహభాషణం చేస్తారని తెలిపారు. 10వ తేది సాయంత్రం బృందావన్ గార్డెన్స్ సెంటర్ నుండి గుడివరకు వైభవంగా శోభాయాత్ర జరుగుతుందనా న్నరు. సమావేశంలో భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ కార్యదర్శి బి.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు పి.నాగేశ్వరరావు, పి.ప్రభాకర్‌రావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ. ఎ.అచ్యుతరామయ్య, డాక్టర్ డిన్.దీక్షిత్ పాల్గొన్నారు. 11సాయంత్రం డాక్టర్ బి.వి.నరసింహా దీక్షిత్, విరచిత శ్రీవేంకటాచల మహాత్యాం గ్రంధాన్ని స్వామివారు ఆవిష్కరిస్తారన్నారు.

## 'సిబార్'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే









పెదకాకాని, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: తక్కెళ్ళపాడు సిబార్ దంతవైద్యకళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈవేడుకలోముఖ్యఅతిథిగా పెదకాకాని ఎస్ఐ రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ సీనియర్‌విద్యార్థులు, జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు, సైబర్‌మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను, ఎంతగానో అలరించాయి ,ఈకార్యక్రమంలో డీన్.డాక్టర్. లింగంమనేనికృష్ణప్రసాద్, డైరెక్టర్‌తో టకృష్ణమోహన్, ప్రిన్సిపాల్ బీవి.రమణారెడ్డి, డెంటల్ కౌన్సిల్ మెంబర్ రేవతి పాల్గొన్నారు,

## కెవికె సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేట 3వ లైనులోని డాక్టర్ కొలిచల వెంకట కృష్ణమూర్తి సంస్కృత కళాశాల్లో 1970-80దశకాల్లో విద్యాప్రవీణ, భాషా ప్రవీణ చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 150మందికి పైగా సమావేశమై సందడి చేశారు. ఆత్మీయ ఆలింగనాలు ,పలకరింపులు ,గత స్మృతులు నెమరువేసుకున్నారు. ముఖ్యఅతిథిగా అష్టావధాని, బ్రహ్మశ్రీ ఆచార్య బేతవోలు రామబ్రహ్మం ను వేదపండితులు మేళతాళాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆచార్య బేతవోలు రామబ్రహ్మం దంపతులతోపాటు పూర్వప్రాచార్యులు డాక్టర్ దిగంబర సుబ్రహ్మణ్య శాస్త్రి, డాక్టర్ ఆకెళ్ళమల్లు సోమయాజులు, డాక్టర్ భువనగిరి శ్రీనివాసవరప్రసాద్, డాక్టర్ ఆంజనేయశాస్త్రి, పుల్లాభట్ల వెంకటేశ్వరు ్లు, తదితరులను శాలువాలు, పూలదండలు, సన్మాన ప త్రాలతో ఘనంగా సత్కరించి తమ గురుభక్తి ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య బేతవోలు రామబ్రహ్మం మాట్లాడుతూ సంస్కృత భాష దేవతల భాష, రాజభాషగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవి అని చెప్పారు. వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, తదితర దేశ సాంస్కృతిక వైభవాన్ని చాటే రచనలన్నీ ప్రాకృత భాషలోనే నేటికి సజీవంగా వెలసిల్లుతున్నాయని అన్నారు. అభివృద్ధి చెందిన అనేక దేశాలు సంస్కృత భాష పూర్వ వైభవానికి కృషిచేస్తున్నాయని, ప్రభుత్వాలు మనదేశంలో మరింతగా శ్రద్ధ కనబరచాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కొలిచల కృష్ణమూర్తి, కళాశాల విస్తృత ప్రభావానికి కృషిచేసిన ఏలూరుపాటి అనంతరామయ్య సేవలను వక్తలు శ్లాఘించారు. కార యక్రమంలో కెఎస్ఎస్‌వి ప్రసాద్‌శర్మ, నడింపల్లి విజయప్రసాద్, డివిఎన్ ధన్, డాక్టర్ పి.కోటిరత్నం, పసల బాబురావు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో 'మా నమ్మకం నువ్వే జగన్'

తెనాలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే క్రమంలో రూపొందించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం సాయంత్రం 15వ వార్డులో వైఎస్ఆర్‌సిపి నాయకులు నిర్వహించారు.



ఆ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ గోడ పత్రికలను అంటిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మన్నవ ప్రభాకర్, గృహసారధులు, వాలంటీర్లు, వైసిపి స్థానిన నాయకులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గుంటూరు విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : స్థంభాల గరువులోని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల్లోని పదవ తరగతి పరీక్షా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పరీక్షలు జరుగుతున్న



తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా విద్యాశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి పరీక్షలకు 230మంది విద్యారు ్థలు హాజరు అయ్యారని, ఎవ్వరునూ గైర్హా ్జరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో ఖుద్దూస్, గుంటూరు పశ్చిమ మండల తహసీల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో రాష్ట్రప్రభుత్వం

### గంజాయిగా ఆంధ్రాగా మార్చిన వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి

### -గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి నసీర్ పిలుపు

గుంటూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోకెల్లా అత్యధిక గంజాయి అక్రమ రవాణా, వ్యాపారం, వినియోగం జరుగుతోందని, అప్పుల్లో అగ్రగామిగా, నేరాల నిష్పత్తిలో మొదటి స్థానంలోఉందని కేంద్ర అధికారిక గణాంకాలు చూపించటం చూస్తుంటే రాష్ట్రప్రభుత్వం గంజాయి మత్తులో తేలుతోందని అర్ధమవుతోందని గుంటూరు 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్



నసీర్ విమర్శించారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోకాలేజ్ క్యాంటీన్లు, టీ, సిగరేట్ల కొట్టుల్లో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్నా, సెబీ అధికారులు, పోలీసులు మౌనంగా చూస్తూ ఉంటే గంజాయి వ్యాపార మూలాలు తప్పకుండా అధికార పార్టీ నేతల ప్రమేయంతో ముందుకు వెళ్తున్నాయని అన్నారు. చాలా మంది వైకాపా ఎమ్మెల్యేలు నిషేధిత గుట్కా, మట్కా, క్రికెట్ బుకీలుగా ,పేకాట స్థావరాల నిర్వాహకులుగా ఉన్న విషయం ప్రజల్లోఉందని అన్నారు.. ఈతరుణంలో రాష్ట్రంలోని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం జాగ్రత్తగా ఉండాలని అలాగే గంజాయి ఎపిగా మార్చిన వైకాపా జగన్ సర్కారును తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సౌపాటి రత్నం, పోతురాజు, చంద్రశేఖర్, మహంకాళి నర్సింహారావు, గుడిపల్లి నవీన్, అంజనేయప్రసాద్, గొల్ల ప్రభాకర్ , ఏలూరి నాగేశ్వరరావు, కిరణ్, రమేష్, జమీర్, శ్రీను నాయక్, ఉస్మాన్, షఫీ, ఆనంద్, బ్రహ్మసాని శ్రీను. పాటిబండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ వైద్య సంఘం సభ్యుల సమావేశం





గుంటూరు విద్య, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : దేశీయ వైద్య సంఘం గుంటూరు శాఖ వరల్డ్ హెల్త్ డే సందర్భంగా నగరంలో దేశీయ వైద్య సంఘ సభ్యులు అందరూ సమావేశం అవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు గుంటూరు శాఖ అధ్యక్షులు ఎన్.వి.రామారావు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్తులనే కాక ఎలాంటి అనారోగ్యాలనైనా ఆయుర్వేదంతో రూపుమాపి ప్రజలను ఆరోగ్యంగా ఉంచవచ్చని ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం దేశీయ వైద్య సంఘం తరపున ముమ్ముందు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఆయుర్వేద మందుల గురించి ఉన్నటువంటి అపోహలను తొలగిస్తూ మన భారతీయ సంస్కృతిని ప్రజలకు తెలియజేస్తూ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ్స లేనటువంటి వైద్యం అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులంతా కలసి ఆయుర్వేద వైద్యం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ఎన్.శ్రీనివాసరావు, కృష్ణదాసి, ఎస్.కె.హసీనా, శివ సూర్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ ్యలు పాలొ ్గన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



గుంటూరు నగరపాలక సంస్థ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్‌లో ఉన్న నల్లపాడు ఎస్సీకాలనీలో సమాజ చైతన్య సంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు ఆధ్వ ర్యంలో రాజన్న చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. మాల మహానాడు నాయకులు సొంగ వెంకటరమణ ,వైసీపీ ఎస్సీసెల్ గుంటూరు సిటీ కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు, గుంటూరు జయరావు, చైతన్య, వైఎస్సార్ సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. సమాజ చైతన్య సంఘం నల్లపాడు ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేశామని తెలిపారు.

## వందేభారత్ రైలుకి ఘనస్వాగతం

దాచేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: నడికూడి జంక్షన్‌లో వందేభారత్ ట్రైన్‌కు శనివారం పలు పార్టీల నేతలు ఘన స్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతోప్రత్యేక పూజా కార యక్రమాలు



చేపట్టారు. జాతీయ జండాను చేతబూని బోలో స్వతంత్ర భారత్ కీ జై అంటూ నానాదాలతో రైల్వే స్టేషన్ ప్రంగణం దద్దరిల్లింది. ఈ కార్యాక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎ.నవకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు. వైస్సార్సీపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షలు శాసనమండలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్యలు నడికూడి నుండి గుంటూరు వరకురైలులో ప్రయాణించారు. ఫోటోరైటప్: 3.విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న చింతలపూడి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో ఘన స్వాగతం పలికిన ప్రజలు

సత్తెనపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్ళే వందే భారత్ రైలుకు సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌లో విద్యార్థులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు



శనివారం ఘన స్వాగతం పలికారు. ఈ రైలుకు సత్తెనపల్లి ప్రముఖ న్యాయవాది, వైకాపా నాయకులు మర్రి వెంకట సుబ్బారెడ్డి వైకాపా జెండాను ఊపి స్వాగతం పలికారు. ఈ రైలును చూసేందుకు వచ్చిన వారు సెల్ఫీలు దిగేందుకు పోటీ పడటం కనిపించింది. బిజెపి నాయకులు పూజలు నిర్వహించారు.

## తెనాలిలో పూర్ణకుంభ స్వాగతం

తెనాలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అధునాతన స్వదేశీ టెక్నాలజీతో రైల్వేశాఖలో వినూత్న ప్రయోగంగా పట్టాలనెక్కించిన వందేభారత్ రైలు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని ప్రాంతాలకు విస్తరింపచేస్తున్న క్రమంలో ప్రధాని నరేంద్రమోదీ సికింద్రాబాద్‌లో శనివారం ఉదయం 11గంటల సమయంలో సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్ళే వందేబారత్ రైలుకు పచ్చజెండా



చూపించగా, సాయంత్రం 4గంటల సమయంలో తెనాలి రైల్వే స్టేషన్‌లో వేద పండితులు వందేభారత్ రైలుకు పూర్ణ కుంభం స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వేశాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు రైల్వే స్టేషన్‌లో నిర్వహించారు. రైల్వే ఎడిఆర్ఎం శ్రీకాంత్, స్టేషన్ సూపరింటెండెంట్ రమణ, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు తదితర అధికారులతో పాటుగా స్థానిక బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వందేభారత్ రైలుకు స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెనాలి రైల్వే స్టేషన్‌లో కూడా వందేభారత్ రైలుకు స్టాప్ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు పట్టణానికి చెందిన ప్రయాణ సంఘాల వారు వినతిపత్రం సమర్పించారు.

## రానున్నది తెదేపా ప్రభుత్వమే

### కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటాం: బ్రహ్మారెడ్డి

మాచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః రానున్నది మన ప్రభుత్వమే.. పార్టీ కోసం కష్టించిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటాం.. అంటూ పార్టీ నేతలు, కార్యకర్తల హర్షద్వానాల నడుమ టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో శనివారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసుల్లో చిక్కుకొని సర్వసం కోల్పోయిన వారు బాధపడొద్దు.. అధైర్య పడొద్దు.. పార్టీ వారందరికీ అండగా ఉంటుంది అనడంతో సమావేశ ప్రాంగణమంతా హర్షద్వానాలతో మారుమోగింది. మనమంతా కలిసికట్టుగా ఉండి



టీడీపీ విజయానికి కృషి చేద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో మాచర్ల గడ్డపై టీడీపీ జెండాను ఎగురువేసి మన సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. ఓటరు వెరిఫికేషన్ చాలా క్రియాశీలకమని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. సమావేశానికి విచ్చేసిన లీగల్ సెల్ సభ్యులు పార్టీ నేతలు, కార్యకర్తలకు పలు సూచనల చేశార. రాత్రి వేళల్లో పోలీసుల పేరుతో మఫ్టీతో వచ్చే వారికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. యూనిఫాం, బ్యాడ్జితో వచ్చిన వారికే మనం సమాధానం ఇవ్వాలన్నారు. నిత్యం లీగల్ సెల్ మీకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాస్థాయి లీగల్ సెల్ సభ్యులతోపాటు ఎస్టీ సెల్ నాయకుడు ధారునాయక్, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్, మున్నా రాంబాబు, కొమెర దుర్గారావు, కృష్ణవేణి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి తరలివెళ్లిన టీడీపీ నేతలు

రెంటచింతల, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యాన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి మండల పరిధి నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివెళ్లారు. వీరు మండల కేంద్రం నుంచి ప్రత్యేక వాహనాల్లో మాచర్లకు పట్టణానికి బయలుదేరి వెళ్లారు. వీరిలో టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, నారాయణపురం శ్రీనివాసరావు, గొటు సుమంత్‌రెడ్డి, మూలి రాజారెడ్డి, రాయపరెడ్డి, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, ప్రభురాజు యాదవ్, సైదరావు, చిన సాంబయ్య, బాలయ్య, సిద్ధయ్య, మల్లయ్య, మరియదాసు, థామస్, మట్ట్యా, అంజి తదితరులు ఉన్నారు.

## ఓటుహక్కు నమోదు అందరి బాధ్యత

తాడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : ఓటరుగా నమోదు చేసుకోవడం 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి భాధ్యత అని కెఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ చప్పిడి హనుమంతరావు అన్నారు. శనివారం తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో కెఎల్‌యు కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓటు నమోదుపై ఇంటింటికి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రాతూరులోని పాఠశాల్లో విద్యార్థులకు సామాజిక సేవ, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఎన్‌విఎస్‌వి పోర్టల్ ద్వారా అర్హులైన ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా మొబైల్ యాప్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, లేదా సమీపంలోని సచివాలయంలో కానీ మీ సేవా కేంద్రాల్లో కానీ ఓటరుగా నమోదుచేసుకోవచ్చని విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ సలహాదారులు డాక్టర్ హాబీబుల్లా ఖాన్, డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్‌లు, సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధివర్మ, వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ సుబ్బారావు, శాక్ డైరెక్టర్ పి. సాయివిజయ్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూత్ రమ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ పి. శ్రీకాంత్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. శైలజ, అధ్యాపకురాలు కియాసర్కార్, సమన్వయకర్తలు, పి. సురేష్, జి. చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక 'రన్ ఫర్ జీసస్...శాంతి ర్యాలీ'

తాడేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే అనంతరం వచ్చే పవిత్ర శనివారం రోజు నిర్వహించే "రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ"మంగళగిరిలో ఉత్సాహవంతమైన వాతావరణంలో జరిగింది. నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ సెంటర్‌ల ఆరంభమైంది. తొలుత అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటైన ప్రారంభసభకు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. తిమోతీ అధ్యక్షత వహించారు. తొలుత ఫాదర్ జయరాజ్, ఫాదర్ పూదోట చిన్నయ్య, శాంతిదూతి మినిస్ట్రీస్ డైరెక్టర్ కే. రూఫస్ లు మాట్లాడుతూ రన్‌ఫర్ జీసస్ ఉద్దేశ్యాన్ని వివరించారు. దేశంలోని సెక్యులర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం అన్నారు. అనంతరం ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పతాకం ఊపి శాంతిర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రేమ తత్వాన్ని అనుసరించి మనం నడుచుకోవాలని అన్నారు. గుడ్‌ఫ్రైడే సాక్షిగా మనం శాంతికి పునరంకితం కావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, నియోజకవర్గ పాస్టర్స్ బేతు వివేక్, కెకె రవికుమార్, ఏవిఎస్ మణి, ఆర్‌వై దాస్, పాతమంగళగిరి ఎఈఎల్‌సీ పాస్టర్ రెవ. దాసి పాల్, తెలుగు బాప్టిస్ట్ సంఘం కాపరి, ఐ. జోషప్, మంగళగిరి పురవీధుల్లో సందేశాలను అందించారు. ఆప్కో చైర్మన్ చిరంజీవి, వివిధ రంగాల ప్రముఖులు కూడా ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఫెలోషిప్ ప్రతినిధులు, వి. లూయిస్, ఎన్. విజయరాజు, ఎన్. ప్రాన్సిస్, ట్రైనింగ్ ఫాదర్ , ఇంకా కన్యస్త్రీలు, పత్మాస్ సంఘం, ఆర్‌సిఎం దేవాలయం ప్రతినిధులు మల్లవరపు రమేష్‌బాబు, బి. జోషికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా అధికారమే లక్ష్యంగా ప్రతి బిసీ నేత పనిచేయాలి



మంగళగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్క బిసీ నేత అకుంఠిత దీక్షతో పనిచేయాలని తెదేపా బిసి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు పిలుపునిచ్చారు. శనివారం మంగళగరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బిసి ఫేడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన జరిగిన బిసి సెల్ జోన్ 3సమావేశం జరిగింది. పార్టీ బీసీ సెల్ ఆద్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈనెల 11న జరిగే మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను అలాగే బిసి సెల్ ఆధ్వర్యంలో నెల 17వ తేది గుంటూరులో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా బిసిసెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, బిసి సెల్ జోన్3 కోఆర్డినేటర్ రమాదేవి, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేఖ సుధాకర్ గౌడ్, కాం డ్రు శ్రీనివాసరావు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

మంగళగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా నిర్మాణ దివస్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కేంద్ర పార్టీ పిలుపుమేరకు మంగళగిరి పట్టణ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యలో ఆదివారం మంగళగిరి భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో సంఘ సేవకులకు, సామాజిక కార్యకర్త అయినా రామనాధం వెంకటేశ్వరావు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ సన్మాన గ్రహీతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ మాట్లాడుతూ రామనాధ వేంకటేశ్వరరావు ఎన్నో సంవత్సరాలుగా సమాజసేవలో వృద్ధులకు కళ్ళ పరీక్షలు చేయించి కళ్ళజోళ్ళు పంపిణీ చేసేవారని కొనియాడారు. పేదలకు అన్నదాన కార్యక్రమాలు, అనేక సేవా కార్యక్రమాలను నిర్వహస్తూ.. ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. ప్రతి యువత కూడా వారి ఆదర్శంగా నడవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం, తులిమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు: ఎమ్డీఓ



కొల్లిపర, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: జగనన్నకాలనీలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని ఎంపిడిఓ పి. శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపర జగనన్నకాలనీలో నిర్మాణాలపై లబ్ధిదారులకు అధికారులు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగనన్నకాలనీలో స్థలం పొందిన ప్రతి ఒక్కరూ వెంటనే గృహాలు నిర్మించుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో గృహాలు నిర్మించుకున్న వెంటనే నగదును వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు భార్గవ్, మాధురి, ఉషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాపురంలో శ్రీపేరంటాళ్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే శివకుమార్

కొల్లిపర, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని వల్లభాపురంలో శ్రీపేరంటాళ్లమ్మ తిరుణాళ్ళ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో మహిమగల పేరంటాళ్లమ్మ కావటంతో మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే శివకుమార్ ఆలయానికి రావటంతో పండితులు వారి చేత పూజలు చేయించారు. కార్యక్రమంలో నాయకులు అవుతు పోతిరెడ్డి, లంకిరెడ్డి లక్ష్మారెడ్డి, అవుతు శేఖర్‌రెడ్డి, వంగా సుధాకర్‌రెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## క్రైస్తవ సమాజ ఐక్యతను లోకానికి బహిర్గతం చేయాలి

బాపట్ల. ఏప్రిల్8, ప్రభాతవార్త : ప్రపంచ మానవాళి కోరకు ప్రాణం పెట్టి మరణం జయించి తిరిగి లేచాడని ప్రతి ఒక్కరికి తెలియజేయడమే రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమ ఉద్దేశ్యమని ఎఫ్ డబ్ల్యూ కోల్ తెలిపారు. యేసుకోరకు పరుగు కార్యక్రమాన్ని శనివారం సూర్యలంక రోడ్డు నుంచి ఆర్ట్స్ కళాశా వరకు చివరిగా సిబిజడ్ చర్చి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ డబ్ల్యూ కోల్ మాట్లాడుతూ




రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమంలో సంఘ కాపరుల అశీర్వాదాలతో, ప్రార్ధనలతో ఎబిఎం చర్చి వద్ద ముంగించటం జరిగిందన్నారు. యేసు కోరకు పరుగు బాపట్ల ఐక్య క్రైస్తవ సమాజం అధ్వర్యంలో దిగ్విజయంగా జరిగిందన్నారు. యేసు కోరకు పరుగు ముఖ్య ఉద్ధేశ్యం క్రైస్తవ నాయకత్వాన్ని బలోపేతం చేయడమేనన్నారు. డినామినేషన్ బేధాలు లేని సార్వత్రికక్రైస్తవ సంఘాన్ని సిద్దపరచటం, ఆరోగ్యం పట్ల అద్యాత్మికత పట్ల యువతను చైతన్య పరచటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జాన్‌వెస్లీ, డి. జాన్సన్ , గేరా మణిభూషణ్, లెఫ్టెనెంట్ కర్నల్ గేరా దామస్, రెవరెండ్ జయపాల్, పాస్టర్ నోవా, రెవరెండ్, సినీల్‌బాబు, సంఘ కాపరులు, సంఘస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## చివుకుల శేషశాస్త్రి స్థూపాన్ని తొలగించిన స్థానంలోనే నిర్మాణం చేయాలి

బాపట్ల. ఏప్రిల్ 8, ప్రభాతవార్త : బాపట్ల పట్టణంలో ని చీల్‌రోడ్డు ప్రాంతంలో కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రీ స్థూపాన్ని తిరిగి తొలగించిన స్థానంలోనే పునం నిర్మానం చేయాలని సిపిఎమ్ఎల్ న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు., స్థానిక చీల్‌రోడ్డులో రోడ్డు విస్తరణలో తొలగించిన కామ్రేడ్ శేషశాస్త్రీ స్థూపాన్ని మరళా అదే ప్రాంతంలో పునం నిర్మాణం చేయాలని సిపిఎమ్ఎల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో శనివారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల ప్రసాద్ మాట్లాడుతూ చీల్‌రోడ్డులో డివైడర్ మీద నిర్మించిన కా మ్రేడ్ చివుకుల శేషశాస్త్రీ స్థూపం బీటలు వారి ఉందన్నారు. ఈ స్థూపం ఏ క్షణంలోనైనా




పడిపోయే పరిస్థితిలో ఉందన్నారు. అటుగా ప్రయాణం చేస్తున్న వాహనదారులు , పాదచారుల పై పడి ప్రాణాపాయం కలిగే పరిస్థితి ఉందన్నారు. ఈ స్థూపం ప్రమాదం జరిగి వారం గడిచిన మున్సిపల్ అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరించటం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థూపాన్ని పునం నిర్మాణం చేయాలన్నారు. గతంలో తొలగించిన ప్రాంతంలోనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విధంగా అ ప్రాంతానికి చివుకు శేషశాస్త్రీ పేరు నామకరణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏకెఎంఎస్ బాపట్ల డివిజన్ అధ్యక్షులు బి. లాజర్, ఎఐకెఎంఎస్ డివిజన్ కార్యదర్శి డి. రాములమ్మ, సభ్యులు ఎంపిరంజాన్, విల్సన్, పివోడబ్ల్యు బాపట్ల మండల కార్యదర్శి పల్లవి, పివోడబ్ల్యూ నాయకులు లక్ష్మి, జి. మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వం మనది: ఎమ్మెల్యే కిలారి

పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి, వేజండ్ల గ్రామ సచివాలయం–2 పరిధిలో గడప గడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వం మనదని,



రాష్ట్రంలో సంక్షేమ విప్లవం సాగుతుందన్నారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే రానున్న 2024లో కూడా జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పథకాలను, నవరత్నాలను అమలు చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొన్న నాయకుడు జగన్మోహనరెడ్డి అని చెప్పారు. పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఇంటికి ఇంటికి తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుర్రా పాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా సర్కారుకు ప్రజల మద్దతు బాగుంది

– జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు



పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పట్టణంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని జెసిఎస్ పట్టణ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు చెప్పారు. పట్టణంలోని 8,16,18,31వార్డుల్లో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపైన, ఆయన అమలు చేస్తున్న పథకాల లబ్దిపైన ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ది గురించి వివరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత ప్రభుత్వం చేకూరుస్తున్న, చేకూర్చిన లబ్ది గురించి వివరించారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను ఆయా కుటుంబంలోని మహిళలను అడిగి అవును, కాదు అనే సమాధానాన్ని రాబట్టారు. ఈ సందర్భంగా అమిరినేని మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదోక లబ్ది చేకూరడంతో ప్రజా మద్దతు పుస్తకంలో అవును అనే సమాధానాలే ఎక్కువగా వచ్చాయి. కాదు అనే సమాధానం అనేది ఎక్కడా కనిపించలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజల నాడిని, వారి అవసరాన్ని, వారి అభ్యున్నతికి అనువైన పథకాలను అమలు చేయడం ద్వారా మళ్ళీ నువ్వే రావాలి జగన్....కావాలి జగన్...అనే మాటలు ప్రజల నుంచి వినిపిస్తున్నట్లు చెప్పారు. ఇంటికి స్టిక్కర్లను అంటించారు. మద్దతు తెలుపుతూ మిస్డ్‌కాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో గృహసారధులు తమిర్చి దుర్గారావు, మూకిరి అనీలకుమారి, గోపిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం: 'తిరుమలశెట్టి'



పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆకలిగా ఉన్నవాడికి పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చడం మానవ ధర్మమని పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ తిరుమలశెట్టి ఉమాశంకర్ అన్నారు. అసోసియేషన్ తరపున ప్రతివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దాతలు ముందుకు వస్తే మరింతమంది పేదలకు అన్న ప్రసాద వితరణ చేసే అవకాశం ఉంటుందన్నారు. తిరుమలశెట్టి నాగలక్ష్మి, మలిశెట్టి నాంచారమ్మ సహకారంతో ఈ రోజు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అసోసియేషన్ తరపున ఎంతో మంది రక్తదానం చేసి ఎంతో మందికి ఉపయోగపడుతున్నామన్నారు. దాతలు కూడా ముందుకు వస్తుండడం వల్లే ఇలాంటి కార్యక్రమాలన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదానం చేయాలనుకొనేవారు సెల్ నెం:8333089722ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుడివాడ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనుడు జగన్

– అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)



పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) అన్నారు. 29వ వార్డులో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం ద్వారా ప్రజలకు పాలన చేరువ అయిందన్నారు. గ్రామస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు. అదే విధంగా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి పాలనను, గత టిడిపి పాలనకు తేడా గమనించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫయాజ్, షేక్ ఫజులుల్లా, పఠాన్ మహిబుల్లాఖాన్, మొహమ్మద్ ఖాసిం, పఠాన్ మునీర్‌ఖాన్, పఠాన్ జమాల్, షేక్ షకీల్, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రైల్వేలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత మోదీదే

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: రైల్వేలో విప్తవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు అన్నారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి శనివారం ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు బిజెపి నాయకులు నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. అతి తక్కువ సమయంలో సికింద్రాబాద్ నుండి తిరుపతికి ప్రయాణించవచ్చున్నారు. మోడీ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మోడి జిందాబాద్, బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భట్టిప్రోలు రామకృష్ణ, గోవాడ వెంకట కృష్ణారావు, తోట జనార్ధనరావు, మొగిలిపువ్వు సాంబశివరావు, నల్లమోతు కోటంరాజు, ఆరె వెంకట్రావు, కలపాల విజయలక్ష్మి, తన్నీరు శివరామకృష్ణ, పాతూరి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అర్బన్ సిఐ మాతంగి బాబి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## సిబ్బంది సమయపాలన పాటించాలి

– జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ. శ్రావణ్‌బాబు



పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: సిబ్బంది సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ. శ్రావణ్‌బాబు ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిష్టర్లను పరిశీలించారు. ప్రతి నిత్యం ఎంత మందికి సేవలు అందిస్తున్నారు. సెంటర్‌లో చేస్తున్న పరీక్షలు, ఇస్తున్న మందులు, ఉన్న స్టాకు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తొలుత అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీస్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవలను అడిగి తెలుసుకొన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత వున్నట్లయితే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐరన్ ఫోలిక్ మాత్రలను, పిల్లలకు ఐరన్ సిరఫ్‌ను ఏ విధంగా అందిస్తున్నారన్న విషయాలను ఆరా తీశారు. ఫ్యామిలీ వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయన్న విషయాలను మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. శివగోపాల్‌ను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎం. వేణు, ఎఎన్ఎం బి. ఏసమ్మ, ఆషా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

– మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ధరల నియంత్రణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శనివారం ఆయన పర్యటించి పలువురిని పరామర్శించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి రాకముందు ధరల పెరుగుదలను నియంత్రిస్తానని చెప్పారని, అధికారంలోకి వచ్చాక ధరలు ఆకాశాన్నంటుతున్న చోద్యం చూస్తూ ఉన్నారన్నారు. దోచుకొని, పంచుకొనే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాలను తీర్చడంలో లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం జీవించలేకపోతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో ఏ వర్గమూ బాగున్నదాఖలాలు లేవన్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మిరియాల వెంకటస్వామి, సూదా కాళిదాసులను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన సూదా వెంకట నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరేంద్రకుమార్ వెంట నాయకులు మాదల వెంకటేశ్వరరావు, మొవ్వా వెంకటకృష్ణయ్య, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ బాషా, నాగిశెట్టి శ్రీనివాసరావు, చిలంకురి వెంకటేశ్వరరావు, ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి

–ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ మస్తాన్ చౌదరి




పొన్నూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ముందస్తు షుగర్ వ్యాధి నిర్ధారణా పరీక్షలు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చేయించుకోవాలని చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి సూచించారు. శనివారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందికి పొన్నూరుకు చెందిన కొనాక్ ల్యాబ్. ఎన్ఎస్ఎస్ కళాశాల యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో షగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కళాశాలలోని సిబ్బందికి షుగర్, బిపి, కొలెస్ట్రాల్, థైరాయిడ్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 18వ వార్డులో ఇఫ్తార్ విందు: హాజరైన 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట, ఎప్రిల్8, ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డులో టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో శుక్రవారం రాత్రి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, మదన్‌మోహన్, షేక్ జమాల్‌భాషా, సయ్యద్ వహబ్, షేక్ అబ్దుల్ ఖుమీర్, గంగా శ్రీనివాసరావు, షేక్ అజారుద్దిన్, పిల్లి కోటి తదితరులు పాల్గొన్నారు.

# పలువురు తెదేపా నేతలకు 'ప్రత్తిపాటి' పరామర్శ

చిలకలూరిపేట,ఏప్రిల్8,ప్రభాతవార్త: టిడిపి సీనియర్ నాయకుడు అచ్చుకోల విజయభాస్కర్‌కు ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో శనివారం ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి, నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు నరసరావుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయభాస్కర్‌ను పరామర్శించారు. ప్రత్తిపాటితో పాటు పార్టీనాయకులు ఎస్ఎస్ సుభాని, అబ్దుల్‌ఖుమీర్, బండారుపల్లి సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు, కందుల రమణ, రావూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.





నాదెండ్ల, ఎప్రిల్8, ప్రభాతవార్త: మండలంలోని సాతులూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వజ్జాకోటేశ్వరరావు ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. కాగా శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సాతులూరు గ్రామంలోని వజ్జాకోటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాటితోపాటు నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు రావూరి నాగేశ్వరరావు, కమ్మ శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనుబంధ విభాగాలు పార్టీకి ప్రాణం : ఎమ్మెల్సీ 'మర్రి'




చిలకలూరిపేట, ఏప్రిల్8, ప్రభాతవార్త: జగనన్న నవోత్సవాలలో భాగంగా గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోగల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ కార్యాలయంలో శనివారంపార్టీ అనుబంధ విభాగాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు సిడి భగవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలి సభ్యుడు, కృష్ణ,గుంటూరు,ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ అనుబంధ విభాగాలు పార్టీకి ప్రాణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, గ్రంధాలయ చైర్మన్ ఎం శేషగిరిరావు పాల్గొని ప్రసంగించారు.

# తెదేపాకు, భాష్యం చారిటబుల్ ట్రస్టుకు ఎలాంటి సంబంధంలేదు :

### -మీడియా సమావేశంలో పార్టీ నేతలు స్పష్టీకరణ

చిలకలూరిపేట,ఏప్రిల్8,ప్రభాతవార్త: టిడిపికి, భాష్యం చారిటబుల్ ట్రస్ట్‌కి ఎటువంటి సంబంధంలేదు అని మూడు మండలాల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్‌లు తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికలలో ప్రత్తిపాటి అనుచరులుగా ఉండి నమ్మించి వైసిపి పార్టీవాళ్ల తొత్తులుగా ఉంటూ వారి దగ్గర డబ్బులు తీసుకొని ఎవరైతే ప్రత్తిపాటి ఓటమికి కారణం అయ్యారో, అదేవ్యక్తులు ఈ రోజు చిలకలూరిపేట నియోజకవర్గంలో మంత్రి కుటుంబసభ్యుల అండదండలతో, ఐప్యాక్ టీం ఇచ్చిన డబ్బులు తీసుకొని ఒక చారిటబుల్ ట్రస్ట్ పేరు అడ్డం పెట్టుకొని రంజాన్ తోఫా అని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాలలకు, పట్టణానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు. ముస్లిం సహోదరులు అందరూ ఈ మోసాన్ని గుర్తించాలని వారు తెలిపారు. టిడిపికి ఎటువంటి సంబంధం ఈ ట్రస్ట్‌కు లేదని, ఇది చేసే కార్యక్రమాలకు ఎవరూ వెళ్లాల్సిన అవసరం లేదని, పార్టీ నాయకులు, కార్యకర్తలు దీనికి సహకరించవద్దని వారు తెలిపారు. ఇది పూర్తిగా పార్టీ వ్యతిరేక కార్యక్రమం అని ఇలాంటి కార్య క్రమాలలో పాల్గొంటున్న ఏ స్థాయి నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీ తీసుకునే క్రమశిక్షణ చర్యలకు భాద్యులు కాగలరని వారు తెలిపారు. అలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిని పార్టీనుండి సస్పెండ్ చేయటం కూడా జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, వివిధ హోదాలలో ఉన్న పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రోటరీక్లబ్, సామినేని చారిటబుల్ ట్రస్ట్ ఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరం

చిలకలూరిపేట,ఎప్రిల్8,ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరిక్లబ్, సామినేని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బోయపాలెం అనంతలక్ష్మి స్పిన్నింగ్ మిల్ నందు ఉచిత కాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 110 మందికి అన్నిరకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రోటరి జిల్లా డైరక్టర్ లంకా రఘురామిరెడ్డి, సామినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సామినేని కోటేశ్వరరావు, చిలకలూరిపేట రోటరిక్లబ్ డైరక్టర్లు గళ్లా సాంబశివరావు, దండా లక్ష్మీనారాయణ, గోగినేని నాగేశ్వరరావు, డాక్టర్ కందిమళ్ల వాసుదేవరావు, చెరుకూరి కాంతయ , పరాంకుశం శ్రీనివాసరావు, కందిమళ్ల అంజిబాబు, అంబటి రాజశేఖర్, ఆళ్ల వేమనరెడ్డి, చిలుకూరి శ్రీనివాసరావు, కాపు వెంకట్రావు, పారిశ్రామిక వేత్త గోరంట్ల పున్నయ్య చౌదరిలు పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్ధికసాయం



చిలకలూరిపేటటౌన్,ఎప్రిల్8,ప్రభాతవార్త: పట్టణంలో అనారోగ్యంతో బాధపడుచున్న ఇద్దరు వ్యక్తులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ షేక్ జాన్‌సైదా ఆర్ధిక సహాయాన్ని అందించారు. శనివారం వారి నివాసాలకు వెళ్లి మద్దినగర్‌కు చెందిన షేక్ సుల్తాన్‌కు రూ10వేలు, షేక్ అల్లాభక్షు రూ5వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. మాజీ కౌన్సిలర్‌లు వేటపాలెం సుభాని, షేక్ అబ్దుల్ రవూఫ్, పార్టీ నాయకులు షరీఫ్, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్, రైస్‌కుక్కర్ అందజేత

వినుకొండ,ఏప్రిల్8,ప్రభాతవార్త: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాముల కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంకు ఫ్యాన్, రైస్ కుక్కర్, చిన్నారులకు స్వీట్లు అందజేశారు. సంఘ నాయకులు భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 9ఏళ్ళగా సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సంఘ సభ్యుల సహకారంతో ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సుబ్బయ్య శర్మ, నాగేంద్రుడు, రామలింగేశ్వరరావు, సుందరరావు, జోజయ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# క్లీన్ అండ్ గ్రీన్‌లో నరసరావుపేటను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : క్లీన్ అండ్ గ్రీన్‌లో నరసరావుపేటను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పారిశుద్ధ్య పనులపై స్పెషల్ డ్రైవ్‌ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. వారంలో కనీసం మూడు రోజుల పాటు వార్డుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా పర్యటిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రమైన పట్టణంలో పారిశుద్ధ్యాన్ని పూర్తి స్థాయిలో మెరుగుపరిచేందుకు ప్రతిరోజూ కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ కోసం అధికారులను తీసుకొని ఉదయం ద్విచక్ర వాహనాలపై ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. వారి నుండి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన సూచనలు, సలహాలు తీసుకుంటున్నామన్నారు. ఏవైనా సమస్యలు సాధ్యమైనంత వరకు వాటిని అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. తమ పర్యటనలో మహిళలు ప్రత్యేకంగా ముందుకొచ్చి సమస్యలను తెలియజేయడంతో పాటు పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. 19వ వార్డులో పర్యటిస్తూ ప్రజల నుండి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, డిఈ ఓ.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాగ్ధేవి డిగ్రీ కళాశాలలో టిసిఎస్ శిక్షణా తరగతులు

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : వాగ్ధేవి డిగ్రీ కళాశాలలో టిసిఎస్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఒగూరి నాగేశ్వరరావు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్‌లు మాట్లాడుతూ ఎటువంటి నైపుణ్యాలను కార్పొరేట్ సంస్థలు విద్యార్థుల నుండి కోరుకుంటున్నాయో అటువంటి నైపుణ్యాలను తమ కళాశాల అందజేస్తుందన్నారు. టిసిఎస్ సంస్థచే పల్నాడు జిల్లాలోనే మొట్టమొదటిసారిగా వాగ్ధేవి డిగ్రీ కళాశాల గుర్తింపు పొందిందన్నారు. ట్రైనర్ అజిత్‌కుమార్ కేరళ రాష్ట్రం నుండి వచ్చి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు.




# టిడ్కో లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పోరాటం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. టిడ్కో ఇళ్ళను నాయకులు కొల్లి బ్రహ్మయ్య, అల్లంశెట్టి మోహన్‌రావు, కడియం కోటి సుబ్బారావు, రమేష్ తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు టిడిపి హయాంలో నిర్మించిన గృహాలను సైతం లబ్దిదారులకు అందించడంలో అన్యాయం చేస్తున్నారన్నారు. తమ హయాంలో 1504 గృహాలను నిర్మించామన్నారు. తామే మౌలిక సదుపాయాలు కూడా కల్పించామన్నారు. లబ్దిదారులు రూ.50 వేలు చెల్లించారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత లబ్దిదారుల పేర్లు మార్చి 400 మంది వైకాపా కార్యకర్తలకు అక్రమంగా ఇళ్ళను కట్టబెట్టారని తెలిపారు. అయితే టిడ్కో గృహాల లబ్దిదారులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు అందేలా న్యాయ పోరాటం చేస్తామన్నారు. నాలుగేళ్ళ పాలనలో ఎన్ని ఇళ్ళు నిర్మించారో అధికారపార్టీ నాయకులు జవాబు చెప్పాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, కొల్లి బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# రాజకీయం అంటే వ్యాపారం కాదు

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : రాజకీయం అంటే వ్యాపారం కాదని సేవ మాత్రమేనని అయితే అధికారపార్టీ నాయకులకు మాత్రం వ్యాపారంగా పాలన చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బరంపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులు రాజకీయాన్ని లాభాలు అర్జించే వ్యాపారంగా మాత్రమే చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని 40 ఏళ్ళలో దోపిడి చేసిన విధంగా నాలుగేళ్ళలోనే ఆ కార్యక్రమానికి వైకాపా శ్రీకారం చుట్టిందన్నారు. అవినీతి, దౌర్జన్యాలకు అడ్డాగా అధికారపార్టీ కార్యాలయం మారిందన్నారు. అడ్డగోలుగా వారు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓట్లు వేసి తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గఫార్, కిషోర్, ప్రసాద్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# శారదాంబ జ్యూయలర్స్ డైమండ్ ఎగ్జిబిషన్

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : శారదాంబ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైమండ్ నగల ఎగ్జిబిషన్‌కు మహిళల నుండి మంచి ఆదరణ లభించింది. వివరాలను జ్యూయలర్స్ అధినేత, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా శనివారం తెలియజేశారు. కిస్నా బ్రాండ్, శారదాంబ జ్యూయలర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డైమండ్ నగల ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు. వేలాది రకాల మోడల్స్ ప్రదర్శనలో ఉంచామన్నారు. హారాలు, చెవిదిద్దులు, హ్యాంగింగ్స్, లాకెట్స్, చైన్స్, వడ్రాణాలు ప్రధాన ఆకర్షణగా ఉన్నాయన్నారు. రూ.5వేల నుండి రూ.30 లక్షల వరకు డైమండ్స్ నగలు అందుబాటులో ఉంచామన్నారు. నగల ప్రదర్శనలో 90 శాతం బై బ్యాక్ గ్యారంటీతో పాటు 95 శాతం ఎక్స్ఛేంజ్ చేసుకునే పద్ధతిలో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఎప్పుడైనా ఎక్కడైనా కిస్నా బ్రాండ్ షోరూమ్‌లో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. దేశ వ్యాప్తంగా 3500 షోరూమ్‌లు ఉన్నాయని, బంగారు, నగల వ్యాపారంలో శారదాంబ జ్యూయలర్స్ అందిస్తున్న అద్భుతమైన అవకాశమని నాగసరపు సుబ్బరాయగుప్తా తెలియజేశారు.

# పేకాటరాయుళ్ళు అరెస్ట్

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : పేకాటరాయుళ్ళను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వివరాలను పోలీసులు తెలియజేశారు. మద్దుకూరి బ్రహ్మయ్య, రామినేని నాగేశ్వరరావు తదితరులు పేకాట ఆడుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. చట్ట విరుద్ధంగా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట రాయుళ్ల నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఈ సందర్భంగా ఎస్.ఐ. వెంకటేశ్వరరావు తెలియజేశారు. కాగా ఈ అంశం రాజకీయపరమైన విమర్శలకు దారి తీసింది. పట్టుబడినవారు తెలుగుదేశంపార్టీకి చెందినవారు కావడంతో అధికారపార్టీ నాయకులు విమర్శలు గుప్పించారు. టిడిపి నాయకులు పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు.

# రొంపిచర్లలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

రొంపిచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : రొంపిచర్లలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సంతగుడిపాడు గ్రామ శివారులో మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలియజేశారు. గ్రామ శివారులోని మురళీకృష్ణ వే్‌బ్రిడ్జి ఎదురుగా అద్దంకి - నార్కెట్‌పల్లి హైవేపై మృతదేహాన్ని గుర్తించారు. సదరు గుర్తు తెలియని మహిళకు 35-40 సంవత్సరాల వయస్సు ఉంటుందని రొంపిచర్ల పోలీసులు తెలియజేశారు.

# బిజెపి హటావో...దేశ్‌కి బచావో : సిపిఐ

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : బిజెపి హటావో దేశ్‌కి బచావో అనే కార్యక్రమాన్ని ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు వామపక్షాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు మారుతీవరప్రసాద్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో మారుతీవరప్రసాద్‌తో పాటు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైదన వెంకట్, ఎస్.దేవి తదితరులు మాట్లాడారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రజా వ్యతిరేకంగా రాష్ట్రాలకు రావాల్సిన నిధులను అడ్డగిస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులకు నిధులు ఇవ్వడం లేదన్నారు. భారీ ఉక్కు పరిశ్రమను పెట్టుబడిదారులకు అప్పగిస్తుందన్నారు. దేశంలోని పోర్టులు, ముగ్గు గనులు, ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం అన్యాయమన్నారు. అధికారంలోకి రాగానే 2 కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి ఎకౌంట్‌లో రూ.15 లక్షలు డబ్బులు, నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయన్నారు. అధిక పన్నులు, అధిక ఛార్జీలతో ప్రజలను వేధిస్తున్నారన్నారు. వామపక్షాలు నిర్వహించే ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కోరారు.

# 'ఈశ్వర్'లో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు

నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాల్గవ సంవత్సరం బిటెక్ చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ఛైర్మన్ షేక్.మీరావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు నేర్చుకున్న క్రమశిక్షణ జీవితంలో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో నేర్చుకున్న నైపుణ్యాలు వారు ఉద్యోగాలలో రాణించేందుకు సహాయంగా ఉంటాయన్నారు. మంచి నడవడిక ఉన్నతమైన భవిష్యత్తుకు పునాది అని తెలిపారు. బాధ్యత కలిగిన పౌరులుగా కళాశాల విద్యార్థులు ఉండాలని ఛైర్మన్ మీరావలితో పాటు కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్‌లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించారు. హెట్రో సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 18 మంది విద్యార్థులు ఉద్యోగాలను




సాధించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. శనివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.2.7 లక్షలు వేతనం లభిస్తుందన్నారు. డిగ్రీ పూర్తి కాగానే వారు ఉద్యోగాలలో జాయిన్ కావాల్సి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెట్రో సంస్థ ప్రతినిధి విజయ్, టిపిఓ బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు : గోపిరెడ్డి


నరసరావుపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 31వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారికి ఏవైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుతున్న



లబ్దిదారుల ఇళ్ళకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోతో కూడిన స్టిక్కర్‌ను అంటించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. జగనన్న నువ్వే మా నమ్మకం అనే కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. ప్రజలకు చేసిన మంచిని, సంక్షేమాన్ని వారి దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. ప్రతి గడపకు వెళ్ళి గడిచిన నాలుగేళ్ళ కాలంలో ప్రభుత్వం నుండి పొందిన మేలును వివరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పాలన ఏ విధమైన సంక్షేమాన్ని అందించింది, టిడిపి హయాంలో ప్రజలకు ఎందుకు మంచి జరగలేదు అనే విషయాలు స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. ప్రజల అనుమతితోనే ప్రతి ఇంటికి స్టిక్కర్‌ను ఇవ్వడంతో పాటు వారి ఫోన్ నుండి మిస్‌డ్‌కాల్ ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు పూర్తిగా ప్రభుత్వంపై విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డే మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. యువగళం పేరుతో తెలుగుదేశం చేస్తున్న హడావుడి మీడియాకు మాత్రమే పరిమితమన్నారు. ప్రజలకు టిడిపి చేసిన మోసాన్ని వారు మర్చిపోలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# సిఎంకు ధన్యవాదాలు తెలిపిన కాపుసంఘం నేతలు

చిలకలూరిపేట,ఏప్రిల్8,ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో కాపు సోదరులకోసం సామాజిక భవనాన్ని నిర్మించటానికి నిధులు మంజూరు చేయాలని లింగంగుంట్ల గ్రామంలో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రారంబించటానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని కోరారు. మంత్రి కోరిక మేరకు ముఖ్యమంత్రి కాపు సామాజిక భవనానికి అవసరమైన నిధులను మంజూరుచేస్తున్నట్లు సభలో ప్రకటించారు. కాగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో కాపు సంఘనాయకులు పాల్గొని ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి, వైసిపి యువనాయకుడు విడదల గోపికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైసిపి నాయకులు తోట నాగలక్ష్మి, తోట బ్రహ్మస్వాములు, మండలనేని సుబ్బారావు, పొన్నం చంద్రశేఖర్, విడదల కమలేంద్ర, మల్లెల రాము, గోవిందు విష్ణు, బండ్ల శ్రీనివాసరావు, వి రాఘవ, యు నరసింహరావు, ఎం సురేష్‌బాబు, ఉసా రమేష్, కొండలు, శివనాగేశ్వరరావు, రాంబాబు, సురేంద్ర, సునీత, సుధాకర్, చంద్ర, పోతురాజు, హరీష్, రామిశెట్టి శివ, రాజా, నాగభూషణం, బలరాం, నరసింహరావు, ఎల్ఐసి ప్రసాద్ తదితరులు పాల్గొని ధన్యవాదాలు తెలిపారు.



# అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలు విడుదల

చిలకలూరిపేట, ఏప్రిల్8, ప్రభాతవార్త: అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజాపోరాటాలను ఉధృతం చేయవలసిన అవసరం ఉందని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో



ఈనెల 13వతేదీన తుమ్మలపాలెంలోని అమర్‌నగర్‌లో నిర్వహించే అమరవీరుల స్మారకసభ కరప త్రాలను పార్టీ నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పోరాట కాలంలో నిజాం వ్యతిరేక పోరాటానికి వెన్నుదన్నుగా సాగిన మనప్రాంత వీరత్వానికి ప్రతీకలైన ఆరుగురి యోధులను తుమ్మలపాలెం సమీపంలో కాల్చి చంపారని తెలిపారు. వారితోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ ప్రాంతాలలో అప్పటి ప్రభుత్వ క్రూరత్వానికి గురై చనిపోయిన మొత్తం 17మంది వీరుల స్మృతి బాగంగా తుమ ్మలపాలెంలో స్మృతి చిహ్నాలు ఎరా ్పటు చేసుకున్నామన్నారు. ఆ తరువాత కాలంలో శ్రీకాకుళం గిరిజన ఉద్యమానికి బాసటగా నిలిచిన జిల్లాకు చెందిన 10మంది అమరవీరుల జ్ఞాపకార్థం మరో స్థూపం నిర్మించడం జరిగిందన్నారు. 1997లో ఈ కట్టడాలను పునర్‌నిర్మించి అన్ని కమ్యూనిస్ట్ పార్టీలు ఐక్యంగా ఇక ్కడ స్మారక సభలను జరుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో 13వతేదీన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ మారుతివరప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, సిపిఐఎంఎల్ నాయకులు కిషోర్‌బాబు, న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకులు ఎం లక్ష్మి, తుమ్మలపాలెం అమరవీరుల స్మారక ట్రస్ట్ కన్వీనర్ న్యాయవాది చెరుకూరి సత్యనారాయణ పాల్గొంటారని ఆమె తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, పేలూరి రామారావు, ఆరాధ్యుల రామకృష్ణ, నాయుడు శివ, టి వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్‌లు పాల్గొని ప్రసంగించారు.

# దాచేపల్లిలో 'ఇదేం ఖర్మ మన గురజాలకి-ఇదేం ఖర్మ మన దాచేపల్లికి'



దాచేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో వైసిపి వాళ్ళు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలకు వైసిపి వారు చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను తెలియజెప్పి ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలిచి వెన్ను తట్టి మేమున్నాం అంటూ గట్టి భరోసా ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన" ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి "కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి దాచేపల్లి టౌన్ 10వ వార్డులో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 10వ వార్డులో ఇంటింటికి వెళ్ళివారి సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని ప్రస్తుత వైసిపి పనితీరును వైఫల్యాలను ప్రజలకు వివరించి వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణచెయ్యడం జరిగింది. అనంతరం ఈనెల 13 తేదిన స్దానిక రంగనాయక స్వామివారి దేవస్తానంలో ఉచిత మెడికల్ క్యాపు పోస్టార్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో 10వ వార్డులోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రాష్ట్ర, జిల్లా ,నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ టౌన్ స్దాయిలో వివిధ హోదాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గోన్నారు.

# టెన్త్‌పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



దాచేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: దాచేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పదవ తరగతి పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులకు శనివారం చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు, పల్నాడు హస్పటల్ అధినేత డా .చింతలపూడి అశోక్ కుమార్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు రాసి అలసి పోయిన వారికి కొంత ఉపశమనం కోసం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు, వ్యక్తిగత భీమా ఈనెలతో అయిపోతుందని కావున జర్నలిస్టులందరూ భీమా, హెల్త్‌కార్డులు రెన్యువల్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో కూరాకుల దిలీప్‌కుమార్, కొప్పల

# యూటిఎఫ్ పుస్తకానికి దాతల సహకారం అభినందనీయం




దాచేపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం దాచేపల్లి మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలతో కూడిన పాకెట్ బుక్స్ యూటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రచురణ చేయించడం జరుగుతుంది. ప్రస్తుత సంవత్సరం యూటిఎఫ్ పుస్తకం ప్రచురణకు సహకరించిన కృష్ణా హస్పిటల్ డాక్టర్ కృష్ణప్రసాద్, మహాత్మ ఖాదీ స్టోర్స్ కరాలపాటి జానీ, చిప్స్ అండ్ పల్వరైజేషన్ అధ్యక్షులు గద్దల వేదమణిలకు యూటిఎఫ్ మండల శాఖ హృదయపూర్వ అభినందనలు తెలిపారు. నారాయణపురంలోని మహాత్మా ఖాదీ స్టోర్స్ వద్ద యూటిఎఫ్ బుక్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో యూటిఎఫ్ నేతలు వి.నాగేశ్వరరావు, పి.సత్యానందం, యు.వెంకట్రావ్, టి.ఆనంద్‌కుమార్, కరాలపాటి జానీ తదితరులున్నారు.

# చర్చకు సిద్ధమంటున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

## 144 సెక్షన్ అమల్లో ఉంచిన పోలీసులు

అమరావతి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : అమరావతిలో 144 సెక్షన్ అమల్లో ఉందని సి.ఐ. వీరాస్వామి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, సిట్టింగ్ ఎమ్మెల్యే నంబూరు శంకరరావుల మధ్య



నెలకొన్న అభివృద్ధి పై చర్చ ఆదివారం అమరావతి లింగేశ్వరస్వామి సాక్షిగా జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు 144 సెక్షన్ అమల్లో ఉంచారు. ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి, అణువణువు పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధిపై చర్చకు నేను సిద్ధం నేను సిద్ధం అంటూ ఇరువురు తలపడే అవకాశం ఉన్నందున ముందస్తు హెచ్చరికగా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎవరూ రెచ్చగొట్టే విధంగా వీధుల్లో సంచరించరాదన్నారు. పార్టీల గొడవలు లేకుండా ఇళ్ళల్లోంచి ఎవరూ బయటకు రావద్దని పోలీసులు హెచ్చరించారు.

# రాష్ట్రాభివృద్ధిపై కేంద్రానికి శ్రద్ధ లేదు: డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధిపై బీజేపీకి ఎటువంటి శ్రద్ధ లేదని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ




కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు, వెనుకబడిన జిల్లాలకు నిధులు, రెవెన్యూ లోటు భర్తీ వంటివి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. రాష్ట్ర ఓటర్లు రానున్న ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మినహా ఏ పార్టీకి ఓటు వేసినా బీజేపీకి ఓటు వేసినట్లేనన్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధిలో మార్పు ఉండదన్నారు. ఆయన వెంట చిమటా వెంకటేశ్వర్లు, జీవీ సత్యనారాయణ, ఆదాము తదితరులు ఉన్నారు.

# 24వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



సత్తెనపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ప్రజల అభిప్రాయం నేరుగా తెలుసుకొనేందుకు వైఎస్సార్‌సీపీ ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం 24వ వార్డులో కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలపై ఆరా తీసి, ప్రజా మద్దతు పుస్తకములోని ప్రశ్నలను ఇంటిలోని సభ్యులను అడిగి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. పారదర్శక సంక్షేమ లబ్ది పొందిన కుటుంబాల వారు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి అండగా ఉన్న, అనుకూలంగా ఉన్న కుటుంబాలలో సెల్‌ఫోన్‌కు, గోడకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను మంత్రి స్వయంగా అంటిస్తున్నారు. రానున్న 14 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించే విధానాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లకు ప్రత్యక్షంగా వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ పట్టణ ఇన్‌చార్జి కొణతం స్వాతి, వల్లెం నరసింహారావు, తాళ్ళూరి మోహన్, తుమ్మల వెంకటేశ్వర్లు, సహారా మౌలాలి, అవ్వారు శ్రీనివాసరావు, సెగ్గెం వెంకటేశ్వరరావు, గాత్రం కోటేశ్వరరావు, తల్లం సతీష్, నవీన్, సాయి మహేష్, జగన్‌మోహన్‌రావు, నరసింహారావు, కిషోర్, పాపారావు, గురునాథం, సాంబశివరావు, కొత్త రామకృష్ణ, సీతారామయ్య, రెహమాన్, శారదా, రాజేష్, రవి, ప్రసాద్, శంకర్, ప్రభాకర్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొరబండి ప్రియాంక కు జై భీమ్ భారత్ పార్టీ నివాళులు

సత్తెనపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : పట్టణంలో పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసి మూడు దశాబ్దాలుగా ఎంతో మంది చిన్నారులకు సేవలందిస్తున్న కొరబండి ప్రియాంక అనారోగ్యంతో



అకాల మృతిచెందటం విచారకరమని జై భీమ్ భారత్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ కన్వీనర్, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో ఆమె భౌతికకాయాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె తండ్రి కొరబండి కిషోర్ పరివర్తన మానసిక ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసి ఎంతో మంది చిన్నారులకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రియాంక చదువుకుంటూనే తండ్రి బాటలో ఆశ్రమంలోని చిన్నారులకు సేవ చేస్తూ బిఫార్మసీ పూర్తి చేసిందన్నారు. ఆమె మృతి ఆశ్రమ చిన్నారులకు తీరని లోటన్నారు. అనంతరం ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఆశీర్వాదం, దావులూరి కోటేశ్వరరావు, కూచిపూడి జాన్‌బాబు, జూపల్లి పాల్, జడ ప్రసాద్, రమా, డేవిడ్, మాతంగి సుధాకరరావు, మాలపాటి దేవరాజ్, జడ కమల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# పేదలు, వృద్ధులకు భోజనం పంపిణీ



సత్తెనపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు శిఖాకొలను అనీల్‌కుమార్ శనివారం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గీతామందిర్ వద్ద జరిగిన కార్యక్రమంలో 40 మంది నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాత శిఖాకొలను అనీల్‌కుమార్, ధర్మపత్ని లక్ష్మిప్రసన్నలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



పెదకూరపాడు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాటూరి హాస్పటల్ సహకారంతో పెదకూరపాడు కాకతీయ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా శిబిరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిపి, షుగర్, గ్యాస్ట్రో, కిడ్నీ, కంటి, గొంతు, చెవి, ఎముకలు, కీళ్ళు, చర్మవ్యాధులు, శ్వాస కోస, గుండె వ్యాధులకు ఈసీజీ పరీక్షలు చేసి అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో అర్తిమళ్ల రమేష్, షేక్.ముంతాజ్, గల్లా బాబూరావు, కొండవీటి ప్రసాద్, కుంచనపల్లి కిరణ్, కృష్ణారావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ముంతాజ్ 'సెల్ఫీ చాలెంజ్ '

పెదకూరపాడు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ సెల్ఫీ చాలెంజ్ చేశారు. కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో పెదకూరపాడు గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బిసి కాలనీ, ముస్లిం కాలనీ, ఓసి కాలనీలలో దాదాపు రూ.6 కోట్ల నిధులతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాల కాలంలో పెదకూరపాడు గ్రామంలో ఎక్కడైనా సరే రూ.10 లక్షలతో ఒక సిమెంట్ రోడ్డు అయినా వేశారా అని ముంతాజ్ నిలదీశారు.



# కార్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

పెదకూరపాడు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : సత్తెనపల్లి, పెదకూరపాడు మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల యువకులకు అభయ ఫౌండేషన్, హైదరాబాద్ సహకారంతో జనచైతన్య సమితి పెదకూరపాడు వారి ఆధ్వర్యంలో ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు దాసరి విజయ్ బెన్నిబాబు, వెలితోటి అనీల్‌కుమార్‌లు తెలియజేశారు. సత్తెనపల్లిలోని శ్రీ



భవాని కారు డ్రైవింగ్ స్కూల్ నందు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 20 రోజులు డ్రైవింగ్, 10 రోజులు థియరీ శిక్షణా తరగతులు కలిపి 30 రోజుల పాటు జరుగుతాయన్నారు. కారు డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చిన తర్వాత ఎల్‌ఎల్‌ఆర్, లైసెన్స్ సర్టిఫికెట్స్ అందిస్తారని వివరించారు. ఆసక్తి కలిగిన 19 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువకులు అర్హులన్నారు. ఇంటర్మీడియట్‌లోపు విద్యార్హత ఉండాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, మార్క్ లిస్ట్, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో సత్తెనపల్లిలోని డ్రైవింగ్ స్కూల్లో దరఖాస్తుతో పాటు డాక్యుమెంట్లను జతపరిచి ఇవ్వాలని తెలిపారు.

# జలాల్‌పురంలో 'గడపగడపకు మన ప్రభుత్వం '



పెదకూరపాడు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : మండలంలోని జలాలపురం గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని గడపగడపకు తిరిగి ప్రజా సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గడపలో విశేష స్పందన లభించిందని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులే నేడు గడపగడపకు మేము వస్తుంటే ఎంతో ఘన స్వాగతం లభిస్తుందని శంకరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ఎంపిపి మీరయ్య, ఈదా సాంబిరెడిడ , భయంకర సుభాని, పాటిబండ్ల చిన్న, కంచర్ల అచ్యుతరావు, జలాలపురం సర్పంచ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు

వినుకొండ, ఏప్రిల్8, ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టిసి బస్టాండ్ సెంటర్, శివయ్యసూ ్థపం సెంటర్‌ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఫౌండేషన్



వ్యవస్థాపకులు, జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వేసవి కాలం దృష్ట్యా పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఏడాది పట్టణంలో ప్రధాన కూడళ్ళ వద్ద మంచినీటి చలివేంద్ర కే ంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణారావు, నాయకులు పి.వి సురేష్‌బాబు, పత్తి పూర్ణ, పెమ్మసాని నాగేశ్వరరావు, దాసయ్య, కోటేశ్వరరావు, నారాయణ, శ్రీనివాసరావు, షమీమ్, తెలుగు యువత జానీ, గోవిందరాజులు, కరిముల్లా, ఫరీద్, రియల్ ఎస్టేట్ జానీ, ఫరూగ్, వీరగంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూజెండ్ల మండలంలో మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం

నూజెండ్ల, ఏప్రిల్8, ప్రభాతవార్త: మండలంలోని ఉప్పలపాడు, ముప్పరాజువారి పాలెం, పుచ్చ నూతల, జంగాలపల్లి, త్రిపురాపురం తదితర గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ మా నమ్మకం కార్యక్రమాని ్న మండల వైకాపా నాయకులు గృహసారధులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి



నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలను ఇంటిలోని సమస్యలను అడిగి ప్రజల అభిప్రాయాలు సేకరించారు. మద్దతు తెలిపి సంతృప్తి వ్యక్తం చేసిన కుటుంబాల ఇళ్ళకు మా నమ ్మకం నీవే జగనన్న స్టిక్కర్లు అంటించారు. మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, మాజీ ఛైర్మన్ బాలిరెడ్డి, నూజెండ్ల జెడ్పిటిసి జడ్డా రామయ్య, గుర్రప్పనాయుడుపాలెం సొసైటీ ఛైర్మన్ పారా వెంకటేశ్వర్లు, త్రిపురాపురం ప్రెసిడెంట్ గొట్టం బ్రహ్మారెడ్డి, జంగాలపల్లి డీలర్ చప్పిడి ఏడుకొండలు, సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, సర్పంచ్‌లు కంచర్ల బాబు, మండలంలోని సీనియర్ నేతలు తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి భాజపాలో చేరిక శుభపరిణామం



వినుకొండ, ఏప్రిల్8, ప్రభాతవార్త: ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం శుభ పరిణామం అని రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఆయన సేవలు ఎంతో దోహదపడతాయని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ లెనిన్, జిల్లా ఉద్యమ కమిటీ సభ్యులు మేడం రమేష్‌లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కిరణ్‌కుమార్‌రెడి చేరికను స్వాగతిస్తూ బీజేపీ నాయకులు ఎండ్లూరి వీరయ్య, పేరయ్య, రాజు, జాన్ తదితరులు అభినందనలు తెలిపారు.



# వృద్ధురాలు ఆత్మహత్య

మాచర్ల క్రైం, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః ఉరివేసుకొని వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల పట్టణంలో శనివారం జరిగింది. పట్టణంలో రైల్వే గేటు ప్రాంతానికి చెందిన గద్దం రత్తాలు (80) తన పెద్దకుమారుడు మాలకొండయ్యతో కలిసి జీవిస్తోంది. ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో కిటికీకి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకొని పరిశీలించారు. మృతురాలి రెండో కుమారుడు మల్లికార్జునరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# కోలాహలంగా ఎడ్ల బండలాగుడు ప్రదర్శన

## వేలాదిగా తరలివస్తున్న రైతులు, పశుపోషకాలు

మాచర్ల, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని గుంటూరు రోడ్డులో గల శ్రీమహాలక్ష్మి కోల్డ్ స్టోరేజీలో నిర్వహిస్తున్న ఎడ్ల పోటీలు వేడుకలా జరుగుతున్నాయి. వైసీపీ రైతు విభాగం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి




రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వేలాదిగా వస్తున్న పశుపోషకులు, రైతులకు ఎటువంటి



ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘనలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. సభావేదిక, పోటీల ప్రాంగణంలో విద్యుత్ లైట్లు పున్నటి నాటి చంద్రుడిలా మిరుమిట్లు గొల్పుతున్నాయి. పోటీల ప్రాంగణం నుంచి లైవ్ కామెంట్రీ పట్టణమంతా వినిపించేలా మైకు సిస్టమ్ ఏర్పాటు చేశారు. సాయంత్రమైందంటే ఈ పోటీలను వీక్షించేందుకు ప్రజలు తరలివస్తున్నారు.

**ముఖ్య అతిథిగా ఏసురత్నం**

పోటీల ప్రారంభ రోజైన శుక్రవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ విచ్చేసి ఎమ్మెల్యే పీఆర్కే, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యాన అట్టహాసంగా పోటీలను ప్రారంభించారు. కాగా రెండో రోజైన శనివారం ఎమ్మెల్సీ



చంద్రగిరి ఏసురత్నం విచ్చేసి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ పల్నాట ఎడ్ల పందాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. పిన్నెల్లి సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలకు వేలాది మంది తరలిరావడం ఎంతో ఉత్సాహాన్నిస్తుందన్నారు. ఇక్కడి ఏర్పాట్లను చూస్తుంటే తన మనసు ఎంతో ఉప్పొంగిపోతుందన్నారు. పల్నాట రైతాంగానికి పిన్నెల్లి సోదరులు దొరకడం ఒక వరమంటూ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏసురత్నంను దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కాగా వడ్డెర సంఘీయులు కూడా ఏసురత్నంను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, నల్ల వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, శ్రీనివాసశర్మ, బత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 6153, మృతి 9 మంది

### దేశంలో మొత్తం బాధితులు 4,47,51,259

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 6153 కేసులు నమోదయ్యాయి. మృతి 9 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,51,259 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,89,111 మంది కోలుకోగా 31,194 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,954కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,48,599కి చేరగా,79,95,655 మంది వరకు కోలుకున్నారు.1,48,457మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,46,302కి చేరింది.అందులో 67,64,047మంది కోలుకున్నారు.71,646మందిమరణించారు. కర్ణాటకలో పాజిటివ్ కేసులసంఖ్య40,79,258కిచేరింది.అందులో 40,37,332 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు. తమిళ నాడులో బాధితుల సంఖ్య35,98,320కి చేరగా అందులో 35, 58, 740 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.



## బిజెపిలో చేరిన రాజగోపాలచారి మునిమనవడు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలచారి మునిమనవడు, కాంగ్రెస్ మాజీనేత సిఆర్ కేశవన్ శనివారం బిజెపిలో చేరారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో తనకు చోటుకల్పించినందుకు బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కేశవన్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తనను పార్టీలోకి తీసుకోవడం ద్వారా సి.రాజగోపాలచారితో సహా దేశ నిర్మాణంలో పాలుపంచుకున్న మహనీయులపట్ల బిజెపికి ఉన్న గౌరవానికి నిదర్శనమని కేశవన్ అన్నారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాలు, అవినీతిరహిత పాలన కోసం చేస్తున్న కృషి తనను ఆకర్షించాయని ఆయన తెలిపారు. బిజెపిలో చేరడానికి ముందు కేశవన్..కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన రాజీనామాకు కారణాలను అందులో వివరించారు. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేయడానికి తనను ప్రోత్సహించిన విలువలు ప్రస్తుతం ఏమాత్రం కనిపించడం లేదన్నారు. పార్టీలో ఇప్పటివరకు వివిధ పదవులు ఇచ్చినందుకు సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లేఖలో పేర్కొన్నారు.తానిపుడు తన నూతన పంథాను నిర్మించుకోవాల్సి ఉన్నదన్నారు.

## 68.49 కోట్లకు పెరిగినకేసులు

### 68.37 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అటు ఇన్‌ఫ్లుయేంజా కేసులతోపాటు ఇపుడు వైరస్ ఉపవేరియంట్లు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో 68.49కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,706మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 65.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.81కోట్ల మందికికరోనాసోకివారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6428 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.56 కోట్లకుపైగాకరోనా కేసులు రాగా 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,510 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20లక్షలకుపైగానమోదుకాగా మరో 1.41 కోట్లకు పైగా ఇప్పటికీ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో10,171 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,29,548 మందిపరిస్థితి విషమంగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,707 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లుతేలింది.19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,792 మందిచనిపోయారు.రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,50,277మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

## నలుగురు జూదరులు అరెస్టు

మేడికొండూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మండల పరిధిలోని పేకాట స్థావరాలపై మేడికొండూరు పోలీసులు శనివారం మెరుపు దాడులు నిర్వహించి నలుగురు పేకాట రాయుళ్ళను అదుపులోనికి తీసుకున్నారు.పేరేచర్ల ఎల్ఎన్ఎస్ కాలనీలో రహస్యంగా ఒక ఇంటిలో పేకాట ఆడుతున్నారని సీఐ వాసుకు వచ్చిన సమాచారం మేరకు కానిస్టేబుల్ డేవిడ్,నజీర్లతో కలసి పేకాట శిబిరంపై దాడులు నిర్వహించగా మొత్తం నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు.వారి వద్దనుండి రూ.7210లు సీజ్ చేసి సదరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని కేసు నమోదుచేసినట్లు సీఐ వాసు తెలిపారు.

## పవిత్ర శుక్రవారం గుడ్ ఫ్రైడే

పెదనందిపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : పరిశుద్ధ శిలువయాత్రను గురుశ్రీ మట్టుకొయ్య రాజు,గురుశ్రీ అల్లం సాగర్,మనోజ్ కుమార్ గుడ్‌ఫ్రైడే కార్యక్రమం పెదనందిపాడు మండల పరిధిలోని రావిపాడు గ్రామం నుండి అబ్బినేనిగుంటపాలెం విచారణ వరకు విశ్వాసులతో కలసి క్రీస్తుప్రభువుని ధ్యానిస్తూ ఆరక్షణ అనుభూతి పొందుచూ..సన్మార్గ జీవనాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం శిలువ నెక్కి క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజు కానీ మనం ఇంకా పాపులమై ఉన్నప్పుడే క్రీస్తు మనకోసం చనిపోయాడు. శిలువను మోయుచున్న పల్లపాటి యలమంద సైనికులు,బటులు యాకోబు,ఇస్సాకు, బాలస్వామి, వినోద్, కృష్ణమనోహర్,విశ్వాసులు పాల్గొన్నారు.

# అదానీ అంశంలో ప్రతిపక్షాలతో విభేదించిన శరద్‌పవార్

### జెపిసి డిమాండ్ అర్థరహితమన్న ఎన్‌సిపి నేత

### అదానీ, అంబానీ సంస్థలు దేశానికి చేసిన సేవల్ని కూడా గుర్తించాలని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** అదానీ అంశంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌తో తాను విభేదిస్తున్నానని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో సంఖ్యాబలం ప్రాతిపదికన జెపిసి ఛైర్మన్‌గా నియమితులయ్యేది అధికార బిజెపి సభ్యుడే అయినందున దర్యాప్తునకు అర్థమే ఉండదని పవార్ అన్నారు. ఆరోపణలు వచ్చింది అధికార పార్టీపైనే అని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటైనందున జెపిసి అవసరం లేదని పవార్ స్పష్టం చేశారు. మరో వైపు అదానీ గ్రూప్‌ను సమర్థించే వ్యాఖ్యలు కూడా పవార్ నుంచి రావడంతో ప్రతిపక్షాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. అదానీ, అంబానీ అంటూ రాహుల్‌గాంధీ విమర్శించే తీరు సరైంది కాదని పవార్ అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన కొత్తలో టాటా,బిర్లా అంటూ విమర్శించేవారిని చూశానని, కానీ తర్వాత ఆ సంస్థల వల్ల దేశానికి అందిన సేవలు చూసి ఆశ్చర్యపోయానని పవార్ అన్నారు. ఇప్పుడు ఆ సంస్థల స్థానంలో అంబానీ, అదానీ సంస్థలపై విమర్శలు సాగుతున్నట్లుగా అనిపిస్తోందని పవార్ అన్నారు. ఇప్పుడు ఈ రెండు సంస్థలు దేశ మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని పవార్ అన్నారు. పెట్రో రసాయనాల విషయంలో అంబానీ కంపెనీలు, విద్యుత్ ఉత్పత్తి విషయంలో అదానీ కంపెనీలు కృషి చేశాయని పవార్ అన్నారు.

ఎన్‌డిటివికి పవార్ ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన పలు వ్యాఖ్యలు ఇప్పుడు ప్రతిపక్షాల మధ్య సుదీర్ఘ చర్చకు దారితీసే అవకాశాలున్నాయి. ఎన్‌డిటివి యాజమాన్యం ప్రస్తుతం అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిందన్నది తెలిసిందే. ఇటీవలి పార్లమెంట్ సమావేశాల్లో మిగతా ప్రతిపక్షాలతోపాటు తమ ఎన్‌సిపి కూడా జెపిసి డిమాండ్‌కు పట్టుబట్టిన విషయం వాస్తవమేనని పవార్ అంగీకరించారు. ఇప్పుడు తన వైఖరి మారిందని పవార్ చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు అధికార పార్టీపై పోరాడేందుకు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు లాంటివి అనేక అంశాలున్నాయని పవార్ పేర్కొన్నారు. అదానీ గ్రూప్ కంపెనీలు 2014 తర్వాత మోడీ అధికారం చేపట్టిన తర్వాత స్టాక్ మార్కెట్లో అనూహ్యంగా తమ షేర్ విలువల్ని పెంచుకున్నాయని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైన తర్వాత జరిగిన పరిణామాలు తెలిసిందే.

# ప్రధాని మోడీ, సిఎం స్టాలిన్ భాయీభాయీ!



**చెన్నై, ఏప్రిల్ 8:** తెలంగాణ పర్యటనలో పరోక్షంగా కెసిఆర్‌పైనా, పాలనపైనా విమర్శలుచేసిన ప్రధానిమోడీ చెన్నైలో మాత్రం అందుకు విరుద్ధంగా కనిపించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆయన్ను కలిసి చర్చలు జరిపారు. ప్రధాని మోడీతో కరచాలనం చేసి చెన్నై ఎయిర్‌పోర్టు టెర్మినల్‌లో ఉన్న ప్రదర్శనలను వీక్షిస్తూ కనిపించారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధాని పర్యటనకు హాజరుకాని విషయం తెలిసిందే. తెలంగాణ కార్యక్రమాల్లో ప్రధానిమోడీ రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టులను రాష్ట్రం అమలు చేయడంలేదని అడ్డుకుంటున్నదని నిప్పులు చెరిగారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌం దరరాజన్ ప్రధానితోపాటు పర్యటనలో పాల్గొన్నారు. రాష్ట్రనాయకత్వంపై ప్రధాని తీవ్రస్థాయిలో పరోక్ష విమర్శలుచేసారు. అదే తమిళనాడు పర్యటనలో భిన్నంగా కనిపించారు. తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్‌రవి ఇటీవలే రాజకీయ తుపానుకు తెరతీసారు. 2018నాటి యాంటి స్టెరిలైట్‌నిరసనలకు విదేశీ నిధులు అందాయని చెపుతున్నారు. ఇందుకుసంబంధించి డిఎంకె అప్పట్లోనే తీవ్రంగాప్రతిఘటించింది. కేంద్రంలో ఉన్న బిజెపి వల్ల రాష్ట్రాల సమాఖ్యతత్వానికి విఘాతం కలుగుతున్నదని డిఎంకె పదేపదే విమర్శలు కూడా చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్ష ఐక్యతకు కృషిచేసారు. ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కూటమికి మద్దతు కూడా పలికారు. ముఖ్యమంత్రి లేఖరాసిన వెంటనే కావేరి డెల్టారీజియన్‌లోని మూడు బొగ్గు బ్లాక్‌లను జాతీయస్థాయి వేలం ప్రక్రియనుంచి కేంద్రం తొలగించింది. ఇలాంటి వాతావరణంలో కూడా ప్రధాని మోడీ చెన్నై పర్యటనకు వచ్చారు. పిఎం పర్యటించిన ప్రతిచోటా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాల్గొనడమే కాకుండా చెన్నై ఎయిర్‌పోర్టు కొత్తటెర్మినల్ ప్రారంభోత్సవంలో కూడా కీలకంగా వ్యవహరించారు. చెన్నై ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్టాలిన్ స్వాగతం పలికారు. గవర్నర్ ఆర్ఎన్‌రవితోపాటు పౌరవిమానయానమంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతో కలిసి కొత్త టెర్మినల్‌చుట్టూ కొంతసేపు నడిచి పరిశీలనచేసారు. అలాగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రారంభోత్సవంలో కూడా ప్రధానివెంటనే ఎంకె స్టాలిన్ కనిపించారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ రాష్ట్ర విశిష్ట అతిథిగా రావడంతో ఆయనకు స్వాగతం పలకడం మన బాధ్యత అని డిఎంకె వర్గాలు చెపుతూ అందుకే సిఎం స్టాలిన్ అన్నింటా ఆయన వెన్నంటే ఉన్నారని సమర్థించింది.

# ఐపిఎల్ బుకీ అనిల్‌జై సింఘానిని అరెస్టు చేసిన ఇడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఐపిఎల్ బుకీ అనిల్‌జైసింఘానిని మనీలాండరింగ్‌కేసులో అరెస్టుచేసారు. బెట్టింగ్‌ర్యాకెట్‌కు సూత్రధారి అని అధికారులు శనివారం ప్రకటించారు. జైసింఘాని, ఆయన కుమార్తె అనిక్షలు ఇటీవలే ముంబయి పోలీసులు అరెస్టు చేసారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భారత్య అమృత ఫడ్నవిస్‌కు ప్రైవేటు సందేశాలు పంపించి ఆమెకు నగదు ఆఫర్‌చేసి జైసింఘానిని కేసునుంచి రక్షించాలని కోరిన అంశం తెలిసిందే. దీనితో అమృత ఫడ్నవిస్ ఇందుకు తిరస్కరించారు. ఇదేవిషయమై ఆమెపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. ఇపుడు అహ్మదాబాద్ ఇడి అధికారులు ముంబయికోర్టును ట్రాన్సిట్ వారంట్ దాఖలుచేసి ఆమె తండ్రి జైసింఘానియాను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అహ్మదాబాద్‌కోర్టు ఆతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీచేసింది. 2015 మనీలాండరింగ్‌కేసు ఒకటి ఆయనపై ఇప్పటికీ నమోదయింది. ఐపిఎల్ మ్యా చ్‌లపై బెట్టింగ్ ర్యాకెట్‌నిర్వహించినట్లు ఇడి అభియోగాలున్నాయి. మధ్యప్రదేశ్ పోలీసులు కూడా ఆయనపై కేసునమోదయి ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. తండ్రి కుమార్తెలిద్దరూ కూడా కుట్రలు చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. అమృత ఫడ్నవిస్‌తో స్నేహపూర్వక సంబంధాలు నెరపుతూ అనిక్ష తన తండ్రిపై ఉన్న క్రిమనల్ కేసులనుంచి రక్షించాలని ఆమె భర్త దేవేంద్ర ఫడ్నవిస్‌కు చెప్పిన రక్షణ కల్పిస్తే కోటి రూపాయలు ఇస్తామని కూడా ఆఫర్‌చేసినట్లు తేలింది.దక్షిణ ముంబయిలోని మలబార్ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఈమెపైనా తండ్రిపైనా కేసులునమోదుచేసారు. అనిక్షను గతనెల 17వ తేదీ అరెస్టుచేసారు. ఈనెల 27వ తేదీ బెయిల్‌మంజూరు అయింది. అనిల్‌జై సింఘానిని ముంబయి పోలీసులు గుజరాత్‌లో అరెస్టు చేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది.

# 10,11 తేదీల్లో అరుణాచల్‌లో పర్యటించనున్న అమిత్‌షా

### సరిహద్దు గ్రామాల అభివృద్ధికి పలు ప్రాజెక్టులకు శ్రీకారం




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 10,11 తేదీల్లో అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించనున్నారు. భారత, చైనా సరిహద్దులోని కిబితూ అనే గ్రామంలో వైబ్రాంట్ విలేజెస్ ప్రోగ్రామ్(వివిపి)ను అమిత్‌షా ప్రారంభిస్తారు. ప్రధాని మోడీ నేతృత్వంలో వివిపి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2022 నుంచి 2026 వరకు మూడేళ్లపాటు ఈ కార్యక్రమం కింద దేశ ఉత్తర సరిహద్దులోని 2967 గ్రామాల్ని సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేంద్రపాలితప్రాంతం లడఖ్‌లోని 19 జిల్లాల పరిధిలోని గ్రామాలను అందుకు ఎంచుకున్నారు. ఈ కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4800 కోట్లు కేటాయించింది. అందులో రూ.2500 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నారు.


ఈ పథకం అమలు ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్తాయని కేంద్రం చెబుతోంది. మౌలిక సదుపాయాల్ని మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఆ గ్రామాల నుంచి వలసల్ని అరికట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. ఆ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాల్ని 100 శాతంమేర అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తాగునీరు, విద్యుత్, మొబైల్, ఇంటర్‌నెట్, ఆరోగ్యకేంద్రాలులాంటి కనీస వసతుల్ని ఆ గ్రామాల్లో కల్పించ నున్నారు. అమిత్‌షా తన పర్యటనలో మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు.

## బోనీకపూర్ కారులో వెండి వస్తువులు స్వాధీనం

### కారుడ్రైవర్, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్ఐఆర్

**బెంగళూరు,ఏప్రిల్ 8:** కర్ణాటకలో బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కుచెందిన కారులో లభించిన వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల తరుణంలో ఈ వస్తువులను స్వాధీనంచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం తనిఖీలుపెంచింది. ఈ తనిఖీల్లోనే బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కు చెందిన కారులో వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలోని ధావణగేరే శివారులో హెబ్బళు టోల్‌సమీపంలో ఈసీ అధికారులు తనిఖీలుచేస్తుండగా బిఎండబ్ల్యుకారులో భారీగా వెండి వస్తువులను గుర్తించారు. ఐదు బాక్సుల్లో చెన్నైనుంచి ముంబయి తరలిస్తున్న ఈ వస్తువులకు సరైన పత్రాలుచూపించలేదుజ. దీనితో అధికారులు వాటిని స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 66 కిలోల వెండిగిన్నెలు, స్పూన్లు, ప్లేట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ 39 లక్షలరూపాయలుపైనే ఉంటుందని వెల్లడించారు. డ్రైవర్ సుల్తాన్‌ఖాన్, మరో వ్యక్తి హరిసింగ్‌పై పోలీసులు కేసునమోదుచేసారు. దర్యాప్తులో ఈకారు బాలివుడ్‌నిర్మాత బోనీకపూర్‌ది అని ఆయనకు చెందిన బేవ్యూ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థపై రిజిస్టరు అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ వస్తువులు బోనీ కపూర్‌కుటుంబానికి చెందినవేనని హరిసింగ్ వెల్లడించాడు. సరైన పత్రాలు లేకపోవడంవల్లనే సీజ్‌చేసామని అధికారులు తెలిపారు.





## జమ్ముశ్రీనగర్ హైవేపై కేంద్ర న్యాయశాఖ మంత్రికి తృటిలో తప్పిన ప్రమాదం

**శ్రీనగర్, ఏప్రిల్ 8:** కేంద్రన్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజుప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని ఆయన వాహనాన్ని ఒక ట్రక్కు ఢీకొన్నది. జమ్ముకాశ్మీర్‌లోని ఉద్ధంపూర్‌లో న్యాయసేవా శిబిరంలో పాల్గొనేందుకు వెళుతున్న కిరెన్‌రిజిజు ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు వచ్చి అకస్మాత్తుగా ఢీకొట్టింది.దీనితో వెంటనే అప్రమత్తం అయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే కారునుంచి కిరెన్‌రిజిజును కిందికి దించి వేరొక కారును ఏర్పాటుచేసారు. రాంబన్ ప్రాంతంలో జమ్ముశ్రీనగర్ హైవేపై ఈప్రమాదం జరిగింది.కేంద్రమంత్రి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, దెబ్బతిన్న కారును కాన్వాయ్‌నుంచి వేరుచేసినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ సిబ్బంది దెబ్బతిన్న వాహనంవద్దకు పరుగులు పెట్టి కారుడోర్లు ఓపెన్‌చేసి అందరినీ బయటకు రప్పించారు. భారీసంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది మొహరించి ఉండగా మంత్రి వాహనం నుంచి దిగి బయటికి వచ్చి ఊపిరిపీల్చుకున్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక కులం కేటాయింపుపై దుమారం

### బీహార్ సాంఘికసంక్షేమ కులగణనపై సర్వత్రా విమర్శలు


**పాట్నా, ఏప్రిల్ 8:** బీహార్‌లోచేపట్టిన సామాజిక కులగణన ఇపుడు వివాదాలమయం అవుతోంది. ఈకులగణనలో ట్రాన్స్‌జెండర్లు లేదా హిజ్రాలుగా పేర్కొంటున్నవారికి ప్రత్యేకకులం కేటాయించడంపై దుమారం రేగుతోంది. ఆడ లేదా మగ అని లింగ పురుష తేడాలున్నవారిని ఒక ప్రత్యేక కులంగా ఎలా భావిస్తారని, ఇది వారిని అవమానించడమేనని హక్కుల సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఒక ప్రత్యేకకులంగా ట్రాన్స్‌జెండర్లనుపరిగణించి కోడ్‌ను కేటాయించారు. మొత్తం 215 కోడ్స్ నిర్ణయించగా ట్రాన్స్‌జెండర్లకు 22వ కోడ్ కేటాయించారు. ఏసామాజికవర్గంలో అయినా ట్రాన్స్‌జెండర్లు ఉంటారని, వారి విభాగాల్లో పొందుపరచకుండా ప్రత్యేక కులంగా ఎలా పరిగణిస్తారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మైథిల్, కన్యాకుబ్జ్, ఇతరబ్రాహ్మణ ఉపవర్గాలను బ్రాహ్మణులుగా ఒకే సామాజికవర్గంలో విలీనంచేసి 126 కోడ్‌ను కేటాయించారని, రాజ్‌పుతల్‌కు 169, భూమిహార్‌కు 142, కాయస్థ 21 కోడ్‌లను కేటాయించారు. ట్రాన్స్‌జెండర్లను వేరే కులంగా పేర్కొనడం ఇపుడు వివాదం అవుతోంది. వీరిని ప్రత్యేకకులంగా పేర్కొనడం క్రిమినల్‌చర్యలేనని బీహార్ దోస్తానాసార్ ఎన్జీవో వ్యవస్థాపకుడు రమేష్‌ప్రసాద్ అన్నారు.

## చిన్నారులపై ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్ ఎక్స్‌బిబి 1.16



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో తాజాగా కరోనా కేసుల పెరుగుదలకు ఎక్స్‌బిబి 1.16 లేదా ఆర్క్‌టురస్ అనే నూతన వేరియంట్ కారణమని గుర్తించారు. ఈ వేరియంట్ బారిన పడినవారిలో కొన్ని కొత్త లక్షణాల్ని కూడా వైద్య నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలు గత వేరియంట్ల వ్యాప్తిలో కనిపించలేదన్నారు. ఈ వేరియంట్ వల్ల అధికజ్వరం, దగ్గు, జలుబుతోపాటు కళ్లలో ఊసులు కట్టడం, దురదగా ఉండటం కొత్త లక్షణాలని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మాజీ కన్వీనర్ విపిన్‌ఎం వశిష్ఠ పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నారులపై ప్రభావం చూపుతోం దన్నారు. ఈ యేడాది జనవరిలో ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులు రెండు నమోదు కాగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటి సంఖ్య వందల్లోకి చేరిందని ఇండియన్ సార్స్‌కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గత వేరియంట్లతో పోలిస్తే ఎక్స్‌బిబి 1.16కి వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఒ) ప్రతినిధి మరియా వాన్ ఖెర్ఖోవ్ మాట్లాడుతూ కొద్ది నెలలుగా కరోనా కొత్త వేరి యంట్ వ్యాప్తి చెందుతోంది. అది ప్రమాదకరంగా అనిపించనప్పటికీ రూపాంతరం చెంది బలపడేఅవకాశమున్నది, అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

## నేటి నుంచి 4 రోజులు భారత్‌లో పర్యటించనున్న ఉక్రెయిన్ మంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఉక్రెయిన్ విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి ఎమైన్ జాపరోవా భారత్‌లో నాలుగురోజులపాటు పర్యటించనున్నారు. జాపరోవా ఏప్రిల్ 9 నుంచి 12వరకు మన దేశంలో పర్యటిస్తారని భారత విదేశాంగశాఖ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. గతేడాది ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత ఉక్రెయిన్ నుంచి న్యూఢిల్లీకి అధికారిక ప్రతినిధులు రావడం ఇదే తొలిసారి అన్నది గమనార్హం. జాపరోవా తన పర్యటనలో భారత విదేశాంగశాఖ కార్య దర్శి(పశ్చిమ దేశాలు) సంజయ్‌వర్మతో సమావేశంకానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు,ఉక్రెయిన్‌తోపాటు ప్రపంచంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారి రువురూ చర్చించనున్నారు. విదేశాంగశాఖ సహాయమంత్రి మీనాక్షిలేఖి, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ విక్రమ్ మిస్రీతోనూ జాపరోవా భేటీ కానున్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఆమె ఉక్రెయిన్‌కు రావాలని ఆహ్వానించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరిని అవలంభిస్తోంది. దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించింది. యుద్ధం మొదలైననాటి నుంచి ఇరు దేశాల అధ్యక్షులతో ప్రధాని మోడీ పలుమార్లు సంభాషించిన విషయం తెలిసిందే. యుద్ధానికి ఇది సమ యం కాదని, శాంతియుత పరిష్కారాలను అన్వేషించాలని మోడీ హితవు పలికారు.

## నాటు నాటు పాట, డ్యాన్స్‌కు కొరియా ఆర్థికమంత్రి ప్రశంసలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఆస్కార్ అవార్డును అందుకున్న ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటను దక్షిణకొరియా ఆర్థిక మంత్రి ఎంతో మెచ్చుకున్నారు. జి20 సమావేశాల నేపథ్యంలో భారత్‌పర్యటనకు వచ్చిన ఆయన న్యూఢిల్లీలో భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తోభేటీ అయ్యారు. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటతో భారత సంస్కృతి సాంప్రదాయాలుప్రపంచ వ్యాప్తం అయ్యాయని ఆయన అన్నారు. ఆ పాటకు ఇపుడు యావత్తుప్రపంచం ఊగిపోతోందని ప్రశంసించారు. అంతేకాకుండా మంత్రి స్వయంగా హిందీలో మాట్లాడారు. ఇటీవలి ఆస్కార్ పురస్కారంతో భారత్ తన సాంస్కృతిక పటిమను ప్రపంచానికి చాటిచెప్పిందని, అందులోభాగంగా నాటు నాటు పాట, ఆ పాటకు డాన్స్ ప్రపంచం మొత్తం ఆకట్టుకుందని పేర్కొన్నారు. దక్షిణకొరియా మంత్రి పార్క్‌జిన్ న్యూఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ మీ స్వాగతం నా హృదయాన్ని కదిలించింది. మీకు సదా ధన్యవాదాలు అని చెపుతూ భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశమని, దేశంలో యువజనాభా ప్రపంచంలోని అన్నిదేశాల్లో కంటే ఎక్కువ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ఇపుడు కీలకపాత్రపోషిస్తోందని, జి20 అధ్యక్షస్థానంలో వ్యవహరిస్తున్న భారత్‌ప్రతిష్ట ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మరింత ఇనుమడింపచేస్తుందన్నారు. దక్షిణకొరియా, భారత్‌లమధ్య ఒకేతరహా వ్యవస్థలు ఉన్నాయని, ప్రజాస్వామ్యం, ప్రకాశిస్తున్న ఆర్థికవ్యవస్థలతోపాటు సాంస్కృతిక శక్తిసామర్థ్యాలు వంటివి ఇండో పసిఫిక్‌ప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణం ఏర్పడేందుకు దోహదం చేస్తున్నాయన్నారు.

## తెలుగు ప్రతిభా అవార్డుకు 'ఆళ్ల' ఎంపిక



తెనాలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్ర హైదరాబాద్‌కు చెందిన అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వారు సాహితీ రంగానికి సంబంధించి తెలుగు ప్రతిభా అవార్డుకు తెనాలి పట్టణానికి చెందిన కవి, రచయిత, వృత్తిరీత్యా ఆర్టీసి కండెక్టర్ ఆళ్ళ నాగేశ్వరరావును ఎంపిక చేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపక జాతీయ కార్యదర్శి డాక్టర్ గణగళ్ళ విజయకుమార్ పంపిన ఎంపిక ధృవీకరణ పత్రాన్ని ఆళ్ళ నాగేశ్వరరావు శనివారం అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో వచ్చిన దరఖాస్తును పరిశీలించి నాలుగు దశాబ్దాలుగా ఆళ్ళ నాగేశ్వరరావు చేస్తున్న సాహితీ కృషికి గుర్తింపుగా ఈ తెలుగు ప్రతిభా అవార్డుకు ఎంపిక చేసినట్లు, ఈనెల 17న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో జరగబోయే అవార్డు ప్రదానోత్సవ సభకు విచ్చేసి అవార్డును సాహితీ ప్రముఖల సమక్షంలో స్వీకరించాలని నిర్వాహకులు నాగేశ్వరరావుకు ఆహ్వానం పంపారు. నాగేశ్వరరావు ప్రస్తుతం గుంటూరు2 డిపోలో ఆర్టీసి కండెక్టర్‌గా వృత్తి పరంగా సేవలు అందిస్తూ, ప్రవృత్తిపరంగా సాహితీ రచనలు చేస్తున్నారు. తెలుగుబాషా వికాసానికి కృషి చేస్తున్న ఆళ్ళను స్థానిక సాహితీవేత్తలు ఈ సందర్భంగా ప్రశంశించారు.

## 'క్రమశిక్షణతో కూడిన మహోన్నతుడు ఎన్టీఆర్'

తెనాలి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : క్రమశిక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ వ్యక్తిగత జీవితంలోను, ప్రజా జీవితం లోను తనదైన పందాలో ముందుకు సాగిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని వక్తలు తమ ప్రసంగాల్లో



పేర్కొన్నారు. శకపురుషుడు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఎన్టీఆర్ వ్యక్తిగత జీవితం, ప్రజా జీవితం అనే అంశంపై ఆళ్ళ రాంబాబు, తాడేపల్లి సూర్యనారాయణలు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ప్రముఖ కళాకారిణి కూచిపూడి నృత్యగురువు పెసర్లంక వసంత దుర్గను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, కంచర్ల నాగభూషణం, సంగిరెడ్డి, రావినూతల రాజేంద్రప్రసాద్, జ్యోత్స్నదేవి, గోపికృష్ణ, ఉమ్మలనేని ధర్మరావు, వెనిగళ్ళ శివప్రసాద్, ఖాజా ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఈనెల 12న రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలోని ఎస్‌వీకేపీ కళాశాల



ప్రాంగణంలో ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తదితరులు పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్‌వీకేపీ కళాశాల ప్రాంగణంలో సభా వేదిక, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలను భారీ కేడ్ల ఏర్పాట్లు, సీఎం కాన్వాయ్ రూట్, చుట్టు ఉన్న ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సీఎం పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, మార్కాపురంలో జరుగుతున్న అన్ని భద్రతా ఏర్పాట్లలో ఒక్కో విభాగానికి ఒక ఇంఛార్జీని నియమించడం జరిగిందని, సీఎం పర్యటన నిమిత్తం పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట ట్రైన్ ఐపీఎస్ అధికారి అంకిత సురాన, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కే.నాగేశ్వరరావు, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, మార్కాపురం డీఎస్పీ కిషోర్‌కుమార్,
దిశ డీఎస్పీ పల్లపురాజు, మార్కాపురం సీఐ భీమా నాయక్, సర్కిల్ ఎస్సైలు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ పిచ్చయ్య యాదవ్, వైసీపీ నాయకులు మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాల మురళి కృష్ణ, యర్రగొండపాలెం మార్కెట్ యార్డు చైర్మన్ గుడుంబా శ్రీనివాసరెడ్డి,
పెద్దారవీడు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, జడ్పీటీసీ బాపన్‌రెడ్డి, ఎంపీపీ అరుణాచెంచిరెడ్డి, మార్కెట్ చైర్మన్ గోలమగ్రి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# లోకేష్ పర్యటనలో మార్పులు

## - 13, 14 తేదీల్లో కర్నూలు జిల్లాకు

**అనంతపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త బ్యూరో** టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల 13, 14 తేదీల్లో నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోకి ప్రవేశించ నుంది. ముందుగా అనుకున్నట్లు తాడిపత్రి నుంచి బుగ్గమీదుగా, కోవెల కుంట్ల, బనగానపల్లె వైపు లోకేష్ పర్యటన ఉంటుందని టీడీపీ నేతలు ప్రకటించారు. ఆ మేరకు ఏర్పాట్లుకూడా చేసుకున్నారు. తాజాగా లోకష్ పర్యటన మార్పులు చేశారు. కారణాలు తెలియాల్సి ఉంది. యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో కదిరి, పుట్టపర్తి, పెనుకొండ, రామగిరి, ధర్మవరం, అనంతపురం అర్బన్, ఉరవకొండ నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర కొనసాగి, శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలో పాదయాత్ర కొనసాగుతోంది. 9వ తేదిన శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం నాగలగుడ్డం, వెస్ట్ నర్సాపురం, చిన్న జలాలపురం, గోవిందరాయుని పేట మీదుగా 10వ తేదిన మట్లగొంది, సలకం చెరువు, కొరివిపల్లి, ఉల్లికంటి పల్లి వరకు నారా లోకేష్ పాదయాత్ర కొనసాగుతుంది. 11వ తేదిన తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలో సింగనగుట్టపల్లి మీదుగా ఛాగల్లు, పెద్దపప్పూరు, చిన్నపప్పూరు, అశ్వర్థం, గార్లదిన్నె మీదుగా యాడికి మండలంలోకి ప్రవేశిస్తుంది. 12వ తేదిన కమ్మవారిపల్లి, నగరూరు, చుట్టాలపల్లె, రామరాజుపల్లి, మీదుగా రాయలచెరువుకు చేరుకుని అదే రోజు సాయంత్రం రాయలచెరువులో ఏర్పాటు చేసే బహిరంగ సభలో నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారుతారు. ఈ నెల 13వ తేదిన యాడికి మండలం నుంచి చందనదయాలమడుగు మీదుగా నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోకి నారా లోకేష్ పాదయాత్ర ప్రవేశిస్తుంది. నల్లమాకులపల్లి, హుస్సేనాపురం, పిఆర్‌పల్లి మీదుగా డోన్‌వైపు పాదయాత్ర కొనసాగుతుంది. ఇందులోభాగంగా



శుక్రవారం డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, డోన్ టీడీపీ ఇన్‌చార్జ్ సుబ్బారెడ్డి తదితర నేతలు నారా లోకేష్ పాదయాత్రలో గార్లదిన్నె మండలంలో పాల్గొని పార్టీ నేతలతో సమాలోచనలు కూడా చేసినట్లు తెలుస్తోంది. డోన్ నియోజకవర్గంలో ముఖ్యంగా కర్నూలు జిల్లాలో పాదయాత్రను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న వషయంలో కోట్ల సుజాతమ్మ, టీడీపీ ముఖ్యులతో చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా లోకేష్ పాదయాత్ర శింగనమల నియోజకవర్గం పూర్తి అయిన తర్వాత పెద్దపప్పూరు మండలంలో ప్రవేశించి జేసి సోదరులు స్వగ్రామమైన జూటూరులో బస ఉండే విధంగా ముందుగా ఏర్పాటు చేశారు. జూటూరు నుంచి తాడిపత్రి పట్టణంలో పాదయాత్ర నిర్వహించి ఆ తర్వాత పాదయాత్ర రూరల్ మండలం వెంకటరెడ్డిపల్లి బుగ్గ మీదుగా నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గంలోకి లోకేష్ పర్యటన ఉంటుందని టీడీపీ ముఖ్యులు చెప్పారు. తాడిపత్రి మీదుగా లోకేష్ పర్యటన కొనసాగుతుందని, తాడిపత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి కూడా ప్రకటించినట్లు పత్రికల్లో వార్తలు ప్రచురితం అయ్యాయి. అయితే కారణాలు తెలియదు కానీ లోకేష్‌పర్యటనలో మార్పు జరిగింది. తాడిపత్రి వైపు రాకుండానే పెద్దపప్పూరు మండలం నుంచి యాడికి మండలంలో పర్యటించి రాయలచెరువు మీదుగా నంద్యాల జిల్లా డోన్‌వైపు పాదయాత్ర కొనసాగే విధంగా టూర్‌కరారు చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు సంబంధించి ఒక రోజు ముందుగానే మాత్రమే రూట్ మ్యాప్‌ను పత్రికలకు విడుదల చేస్తున్నారు. జిల్లా మొత్తం కానీ, నియజకవర్గం మొత్తం కానీ రూట్‌మ్యాప్ ఇలా ఉంటుందని టీడీపీ అధికారికంగా చె ప్పడం లేదు. పాదయాత్ర ఒకవైపు కొనసాగిస్తూ ఒక రోజున ముందుగా మాత్రమే అధికారికంగా రూట్‌మ్యాప్‌ను ప్రకటించి ఏ సమయానికి నారా లోకేష్ ఎక్కడ బస చేస్తారు, ఏ సమయానికి విశ్రాంతి తీసుకుంటారు, ఏ సమయానికి రైతులు ఇతర సామాజిక వర్గాలతో మాట్లాడుతారన్నది నిర్వహకులు ప్రకటిస్తున్నారు. రూట్ మ్యాప్‌లో మార్పులు జరగడం చర్చనీయాంశంగా మారింది.

# కల్యాణోత్సవం భక్తులకు సంపంగి ప్రాకారం ఇరకాటమే

## – పరిమితికి మించి గృహస్థులకు అనుమతే కారణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివార్లకు ఆలయంలోపల ప్రతిరోజూ కల్యాణోత్సవం జరిపిస్తున్న సంపంగి ప్రాకారం భక్తులకు ఇరకాటంగా తయారైందని భక్తుల నుంచి ఆవేదన ,అసహనం వ్యక్తమవుతోంది. గంటసమయంపాటు వేదోక్తంగా వైఖానస ఆగమోక్తంగా జరిపించే స్వామివారి



కల్యాణోత్సవానికి గృహస్థభక్తులను పరిమితికి మించి అనుమతిస్తుండటంతోనే సమస్య ఎదురవుతోందని చెబుతున్నారు. ఎప్పుడో రాజులకాలంనాటి పాలనలో నిర్మించిన సంపంగి ప్రాకారం ఇప్పటి భక్తుల రద్దీకి అనుగుణంగా సరిపోవడం లేదనే విషయం తెలుస్తోంది. ఒకప్పుడు కేవలం 300మంది నుంచి 500మందిలోపు భక్తులను మాత్రమే అనుమతించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రస్తుతం పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు స్వామివారి కల్యాణోత్సవం సేవ జరిపించుకునేందుకు విశ్వాసంతో వస్తున్నారు. దీనికితగ్గట్లు టిటిడి పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎంపిలు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులేఖలపై (డిస్క్రిఫిషన్‌కోటా) కరెంట్‌బుకింగ్‌లో కల్యాణోత్సవం సేవ టిక్కెట్లు జారీచేస్తారు. ఇదేగాక తిరుమలలో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ 50 టిక్కెట్లు కల్యాణోత్సవం సేవ విడుదల చేస్తారు. ఈ సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న వందమంది గృహస్థ భక్తులు మరుసటిరోజు కల్యాణోత్సవంసేవలో పాల్గొంటున్నారు. ఇక నూతన దంపతులు (పెళ్ళి చేసుకున్న వారంరోజుల్లోపు)కోసం కల్యాణోత్సవం సేవ టిక్కెట్లు రోజుకు 20 కేటాయిస్తున్నారు. ఇదిగాక ప్రతినెలా ఆన్‌లైన్‌లో రోజువారీగా 250వరకు సేవా టిక్కెట్లు విడుదలవుతాయి. ఇక తెలుగురాష్ట్రాల నుంచేగాక ఇతరరాష్ట్రాల నుంచి వచ్చే ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై కూడా విఐపి బ్రేక్‌కు బదులు ప్రాధాన్యతనుబట్టి కల్యాణోత్సవం సేవ కేటాయిస్తుంటారు. ఇలా రోజుకు సుమారు వెయ్యిమందికిపైగా గృహస్థభక్తులను అనుమతినిస్తుంటారు. భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కల్యాణోత్సవం సేవ జరిపించే సంపంగిప్రాకారం కూడా ఇరుకుగా మారింది. ఈ ప్రాకారంలో ఉన్న విశాలస్థలంలో సుమారు 700మంది వరకు భక్తులు కూర్చుని గంటపాటు కల్యాణోత్సవసేవను వీక్షించే భాగ్యం కలుగుతుంది. ఈ సంఖ్య పెరిగితే భక్తుల మధ్య ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇదే విషయంపై శుక్రవారం జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ భక్తులు ఫిర్యాదు చేశారు. కల్యాణోత్సవంసేవలో భక్తులకు అసౌకర్యంగా మారిందని అసహనం చెందారు. దీంతో ఇఒ ధర్మారెడ్డి కూడా భక్తుల నుంచి వస్తున్న విజ్ఞప్తులతోనే సేవకు మరింతమందిని అనుమతించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయంలోపల సంపంగిప్రాకారంలో భక్తులు ఎక్కువసమయం కూర్చునేందుకు ఇబ్బందిపడాల్సివస్తోందనే విషయం తెలిసింది. ప్రతిరోజూ తిరుమల ఆలయంలో మధ్యాహ్నం 12గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి కల్యాణోత్సవం సేవ జరిపిస్తారు. ఈ సేవ గంటపాటు జరుగుతుంది. ఈ సేవ టిక్కెట్లు కలిగిన భక్తులను ఉదయం10.30 గంటలకు సుపథం ప్రవేశమార్గంనుంచి ఆలయంలోనికి అనుమతినిస్తారు. ఈ భక్తులు తనిఖీల అనంతరం నేరుగా సంపంగిప్రాకారం చేరుకుంటారు. మరీ భక్తులనుంచి అందుతున్న ఫిర్యాదులతో టిటిడి అధికారులు ఎలా సమస్యను పరిష్కరిస్తారనేది తెలియాల్సివుంది.

# ఇరువురు బాలికలపై మైనర్లు లైంగిక దాడి

**భీమవరం - ప్రభాతవార్త:** ఇరువురు బాలికలపై మరో ముగ్గురు మైనర్లు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు భీమవరం సీఐ అడబాల శ్రీను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూలి పనుల నిమితత ం వేరొక ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం నాలుగు నెలల క్రితం భీమవరం పట్టణానికి వచ్చి అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఆ కుటుంబంలోని ఇరువురు బాలికలు (మైనర్లు) ఈ నెల 2వ తేదిన ఇంటికి సమాపంలో తెల్లవారు జామున మూత్ర విసర్జన సమయంలో నొప్పి వస్తుందని చెప్పడంతో ఏం జరిగిందని బాలికల తల్లి ప్రశ్నించింది. దీంతో ఆ బాలికలు తొమ్మిదేళ్ళ వయసున్న ముగ్గురు బాలురు లైంగిక దాడితో పాటు అసభ్యకరంగా ప్రవర్తించారని సైగలతో వివరించారు. దీనిపై బాలికల తల్లి నిందితులపై తగు చర్యలు తీసుకోవాలని భీమవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దిశా డీఎస్పీ కేవీవీ.సత్యనారాయణ మాట్లాడుతూ బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# 29నుండి పద్మావతి పరిణయోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగాఆవిర్భవించారని, భూలోకంలోకి వచ్చిన తరువాత వేటాడుతూ నారాయణపురంలోని పద్మావతిని చూడటం,ఆమెను వరించడం వంటి ఘట్టాలు తెలియజేస్తూ ఏడుకొండలపై పద్మావతి పరిణయోత్సవాలను వైశాఖమాసంలో నవమి,దశమి, ఏకాదశి ఘడియల్లో మూడురోజులు వైభవంగా జరిపిస్తారు. వైశాఖామాసంలో ఏప్రిల్ 29వతేదీ నుంచి మే 1వతేదీవరకు పద్మావతి పరిణయోత్సవాలు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపై జరిపిస్తారు. తొలిరోజు స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉద్యానవనంలోని కల్యాణవేదికకు చేరుకుంటారు. మలయప్పస్వామివారు గజవాహనంపై, అమ్మవార్లు పల్లకీలో, రెండవరోజు అశ్వవాహనంపై, మూడవరోజు గరుడవాహనంపై కల్యాణానికి వేంచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ఎదుర్కోలు, పూలబంతులు ఆటలు, కల్యాణఘట్టం, ప్రసాద నివేదన చేస్తారు.
అనంతరం అక్కడ నుంచి తిరిగి స్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా మూడరోజులు ఆలయంలో ఆర్జితసేవలు రద్దుచేశారు.

# వరుస సెలవులతో కొండకు చేరిన భక్తజనం!

## - శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
## - 30గంటలుపై నిరీక్షణ
## సామాన్య భక్తుల అవస్థలు

**తిరుమల,ఏప్రిల్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు నాలుగునెలల తరువాత వేసవిసెలవులకు ముందే కలసివచ్చిన వరుస మూడురోజుల సెలవులు, వారాంతం కావడంతో తిరుమలకొండంతా భక్తజనంతో నిండిపోయింది. ఎటుచూసినా భక్తుల గోవిందనామస్మరణలు....భక్తుల అదనపు క్యూలైన్ల అవస్థలు కనిపిస్తున్నాయి. ఏకంగా శనివారం ఉదయానికి ఔటర్‌రింగురోడ్డులోని శిలాతోరణం వరకు సుమారు 3కిలోమీటర్లు వరకు సామాన్యభక్తుల క్యూలైన్లు చేరాయి. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు 1,2లోని కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఇంటర్‌పరీక్షలు పూర్తవడంతో తిరుమలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. శనివారం ఉదయానికి స్వామివారి సర్వదర్శనానికి 32గంటలపైగానే పడుతుంది. భక్తులకు గోగర్భమ్ డ్యామ్ కూడలినుంచే క్యూలైన్లలోనికి అనుమతినిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులకు 10గంటలపైగానే సమయం పడుతోంది. 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులకు ఏడుగంటల సమయం కేటాయిస్తున్నారు. వరుసగా మూడురోజులు సెలవులతో తిరుమల భక్తజనంతో పోటెత్తింది. భక్తులు నడక దారుల్లో, రోడ్డువ ార్గాల్లో కొండపైకి చేరుకు న్నారు. రోజుకు 56వేల వరకు అన్ని రకాల దర్శనాల టోకెన్లు, టిక్కెట్లు జారీ చేస్తున్న టిటిడి ఎటువంటి టోకెన్లు, టిక్కెట్లు లేకుండా నేరుగా తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య 60వేలమందిపైగా ఉండటంతో సాధారణ సర్వదర్శనానికి 33గంటలు సమయం పడుతోంది. వరుసగా నిన్న శుక్రవారం, రెండవశనివారం, ఆదివారం వరుస సెలవులతో భక్తులు ఏడుకొండలవాని దర్శనానికి తరలివచ్చారు. వారాంతం రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వయంగా భక్తుల క్యూలైన్లను తనిఖీ చేశారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నపసాదాలు, మంచినీరు. పాలు సేవలందిస్తున్నారు. సాయంత్రం వరకు 62వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం గదుల కోసం సామాన్య భక్తులు గంటలు గంటలు నిరీక్షి స్తున్నారు. శని వారం ఉదయానికే లక్ష మందికి పైగా చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. కాగా శనివారం మధ్యాహ్నంవరకు దాదాపు 79వేలమందికిపైగా భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఉదయం అల్పాహారంగా ఉప్మా,పొంగల్ పంపిణీ చేశారు.



అనూహ్యంగా వారాంతంలో కొండకు భక్తులు తరలిరావడంతో సాధారణ సర్వదర్శనానికి భక్తులు తమతమ వీలుచూసుకుని రావాలని, సర్వదర్శనం టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కలిగిన భక్తులు మాత్రమే తిరుమలకు రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.
సాయంత్రానికి జెఇఒ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో అన్నప్రసాదం, విజిలెన్స్, పోలీసులు, శ్రీవారిసేవకులు నిరంతరాయంగా భక్తుల సేవలో తరలిస్తున్నారు.

# కుక్కకాటుతో చిన్నారి జాహ్నవి మృతి

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 08 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలంలోని



ముప్పలకుంట గ్రామా నికి చెందిన పూజారి గోపాల్ ప్రమీళ దంప తుల కూతురు జాహ్న వి (2) సంవత్సరాల చిన్నారిని మూడునెలల క్రితం కుక్కకాటు వే సింది కుక్కకాటు వేసిన సంగతి తెలియక చిన్న గాయమేకదా అని తల్లితండ్రు లు కట్టుకట్టారు దాదాపు మూడునెలల తరువాత తీవ్ర జ్వరం రావడంతో అనంతపురం, కర్నూలులో చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోవడంతో బెంగళూరుకు వెళ్ళి చికిత్స చేయించిన జాహ్నవి మృతి చెందింది డాక్టర్‌లు కుక్కకాటువేయడంతో చిన్నారి మృతి చెందిందని నిర్ధారించారు.




రూ.31లక్షలు విలువైన బస్సు విరాళం

**తిరుమల,ఏప్రిల్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి అశోక్‌లేలాండ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 31లక్షలు రూపాయలు విలువైన బస్సును విరాళంగా ఇచ్చారు. సంస్థ అధ్యక్షుడు సంజీవ్‌కుమార్ దంపతులు ఈ బస్సును శ్రీవారి ఆలయం ముందు ఉంచి శనివారం ఉదయం పూజలు నిర్వహించారు. అనంతరం బస్సు తాళాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. అశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

## - తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి



**తిరుమల,ఏప్రిల్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతోనే మనసు సంతోషంగా ఉంటుందని తెలంగాణారాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి తెలిపారు.తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని స్వామిని ప్రార్థించినట్లు చెప్పారు.శనివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆయన కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరిశ్రమలు తీసుకువచ్చే దిశగా కృషి

## ఎపిఐఐసి చైర్మన్ గోవిందరెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పరిశ్రమలు స్థాపనకు పారిశ్రామికవేత్తలు సుముఖత చూపారని, వారికి అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఏపిఐఐసి చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారన్నారు. శనివారం ఉదయం



విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆయన కుటుంబసమేతంగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ వేంక టేశ్వరుని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రకాశంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి

## 19,20,21వ తేదీల్లో విస్తృత పర్యటన

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పశ్చిమ ప్రకాశంలో పార్టీ అబివృద్ధిపై ప్రత్యేక దృష్టి పట్టినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఆయన మార్కాపురం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు ఈనెల 19వ తేదీ గిద్దలూరు, 20న మార్కాపురం, 21వ తేదీ యర్రగొండపాలెం నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ మేరకు మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెంన్నాయుడు, పశ్చిమ ప్రకాశంలోని మూడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ ఇంఛార్జీలతో శనివారం మాట్లాడి చంద్రబాబు పర్యటనను ఖరారు చేసినట్లు తెలిసింది. ఈనెల 20న చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా అదే రోజు ఆయన మార్కాపురంలో పర్యటించడం విశేషం.

# డా.అచ్చెన్న హత్యకేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కడప పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.సి.అచ్చెన్న మత్యపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని దోషులను కఠినంగా శిక్షించాలని అఖిలపక్ష పార్టీ ప్రజా సంఘాలు తలపెట్టిన దశల వారీ ఆందోళనలో భాగంగా శనివారం స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన అనం తరం ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వడంతో పోలీసులు ఆందోళనకు నిరాక రించడంతో పాటు ముందస్తు అరెస్టుల పేరుతో నాయకులను గృహ నిర్బంధం చేయడం కార్యక్రమానికి పాల్గొనేందుకు వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామ కృష్ణ కడపలో ఓ ప్రైవేటు హోటళ్లో ఉన్నాడని తెలుసుకొని పోలీసులు ఆందోళ నకు వెళ్లనీయకుండా అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సందర్భంగా కె.రామ కృష్ణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ప్రోద్బలం, పోలీసుల నిర్లక్ష్యం వల్ల అచ్చెన్న కిడ్నాప్ కాబడి హత్యకు గురయ్యాడని సీఎం సొంత జిల్లాలో ఒక దళిత అధికారిని అత్యంత కిరాతకంగా హత్య చేస్తే కేసు నీరు కార్చాలని ప్రయత్నిస్తుంటే స్పందించని సీఎం మానవత్వం ఉన్నదా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనంగా అచ్చెన్న హత్యను సిట్టింగ్ జడ్జీతో జరిపించాలని మార్చి 11న చలో సీఎం కార్యాలయం ద్వారా ముట్ట డిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు అంజయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్‌సీపీ మగ్బుల్, టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, బీఎస్పీ గురప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్, కాం గ్రెస్ తిరు మలేష్, శ్రీనివాసులు, లోక్ సత్తా కృష్ణబాబు బాయ్, మహాజన పార్టీ మనోహర్, జేవీ రమణ, ఎంఆర్‌ఎఫ్ దస్తగిరి, సీఆర్‌వీ ప్రసాద్, సీపీఐ ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఆంజనేయులు, వెంకటశివ, బసీరున్నీసా, సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, విజయ లక్ష్మి, వీరశేఖర్, కేసీబాదుల్లా, వేణుగోపాల్, శ్రీరాములు, వెంకట్ రాములు, జకరయ్య, పిడుగు మస్తాన్, పీసీఎం రాజు, బాలఓబయ్య, నాగేశ్వర రావు, మురళీ, మద్దిలేటి, మల్లికార్జున, వలరాజు, దస్తగిరి, మైనుద్దీన్, భాగ్య లక్ష్మి, సీపీఎం రామ్మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, దస్తగిరిరెడ్డి, ఎమ్మార్పీఎస్ శివ య్య, నర సింహులు, రాజు, ఆర్‌సీపీ లక్ష్మీదేవి, తస్లీమా పాల్గొన్నారు. పలువురు నేతలు ముందస్తు అరెస్టులు, ఆందోళన సందర్భంగా సీపీఐఊ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర బాదుల్లా, మునెయ్య, ఓబయ్య, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, బి.హరిప్రసాద్, అమీర్‌బాబు, ఆర్‌సీపీ రవి శంకర్‌రెడ్డిని ముందస్తు అరెస్టులు చేసి అనంతరం కడప వన్‌టౌన్ చింత కొమ్మదిన్నె పోలీసు స్టేషన్లలో సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

# తీగ లాగితే.. డొంక కదిలింది

## సరుకుల కోసం వెళితే బయటపడిన జింక చర్మాలు

**కాణిపాకం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** తీగ లాగితే... డొంక కదిలింది అన్న చందంలా దేవస్థానంకు సంభందించిన సరుకులు అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో ఆలయ అర్చకుడి ఇంటిలో తనిఖీలు నిర్వహించగా అధికారులే



విస్తుబోయే విధంగా రెండు జింక చర్మాలు బయట పడ్డ సంఘటన కాణిపాకంలో శనివారం వెలుగులోకి వచ్చింది. ఆలయ ఈఓ వెంకటేశు వెల్లడించిన వివరాల మేరకు... గత కొంత కాలంగా అన్నదాన భవన్ నుండి సరుకులను అక్కడ పనిచేసే వంట మనుషులు, సిబ్బంది అక్రమంగా తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో ఆలయ ఈఓ వెంకటేశు శనివారం తెల్లవారుజామున ప్రత్యేక నిఘా వుంచి సరుకులను అక్రమంగా తరలిస్తుండగా వెంటబడి ఏడు మంది ఇళ్లలో తనిఖీలు చేసి సుమారు 1.23 లక్షల రూపాయల విలువగల సరుకులను స్వాధీనం చేసుకున్నారు.

ఈసందర్భంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, వరదరాజ స్వామి ఆలయంలలో అర్చకుడిగా పనిచేస్తున్న కృష్ణమోహన్ స్వామివారికి నైవేద్యం తయారు చేసేందుకు పడితరం స్టోర్ నుండి ప్రతి నెలా ఇచ్చే ఐదు బస్తాల్లో నాలుగు బస్తాలు అక్రమంగా తరలించి విక్రయించకుంటున్నాడనే ఫిర్యాదులు రావడంతో శనివారం ఆలయ ఈఓ వెంకటేశు తమ సిబ్బందితో కలసి కృష్ణమోహన్ ఇంటిలో కూడా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల విషయం తెలుసుకున్న కృష్ణమోహన్ తన ఇంటిలో అక్రమంగా దాచి వుంచిన రెండు జింక చర్మాలను రహస్య ప్రదేశానికి తరలించడానికి తీసుకెళుతూ ఈఓకు ఇంటి వద్ద దొరికి పోయాడు. గోనె సంచిలో రెండు జింక చర్మాలను పెట్టి ఇంటి నుండి బయటకు తరలించడానికి ఉపక్రమిస్తుండగా ఈఓ ఆ సంచిలో బియ్యం వుందనే అనుమానంతో పరిశీలించారు.అయితే సంచిలో రెండు జింక చర్మాలు వుండడం చూసి అవాక్కయ్యాడు. ఈవిషయాని న్ వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అర్చకుడు కృష్ణమోహన్ నుండి రెండు జింక చర్మాలను స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం చిత్తూరుకు తరలించారు. ఈమేరకు అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణ చట్టకింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

# ఇస్కపల్లి తీరంలో తమిళనాడు జాలర్లు చొరబాటు

**నెల్లూరు (అల్లూరు,) ఏప్రిల్ 8 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి తీర ప్రాంతంలో తమిళనాడుకు చెందిన కడలూరు మత్స్యకారులు అక్రమంగా చొరబడ్డారు. వేటకు వెళ్లిన ఇస్కపల్లి మత్స్యకార వలలను బోట్లతో తమిళనాడు మత్స్యకారులు ధ్వంసం చేశారు. ఇదేమని అడుగగా కడలూరు మత్స్యకారులు వేటకు వెళ్లి వున్న ఇస్కపల్లి మత్స్యకారులపై దాడులు చేశారు.దీంతో పెద్దఎత్తున ఇస్కపల్లి మెరైన్ పోలీస్ స్టేషన్‌ను స్థానిక మత్స్యకారులు ముట్టడించారు. తమిళనాడు జాలర్లు తమపై దాడి చేస్తుంటే మీరేమి చేస్తున్నారంటూ పోలీసులను ఇస్కపల్లి మత్స్య కారులు నిలదీశారు. మెరైన్ పోలీస్ స్టేషన్ మా గ్రామానికి అవసరం లేదంటూ స్థానిక మత్స్య కారులు నినాదాలు చేశారు. ఉదయం నుంచి ఇంత జరుగుతున్నా ఒక్క అధికారి కూడా పట్టించు కోలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత పోలీసులతో వాదోపవాదాలకు దిగారు.

# ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**గండేపల్లి, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త ):** గండేపల్లి మండలం ఆదిత్య ప్రాంగణంలో గల ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డేను డైరెక్టర్ డాక్టర్ ఎన్ సుగుణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాకినాడ ఐఐఎఫ్‌టి హెడ్ ప్రో వి రవీంద్ర సారధి విచ్చేశారు.కళాశాలలో 2018-2022 విద్యా సంవత్సరంలో బిబిఎ, ఎంబిఎ, ఐఎంబిఏ,పిజిడిఎం



విభాగాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ రవీంద్ర సారధి మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. కళాశాలలో చదువుకున్న రోజులు గడిపిన స్నేహ బాంధవ్యాలు, ఉపాధ్యాయులతో మనం నడుచుకునే విధానం ఇవి అన్నీ మన జీవిత కాలంలో మధురానుభవంగా మిగిలిపోతాయి. ఇప్పటివరకూ గడిచిన జీవితం వేరు రాబోవు రోజుల్లో జీవితం పట్ల బాధ్యత మనకంటూ ఒక గుర్తింపు కోసం వేరువేరు దారిలో ప్రయాణం చేయడంతో వివిధ రంగాలలో మనం స్థిరపడాల్సి వసు_ందన్నారు. మనం నేర్చుకున్న విజ్ఞానం జీవితంలో అన్వయించుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. డాక్టర్ సుగుణ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువు పూర్తి చేసిన అర్హులైన ప్రతీ ఒక్కరికీ మంచి కార్పొరేట్ కంపెనీలో కొలువులు సాధించేలా తమ వంతు కృషి కల్పిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డేలో డిగ్రీ పట్టా తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ఆదిత్య వంటి అత్యున్నత ప్రమాణాలు గల క్రమశిక్షణ గల కళాశాలలో చదవడం తమ పూర్వజన్మ సుకృతం అని యాజమాన్యం సహకారం గురువుల వాత్సల్యం ఎప్పటికీ మరిచిపోమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ విజయభార్గవి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదండరాముని సన్నిధిలో మాజీ మంత్రి చినరాజప్ప

**ఒంటిమిట్ట, ఏప్రిల్8, ప్రభాతవార్త:** స్దానిక కోదండరామాలయాన్ని రాష్ట్ర మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప సందర్శించారు.ఈస ందర్భంగా ఆలయ ఆర్చకులునరసింహాచార్యులుస్వాగతం పలికి ఆలయ మర్యదలు చేశారు.ఈసందర్బంగా మాజీ మంత్రి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు హరిప్రసాద్,మెదుగుల పెంచలయ్య,మండల టిడిపి ఆధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు,రాష్ట్ర టిడిపి మహిళా నాయకురాలు ఒబినేని సుబ్బమ్మ,మండల నాయకులు డాక్టర్ కృష్ణ, రామదాసు,మెదుగుల నరసింహులు, రామంజనేయరెడ్డి,ఉన్నం కిరణకుమార్, వెంకటసుబ్బయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులకు గాయాలు

**గండేపల్లి, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త ):** గండేపల్లి జాతీయ రహదారి గ్రామ శివారుణ జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడకు చెందిన బన్నీ, కౌశిక్, ప్రవీణ్, భరత్ నలుగురు విద్యార్థులు సూరంపాలెంకు చెందిన సూర్య అనే విద్యార్థి కారులో విశాఖపట్నంకు వెళ్లారు. తిరిగి వస్తున్న సమయంలో ఎదురుగా వెళ్తున్న లారీని తప్పించబోయి కారు అదుపుతప్పి పంట పొలాలలోకి దూసుకుపోయి ఒక చెట్టును ఢీకొట్టింది. అయితే ప్రమాదంలో కారులో బెలూన్ ఓపెన్ అవడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మిగిలిన ఇద్దరికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరిని స్థానికులు, పోలీసులు, హైవే సిబ్బంది కలిసి 108లో మరియు నేషనల్ హైవే అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరంతా కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుకుంటూ శనివారం సెలవు రోజు కావడంతో విశాఖపట్నం వెళ్లి తిరిగి ప్రయాణంలో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం జరిగిన పక్కనే పెద్ద బారు నుయ్యి ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు.

# డీఎస్సీ-98 అభ్యర్థులకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్త ప్రతినిధి:** డీఎస్సీ-98 అర్హత సాధించిన 4,072 మందికి ఒప్పంద(కాంట్రాక్ట్) ప్రాతిపదికన ఉద్యోగాలు ఇచ్చేందుకు ఏపీ పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు వారందరికి పోస్టింగ్‌లు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ఒప్పంద నిబంధనలు ప్రకారొం సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమించాలని ఆదేశాలు పేర్కొంది. కొన్ని ఉమ్మడి జిల్లాల్లో అభ్యర్థులు ఉన్నప్పటికి పోస్టులు లేనందున ఖాళీలు సర్దుబాటు చేసారు.కొన్ని జిల్లాల్లో అదనంగా ఎన్న ఎస్జీటీ పోస్టులను ఇతర జిల్లాలకు బదిలీ చేసారు.అప్పటి విశాఖపట్టణం, తూర్పు,పశ్చిమ గోదావరి, కృష్ణా,నెల్లూరు,చిత్తూరు జిల్లాల్లో 2,524 పోస్టులు అదనంగా ఉన్నాయి,వాటిల్లో 1381 సీట్లను శ్రీకాకుళం,విజయనగరం, అనంతపురం, గుంటూరు, ప్రకాశం, కడప,కర్నూలుకు బదిలీ చేసారు. ఒప్పంద నిబంధన ప్రకారం 60 ఏళ్ళలోపు వారికి మాత్రమే పోస్టింగ్‌లు ఇవ్వాలని సూచించింది. బీఈడీ అర్హతతో నియామకాలు పొందిన అభ్యర్థులు ఏడాదిలోపు ఆర్నెల్లులో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ బ్రిడ్జి కోర్సు పూర్తి చేయాలనే నిబంధన విధించింది.

# పన్ను వసూళ్లకు పరుగులు: లక్ష్య సాధనకు ముచ్చెమటలు

## పన్ను కట్టకుంటే కొళాయిలు కట్, ఇంటికి తాళాలు

**శ్రీకాళహస్తి,మార్చి 16 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటి అధికారులు ప్రభుత్వం ఆదేశించిన మేరకు పన్నుల వసూళ్ళ లక్ష్యసాధనకు పరుగులు తీస్తున్నారు. ఈ నేపధ్యంలో మున్సిపల్ కమిషనర్‌బాలాజి నాయక్ రోజూ తన సిబ్బందితో సమీక్షించుకుంటూ అధికంగా పన్నులు బకాయిలున్న వారి ఇంటి వద్దకు మున్సిపల్ రెవెన్యూ అధికారి, పన్నులు వసూలు చేయు సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది సహాయాన్ని కూడా తీసుకుంటున్నారు. ' పన్ను వసూళ్ళకు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం ఆదేశించిన లక్ష్య సాధనకు ముచ్చెమటలు పట్టించుకుంటున్నారు.' కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఈ నేపధ్యంలో దీర్ఘకాలంగా పన్నులు చెల్లించని వారి ఇళ్ళకు సంబంధించి కొళాయి కనెక్షన్లు కట్ చేస్తున్నారు. వ్యాపార సంస్థలకు బీగాలు తగిలిస్తున్నారు. సామదాన దండోపాయాల్ని అమలు చేస్తున్నారు.నూరు శాతం పన్ను వసూళ్లకు పరుగులు తీస్తున్నారు.

బృందాలు ఏర్పాటు:

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని పన్నుల వసూళ్ళపై ఈ నెల 31 లోపల నూరు శాతం వసూళ్ళకు ప్రణాళికను కమిషనర్ బి.బాలాజి నాయక్ రూపొందించుకొని అమలుచేస్తున్నారు.ఈ నేపధ్యంలో మొదట పన్ను చెల్లింపు దారులకు అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు సకాలంలో చెల్లించకుంటే వడ్డీలు తడిసి మోపెడౌతాయని చైతన్య పరుస్తున్నారు.ఈనేపధ్యంలో మున్సిపల్ రెవెన్యూశాఖకు చెందిన రెవెన్యూ ఆఫీసర్ పిఎంవి నారాయణరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవిచంద్ర,బాలచంద్రలతో పాటు సిబ్బందిని నియమించారు. అలాగే కొత్త పంచాయతీలు కూడా కలిసినాయి కాబట్టి సచివాలయ సిబ్బంది సహాకారాన్ని తీసుకుంటున్నారు.వారితో పాటు వాలంటీర్ల సహాకారాన్ని తీసుకుంటున్నారు.

ఇంటి కొళాయి తొలగింపు:

శ్రీకాళహస్తి మున్సిపల్ పన్నుల డిమాండ్ రూ11.5కోట్లు. ఈ పన్నులను నూరు శాతం వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తుంది.ఈ నేపధ్యంలో అధికారులు సిబ్బంది పరుగులు తీస్తున్నారు.బుధవారం కొన్ని ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నీటి పన్నులు చెల్లించని వారి ఇళ్ళకొళాయి కనెక్షన్లను తొలగించారు.అలాగే తేరువీధిలోని ఓ హోటల్ దీర్ఘకాలంగా పన్నులు చెల్లించక పోవటంతో బీగాలు తగిలించారు. కఠిన చర్యలతో పన్నుల వసూళ్ళకు సమాయత్తమయ్యారు. ఓ వైపు బిల్ కలెక్టర్లు ప్రత్యేక సిబ్బందిని గ్రూపులుగా విభజించి ఇంటింటికి పంపుతున్నారు.అలాగే పన్నులు సకాలంలో చెల్లించక పోతే ' మున్సిపల్ చట్ట పరిధిలో ప్రాసిక్యూషన్'నోటీసులు జారి చేస్తామని కూడా కమిషనర్ బాలాజి నాయక్ వివరించారు.

పన్నుల వివరాలు:

శ్రీకాళహస్తి మున్సిపల్ పన్నులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏడాది డిమాండ్ రూ.11.5కోట్లు కాగా ఇటీవల వీలీనం అయిన ఆరు పంచాయతీలకు సంబంధించిన డిమాండ్ రూ.73లక్షలు. ఇందులో ఇంటిపన్నులు రూ.9.55కోట్లు నీటి పన్ను రూ.1.29కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు మున్సిపాలిటి రూ.5.62కోట్లు వసూలు చేసినట్లు కమిషనర్ బాలాజి నాయక్ వివరించారు.



నిత్యన్నదాన విరాళము అందిస్తున్న దాతలకు ఆశీర్వచన మండపంలో అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

# ఇంద్రకీలాద్రిపై పెరిగిన భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో 2వ శనివారం సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తుల రద్దీ అధికముగా ఉన్నందున భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ పర్యవేక్షించారు. నిత్య ఆర్జిత సేవలైన ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం తదితర సేవలలో విశేషముగా అత్యదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## - నిత్యాన్నదాన పథక విరాళం

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నపథకమునకు విశాఖపట్నం, రాజీవ్‌నగర్‌కు చెందిన పి.రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,011/-లు విరాళముగా అందచేశారు.

# జాతికి మోడీ క్షమాపణ చెప్పాలి



## - బిజెపి సమావేశమా, ప్రభుత్వ సమావేశమా?

## - మోడీని ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెడతాం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ ధ్వజం

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, వందే భారత్ రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ..టిఆర్ఎస్ పార్టీపై ఆరోపణలు చేయడం రాజ్యాంగ,లౌకిక వ్యవస్థకు విరుద్ధమని,తక్షణం మోడీ జాతికి క్షమాపణ చెప్పాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కోసం సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రధాని హోదాలో వచ్చిన మోడీ దానిని బిజెపి సమావేశంగా మార్చడం సిగ్గుచేటని,బిజెపి నేతగా వచ్చారా లేక ప్రధానిగా వచ్చారా అన్నది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.సమావేశంలో మోడీ ప్రసంగం మొత్తం తెలంగాణ ప్రభుత్వంపై దాడి చేసేలా ఉందన్నారు.కెసిఆర్ బిజెపికి అనుకూలంగా ఉన్న రోజుల్లో కనబడని అవినీతి,నేడు ఎలా కనబడిందని ప్రశ్నించారు. తనకు జై కొట్టిన వాళ్లను ఇంటికి,జై కొట్టని వాళ్లనేమో జైళ్లకు పంపడం మోడీకి రివాజుగా మారిందని ఎద్దేవా చేశారు.బిజెపి వ్యతిరేక రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వకుండా పక్షపాత ధోరణి అవలంభించడం దారుణమన్నారు. జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ రాగానే రాహుల్ గాంధీపై రాజకీయ శిక్ష వేశారని మండిపడ్డారు.ప్రజా ధనంతో రైల్వేలకు ఖర్చు చేస్తున్నారని,అందులో భాగంగానే వందే భారత్ రైళ్లను ప్రారంభించడమన్నారు.ఈ రైళ్ల ఛార్జీలు విమాన ఛార్జీలను తలపిస్తున్నాయని, త్వరలో వీటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తారని అభిప్రాయపడ్డారు. మోడీ తీరును ఎండగడుతూ 19 రాజకీయ పార్టీలు ఏక తాటిపైకి రావడం జరిగిందని,ప్రజాక్షేత్రంలో త్వరలో మోడీని ముద్దాయిగా నిలబెడతామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. ముఖ్య మంత్రి కార్యాలయం మొత్తం ఆర్థిక నేరగాళ్లకు నిలయంగా మారిందని ధ్వజమెత్తారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని, కేంద్రం నుండి వచ్చిన నిధులు వేరే వాటికి జగన్ మళ్లిస్తుంటే ప్రశ్నించలేదెందుకన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి,నగర కార్యదర్శి జెల్లా విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉదయ్ పాల్గొన్నారు.



# ఘనంగా రన్ ఫర్ జీసస్

**కర్నూలు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** క్రీస్తుకై పరుగులో మనమంతా కలిసి నడుదాము అని నీతి మంతుడైన క్రీస్తు ఈ లోకంలో చూపిన ప్రేమ , శాంతి , సమాధానం మానవాళి అలవర్చుకోవాలని కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అభిప్రాయ పడ్డారు. స్థానిక చిల్డ్రెన్స్ పార్క్ రోడ్ లోని ఆర్ సి యం కాథలిక్ చర్చిలో శనివారం నాడు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ , మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు , మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి రన్ ఫర్ జీసస్ చైర్మన్ ఆర్ ఆర్ డి సంజీవరావు , కాథలిక్ చర్చి పాస్టర్ చౌడప్ప అంథోని, రెవ. కరుణాకర్ , ఫ్రెడ్డి పాల్ , పి .విజయ్ కుమార్ , రన్ ఫర్ జీసస్ కన్వీనర్ సుధీర్ , కార్యదర్శి బి . జయకర్ , ట్రజరర్ సురేష్ , పాల్గొన్నారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ యేసు క్రీస్తు నడిచిన మార్గం లో ప్రేమ , సేవ , త్యాగం నేర్పిన దారిలో నడవడానికే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలుపుతూ క్రీస్తు కై పరుగు నిర్వహిస్తున్నామని చర్చ్ ప్రీస్టులు, గురువులు తెలిపారు. అనంతరం అతిధులు గాలిలోకి బెలున్స్ వదిలారు , ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ జండా ఊపి పెరుగును ప్రారంభించారు , పార్క్ రోడ్ లోని క్యాథలిక్ చర్చ్.లో ప్రారంభమై సి యస్ ఐ చర్చ్ , స్టేట్ బాంక్ సర్కిల్లో ఐదు రోడ్ల కూడలి నుండి మౌర్య ఇన్ , రాజవిహార్ , కలెక్టరేట్ మీదుగా సి కాంప్ ప్రార్థన మందిరంలో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కర్నూల్ టి డి పి ఇంఛార్జి టి జి భారత్ పాల్గొని అభినందనలు తెలిపారు , నగరంలో ని పలు చర్చ్ సంఘాల సభ్యులు క్రైస్తవుల జండాలు తో క్రీస్తూ లోక రక్షకుడు , క్రీస్తు లోకానికి వెలుగుగా వున్నాడని , క్రీస్తు లోక రక్షకుడు అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ కార్యనిర్వాహక కమిటీ జాన్ చంద్రమోహన్ , పి సునీల్ కుమార్ , పాల్ విజయ్ కుమార్ , సుశాంత్ , సుధాకర్, ఈ ఎస్ టి సభ్యులు స్టాన్లీ జోన్స్ , డేవిడ్ పాల్ , సోమన్న , జైపాల్ , భాను సాగర్ , శాంత కుమారి , ప్రకాష్ ,ఇమ్మునియెల్ మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కోదండ రాముని చక్రస్నానం

## ధ్వజావరోహణంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**ఒంటిమిట్ట, ఏప్రిల్8, ప్రబాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గోని పుణ్యస్నానాలు ఆచరించారు.ఆలయంలో ఉదయ ం 4 గంటలకు సుప్రబాతంతో స్వామివారిని మెల్కోలిపి ఆలయ శుద్ది,ఆరాధన నిర్వహించారు.ఉదయం 9.30 గంటలకు లక్ష్మణ సమేత సీతారాములు వారు తిరుచ్చిలో సుదర్శన చక్రతాళ్వార్ పల్లకిలో ఊరేగింపు పుష్కరిణివద్దకు వేంచేశారు.ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారమలక్ష్మణు సరసనచక్రత్తా శ్వార్ల పాలు, పెరుగు,తేనె, పసుపు, చందనతో ఆభిషేకాలు ఆందుకున్నరు.ఆనంతరం ఆర్చకులువేద మంత్రోచ్చారణనడుమశాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ద్వజావ రోహణంతో కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్‌బాబు,సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, టెంపుల్ ఆదికారి ధనుంజయ , ఆలయ ఆర్చకులు పాల్గోన్నరు.

# తెలుగు అకాడమీలో ఉద్యోగాల నోటిఫికేషన్ నిజం కాదు

## అకాడమీ డైరెక్టర్ వి.రామకృష్ణ

**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు అకాడమీలో ఉద్యోగాల భర్తీ అంటూ ప్రచారంలో ఉన్న నోటిఫికేషన్ సరికాదని ఆ అకాడమీ వెల్లడించింది.ఈ ప్రకటన పూర్తిగా నకిలీదని తెలుగు,సంస్కృత అకాడమీ డైరెక్టర్ వి.రామకృష్ణ స్పష్టం చేసారు.ఇటువంటి తప్పుడు నోటిఫికేషన్ల పట్ల అభ్యర్దులు అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు. తెలుగు అకాడమీ విజయవాడ పేరుతో ఇటీవల ఓ నోటిఫికేషన్ బయటకొచ్చింది. అకడమిక్ సర్వీస్‌లో 78 పోస్టులు,అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్‌లో 156 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ బయటకొచ్చింది. అకడమిక్ సర్వీసెస్‌లో 78 పోస్టులు,అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్‌లో 156 పోస్టుల భర్తీ నోటిపికేషన్ అంటూ ఓ ఫేక్ నోటిఫికేషన్ ఒకటి వాట్సాప్ గ్రూపుల్లో సర్క్యులేట్ అవుతోంది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అకాడమీ పేరుతో ఒక ఫేక్‌వెబ్‌సైట్‌ను సృష్టించి అందులో ఆ నకలీ నోటిపికేషన్ అందుబాటులో ఉంచారు.దరఖాస్తు ఫీజు రూ. 500లుగా ప్రకటించారు.ఎలాంటి రాత పరీక్ష లేకుండా నియామకాలు నిర్వహిస్తున్నట్లు ఆ నోటిపికేషన్‌లో పేర్కొన్నారు.ఈప్రకటనపై అనుమానం తలెత్తిన కొంతమంది అభ్యర్దులు ఈ విషయాన్ని అకాడమీ దృష్టికి తీసుకుని వెళ్ళారు.వెంటనే స్పందించిన సిబ్బంది విజయవాడ పోలీస్ కమీషనర్ ఫిర్యాదు చేసారు. ఏపీలో కొత్తగా ఏర్పాటైన తెలుగు అకాడమీకి ఇంకా వెబ్‌సైట్‌ను సిద్ధం చేయలేదని, ఏ రకమైన ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ కుడా ఇవ్వలేమని ప్రకటనలో డైరెక్టర్ స్పష్టం చేసారు.

# గురుదక్షిణామూర్తికి అభిషేకాలు: విశేషాలంకారాలు

## భక్తులతో కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవతలకు ఒక్కొక్క రోజు ప్రత్యేకాభిషేకాలు,అలంకారాలతో కళ కళ లాడుతున్నాయి. అంతేకాక రాహుకేతు దోష నివారణ దివ్యక్షేత్రంగా,కాలసర్పదోష నివారణ క్షేత్రంగా భారత దేశంలో ప్రసిద్ది చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న స్వామి సన్నిదికి వచ్చే భక్తులు పరివారదేవతల సేవలు, అలంకారాలను చూసి తరిస్తున్నారు. ఈ నేపధ్యంలో వచ్చిన భక్తుల కన్నుల పండువగా ఆలయాధికారి వికె సాగర్‌బాబు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం



ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే దర్శనమిచ్చే గురువుకు అభిషేకాలు, విషాలంకరణలతో ఆకట్టుకుంటున్నాయి. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. క్షత్రపాలకునికి విశేషాలంకరణలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. వాయులింగేశ్వరుని క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్బంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. గురువుకు ప్రత్యేకాభిషేకాలు: ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్బంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు.

# ఢిల్లీ కేపిటల్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు

## హ్యాట్రిక్ ఓటమి మూటగట్టుకున్న ఢిల్లీజట్టు




**గువాహతి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ రాతమారలేదు. ఐపిఎల్ 2023లో మరో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తోశనివారం జరిగిన పోరులో ఢిల్లీకేపిటల్స్ 57 పరుగుల తేడాతో ఓడిపోయింది. పరాజయాలతో హ్యాట్రిక్ పూర్తిచేసింది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 142 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 55 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు కూడా రాబట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ చాహల్‌లు చెరో మూడు వికెట్లుతో మెరుపులు మెరిపించారు. అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. భారత లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్ వేసిన బౌల్ట్ పృథ్వీషా, మనీశ్‌పాండేలను వరుసబంతుల్లో ఔట్‌చేసాడు. రైలీ రోసో 14 పరుగులతో మరోసారి విఫలం అయ్యాడు. లలిత్‌యాదవ్ 24 బంతుల్లో 38 పరుగులుచేసి ఐదు బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో వార్నర్ నెమ్మదిగా ఆడాడు. దాంతో అవసరమైన రన్‌రేట్ ఓవర్‌ఓవర్‌కు పెరుగుతూ వచ్చింది.

నాలుగో వికెట్‌కు వార్నర్‌తోకలిసి 64 పరుగులు జోడించిన తర్వాత లలిత్‌యాదవ్ ఔట్ అయ్యాడు. కాసేపటికే అక్షర్‌పటేల్ రెండు, రోవహన్‌పావెల్ రెండు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. వార్నర్ నిలబడ్డా మరీ నెమ్మదిగా ఆడటంతో అర్థ సెంచరీచేసాడే తప్ప జట్టును గెలిపించలేదు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 199 పరుగులుచేసింది. జోస్ బట్లర్ 51 బంతుల్లో 79 పరుగులుచేసాడు. 11 ఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ 31 బంతుల్లోనే 60 పరుగులుచేసాడు. 11ఫోర్లు ఒకసిక్స్ సాధించాడు. ఢిల్లీ బౌలర్లపై బౌండరీల వర్షంకురిపించాడు. చివరిలో షిమ్రన్ హిట్‌మెయిర్ 21 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.

రాయల్స్‌లో ఓపెనర్లు జైస్వాల్‌శుభారంభంచేసాడు. ఖలీల్ అహ్మద్‌వేసిన తొలి ఓవర్‌లో జైస్వాల్ ఫోర్లు కుపి రించాడు. ఢిల్లీ కేపిటల్స్‌నుఉ ఓ ఆట ఆడుకున్నాడు. రాజస్థాన్ స్కోరు బోర్డు రాకెట్‌వేగంతో దూసుకు పోయింది. తొలి వికెట్‌కు 98 పరుగులుజోడించిన తర్వాత జైస్వాల్ ఔట్ అయ్యాడు. కాసేపటికే కెప్టెన్ సంజూ శాంసన్ డకౌట్‌కాగా రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో నిరాశ పరిచారు. అప్పటివరకూ నెమ్మదిగా ఆడిన జోస్ బట్లర్ జోరుపెంచి ఫోర్లు వర్షం కురిపించాడు. హెట్‌మెయిర్ కూడా రెచ్చిపోవడంతో రాయల్స్ స్కోరు పరుగులుపెట్టింది. రాజస్థాన్‌కు భారీ స్కోరు వచ్చింది.

## ఐకాన్‌స్టార్‌కు వార్నర్ వెరైటీ బర్త్‌డే విషెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంత ఇష్టమో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌నటించిన పుష్ప, అలవైకుంఠపురంలో సినిమాలను వార్నర్ బాగా ఫాలో అయ్యాడు. వైకుంఠపురం సినిమాలోని బుట్టబొమ్మ పాటకు మైదానంలో కాలుకదిపాడుకూడా. అలాగే క్రికెటర్లలో మొట్టమొదటిసారి పుష్పస్టైల్‌చూపించిందికూడా వార్నరే. వార్నర్ ఒక్కడే కాదు ఆతడి పిల్లలకు కూడా ఇష్టం. అందుకే అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా ఆతనికి విడియోద్వారా ఆసీస్‌స్టార్ విషెస్ పంపాడు. హ్యాపి బర్త్‌డే టు అల్లు అర్జున్ అని వార్నర్ పేర్కొనట్లుగా విడియో ఉంది. ఇక చివరిలో అయితే ఆతని చిన్నారి కూతురుకూడా హ్యాపిబర్త్‌డే టుయు పుష్ప అని విషెస్ చెప్పింది. తాముకూడా పుష్ప2 కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని వార్నర్ ఈవిడియోలో చెప్పాడు. ఈవిడియోను ఫ్యాన్స్ నెట్టింట వైరల్‌చేస్తున్నారు. అల్లు అర్జున్‌క్రేజ్ మామూలుగా లేదనిఈ విడియో సాక్ష్యం చాలని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు.

## ఐపిఎల్ సీజన్లలో వార్నర్ రికార్డ్‌బ్రేక్




**గువాహతి:** ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఐపిఎల్‌లో అరుదైన మైలురాయిని చేరాడు. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద వార్నర్ ఐపిఎల్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్నాడు. 165 ఇన్నింగ్స్‌లోనే వార్నర్ ఈ ఫీట్ సాధించాడు. కోహ్లి, ధావన్‌ల రికార్డును బ్రేక్ చేసి ఐపిఎల్‌లో అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్న తొలి విదేశీ ఆటగాడిగానిలిచాడు.

ఇదే ఆరువేల పరుగూల మార్క్ అందుకోడానికి కోహ్లి 188 ఇన్నింగ్స్, శిఖర్‌ధావన్ 199 ఇన్నింగ్స్‌లు తీసుకున్నారు. కానీ వార్నర్‌కు మాత్రం 165 ఇన్నింగ్స్‌లోనే రికార్డు దక్కింది. ఇక ఐపిఎల్‌లో అత్యధికపరుగులచేసిన జాబితాలో వార్నర్‌మూడోస్థానంలో ఉన్నాడు. తొలిస్థానంలో కోహ్లి 6727 పరుగులు, 225 మ్యాచ్‌లతో ఉంటే శిఖర్‌ధావన్ 6370 పరుగులు 208 మ్యాచ్‌లతో రెండోస్థానంలోనిలిచాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువ పరుగులుచేసిన బ్యాటర్లలో వార్నర్ బ్యాటింగ్ యావరేజ్‌ది బెస్ట్ అని చెప్పాలి. వార్నర్ సగటు 42.28 కాగా, స్ట్రైకరేట్ 140.08గా ఉంది. ఇకస్ట్రైకరేట్ పరంగా ఎబి డివిలియర్స్ 151.68, క్రిస్‌గేల్ 148.906 తర్వాత వార్నర్‌కు మాత్రమే 140 స్ట్రైకరేట్ కలిగి ఉన్నట్లు తేలింది.




# ధోనీ కెప్టెన్సీపై నోడౌట్

## చికాకు రప్పించడంలో నంబర్ వన్: రాబిన్ ఊతప్ప

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్‌కింగ్స్ ఈరోజు ముంబయి ఇండియన్స్‌తో తలపడుతోంది. గుజరాత్ టైటాన్స్‌చేతిలో ఓడిన చెన్నై లఖ్‌నవూమీద పోరాడి 12 పరుగుల తేడాతో విజయం సాధించింది తొలిమ్యాచ్‌లో విజయం అనంతరం ధోనీ కెప్టెన్సీపై టీమిండియా మాజీక్రికెటర్ వీరేంద్రసెహ్వాగ్ అసంతృప్తి వ్యక్తంచేసారు. ఇంతకుముందున్న పదునైన కెప్టెన్సీ పటిమలేదన్నాడు. అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలకు విభిన్నంగా మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప స్పందించాడు. ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై ఎలాంటి అనుమానాలు అనవసరమన్నాడు. ధోనీ ప్రత్యర్థిగా ఆడాలంటే చాలా చికాకు వస్తుందని అన్నాడు. గతంలో సిఎస్కేకుప్రత్యర్థిగా చాలా మ్యాచ్‌లు ఆడానని, నాకు ఎప్పుడూ చికాకు వచ్చేదని, ధోనీ ఆడే సమయంలో తాను ఇరిటేట్ అయ్యేవాడినని ఒక మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ బౌలింగ్‌చేస్తే ఫైన్‌లెగ్‌లో ఎవరినీ ఉంచేవాడుకాదని, ఒకే ఆఫ్‌సైడ్‌వేస్తాడు కాబటి బౌండరీ కొట్టాలని భావించేవాడినని కానీ అదే బంతికి పెవిలియన్‌కు చేరా. ఎక్కడికైతే కొట్టకూడదని బ్యాటర్లు భావిస్తారో ఆవైపే ఆడేలా చేయడం ధోనీ ప్రత్యేకత. బ్యాటర్‌మైండ్‌తో ఎంఎస్ ఆడతాడు. విభిన్నంగా ఆలోచించే అవకాశం బ్యాటర్లకు ఇవ్వడు. బౌలర్లకు ఎన్నో ఛాన్స్‌లిస్తాడని, ఎక్కడ వేయాలని వారు భావిస్తారో ముందే పసిగట్టేస్తాడని దేవదుత్ పడిక్కల్ బంతిని పైకి లేపేస్తాడు. ఆతడు ఆలాంటి షాట్లు బాగా ఆడతాడు. ఇలాంటి షాట్లనే ఆడేలా ఆతడిపై ఒత్తిడితెచ్చి మరీధోనీ తన బౌలర్లతో వికెట్ తీయిస్తాడు. దీనితో ఫైన్‌లెగ్ స్థానంనుంచి ఫీల్డర్‌ను లెగ్‌గల్లీప్లేస్‌కు తెస్తాడని ఉతప్ప అన్నాడు. గతసీజన్‌లో చెన్నైకు ఆడిన ఊతప్ప అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్‌కు కూడా ఆడాడు.

## ఐపిఎల్ మ్యాచ్‌లో కావ్యమారన్ హిప్‌హిప్ హుర్రే



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రెండో ఓటమిని సన్‌రైజర్స్ చవిచూసినా ఆ జట్టు ఫ్రాంచైజీ యజమాని కావ్యమారన్‌మాత్రం చిరునవ్వుతోనే కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో లక్నో జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ ఓడినా సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్‌మాత్రం నెట్టింట్లో వైరల్ అవుతోంది. హైదరాబాద్ నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యఛేదనకు లక్నో బ్యాటర్లు బరిలోకి దిగారు. అయితే మంచి ఫామ్‌లో ఉన్న కైల్ మేయర్స్ రెండుఫోర్లు కొట్టి ఊపుమీదున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోను అర్థశతకాలు బాదిన మేయర్ మరోసారి భారీ స్కోరు చేస్తాడేమోనని అంతా భావించారు. ఇంపాక్ట్‌ప్లేయర్ ఫరూఖి వేసిన బంతికి భారీ షాట్‌కు యత్నించి మయాంక్ అగర్వాల్‌చేతికి చిక్కాడు. దీంతో 13 పరుగులకే మేయర్స్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కావ్య మారన్ ఆనందంతో చేసిన హంగామా సోషల్‌మీడియాలో వైరల్ అయింది. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె సంతోషం అంతా ఆవిరైపోయింది. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది.

# వాణిజ్యం

## ముద్రా రుణాలు రూ.23.2 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం (పిఎంఎంవై) కింద 40.82 కోట్ల మంది లబ్ధిదారులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రూ.23.2 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 8, 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన పిఎంఎంవై పథకం ద్వారా చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు 10 లక్షల రూపాయల రుణాన్ని అందిస్తారు. దీని కింద బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు అర్హులైన లబ్ధిదారులకు రుణాన్ని అందచేస్తాయి. పిఎంఎంవై 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి మార్చి 24, 2023 నాటికి 40.82 కోట్లమంది లబ్ధిదారులకు సుమారు రూ.23.2 లక్షల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఎంఎస్‌ఎంఇల వృద్ధి భారీగా దోహదపడింది. దేశీయ ఉత్పత్తులు భారీగా పెరిగాయని కూడా ఆమె అన్నారు. పిఎంఎంవై అట్టడుగు స్థాయిలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పనలో సహాయపడింది. ముఖ్యంగా ఈ పథకం కింద 68శాతం ఖాతాలు మహిళా పారిశ్రామికవేత్తలకు చెందినవి కాగా, 51 శాతం ఖాతాలు ఎస్‌సి, ఎస్‌టి, ఎబిసి వర్గాలకు చెందినవి. భారత్‌లో తయారీకి ఎంఎస్‌ఎంఇలు ఊతమిస్తున్నాయని, వాటి ఏర్పాటుకు ముద్ర యోజన పథకం ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ పథకం వల్ల క్షేత్ర స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు దేశం ఆర్థికంవృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలుఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు, తరుణ్‌రుణాల కింద రూ.5-10లక్షల మేర ఆర్థికతోడ్పాటు అందిస్తారు. లబ్ధిదారులు మూల ధనంలో పది శాతాన్ని సమకూర్చుకుం టే, మిగతా 90శాతాన్ని రుణంగా అందుకోవచ్చు. అయితే మొత్తంరుణాల్లో 83శాతం రుణాలు శిశు రుణాలు ఉండగా, 15శాతం కిశోర్ రుణాలు ఉన్నాయి. తరుణ్ రుణాలు రెండు శాతం మాత్రమే ఉండడం విశేషం. కోవిడ్ సమ యంలో అడ్డంకులు ఎదురైనప్పటికీ ఈ పథకానికి సంబంధించి అనుకున్న లక్ష్యాలు సాధించినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.




## మాంద్యంలోనూ భారత్ వెలుగులు: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు రోజురోజుకూ దారుణంగా మారుతున్నాయి. దీనికి కరోనా నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వరకు అనేక కీలక కారణాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి ఎలా ఉండనుందనే దానిపై ఐఎంఎఫ్ చీఫ్ సంచలన ప్రకటన చేశారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3శాతం కంటే తక్కువగా ఉండనుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తెలిపారు. మరికొంత కాలం పాటు ఆర్థిక కార్యకలాపాలు మందంగానే కొనసాగుతాయని ఆమె తెలిపారు. రానున్న ఐదేళ్లలో 3శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు కానుందని వెల్లడించారు. 1990 నుంచి ఇది అత్యల్పంగా ఉంది. గడచిన రెండు దశాబ్దాల సగటు 3.8శాతం కంటే తాజా అంచనాలు తక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యేడాది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్, చైనాల వాటా సగం ఉంటుందని ఐఎంఎఫ్ తాజా నివేదికలో వెల్లడించింది. అల్పాదాయ దేశాలకు వృద్ధి మందగమనం చాలా పెద్ద దెబ్బ అని ఆమె అన్నారు. దీని కారణంగా ఆయా దేశాల్లో పేదరికం, ఆకలి కేకలు మరింతగా పెరగవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భంలో వచ్చే వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అత్యంత ముఖ్యమైన సమస్యలను విధాన రూపకర్తలు చర్చించనున్నారు. భారీగా వడ్డీరేట్ల పెంపులు జరుగుతున్న క్రమంలో ఈ సమావేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందినదేశాల్లో 90శాతం తమ వృద్ధి రేటులో తగ్గుదలను అంచనా వేస్తున్నాయని ఐఎంఎఫ్ చీఫ్ పేర్కొన్నారు. చిన్న దేశాలకు ఎగుమతుల డిమాండ్ తగ్గుదల కారణంగా రుణ ఖర్చులు అధికమైతాయని ఐఎంఎఫ్ తెలిపింది. అయితే 2008 సంక్షోభం తర్వాత గ్లోబల్ బ్యాంకింగ్ వ్యవస్థలో తాజా సంక్షోభం చాలా దేశాల్లో ప్రకంపనలు సృష్టించడంపై చర్చ కొనసాగుతోంది.




## చందాకొచ్చర్ దంపతులపై సిబిఐ చార్జిషీట్

**ముంబై, ఏప్రిల్ 8:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీఎండి, సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, విడియోకాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌లపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. రూ.3,250 కోట్ల రుణం మోసం కేసులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-బి నేరపూరిత కుట్ర, 409 నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, అవినీతి నిరోధక చట్టంలోని నిబంధనల కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. విడియోకాన్ గ్రూపునకు అనుకూలంగా వ్యవహరిం చారనే ఆరోపణలతో ఐసిఐసిఐ బ్యాంకు సిఇఒగా 2018లో చందా కొచ్చర్ వైదొలిగారు. 2012లో బ్యాంకు సిఇఒ హోదాలో రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయడం, అది నిరర్ధక ఆస్తిగా మారడంతో తద్వారా ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో భాగంగానే తాజాగా వేణుగోపాల్ ధూత్, చందాకొచ్చర్‌తో పాటు ఆమె భర్తపై సిబిఐ అధికారులు ఛార్టిషీట్ దాఖలు చేశారు.



## బంగారం ధరల్లో అనిశ్చితి..

**ముంబై, ఏప్రిల్ 8:** భారతదేశంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. విపరీతంగా బంగారం ధరలు పెరగడం, ఆపై కొద్దిగా బంగారం ధరలు తగ్గడం నిత్యకృత్యంగా మారింది. బంగారం ధరలు 60వేల రూపాయల మార్కును చేరుకుంటాయని గత కొంతకాలంగా చెబుతున్నదే నిజమైంది. ప్రస్తుతం 60వేలను దాటి కొనసాగుతున్న బంగారం ధరలు సామాన్యా, మధ్యతరగతి ప్రజలకు బంగారం కొనుగోలు చేయాలని పరిస్థితిని తీసుకువచ్చాయి. ఇదిలా ఉండగా, శనివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో హైదరాబాద్‌లో శనివారం బంగారం ధర 22 క్యారెట్లు రూ.55,800గా ఉండగా, 24క్యారెట్లు 10గ్రాముల బంగారానికి రూ.60,870గా ట్రేడవుతున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, రాజమంత్రి, కాకినాడ తదితర ప్రధాన నగరాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,870గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,950గా ఉండగా, 24 క్యారెట్లు 10గ్రాముల పసిడి ధర రూ.61,020గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,800గా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,870గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,920గా ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి బంగారం ధరలలో తగ్గుదల పెద్దగా ఉంటుంది అన్న భావన నిపుణుల లోనూ వ్యక్తం కావడం లేదు. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో గణనీయంగా మార్పులు జరుగుతాయని భావిస్తున్నారు. బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. బంగారం ధర 70వేల రూపాయలకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్న పరిస్థితి ఉంది. అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులతో పాటు, గత కొంతకాలంగా బంగారం ధరల ట్రెండ్ ఈ అనుమానానికి కారణంగా మారింది.



## వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

**ముంబై, ఏప్రిల్ 8:** ఇటీవల ఆర్‌బిఐ తీసుకున్న చర్యల కారణంగా ఎఫ్‌డిలపై వడ్డీని పెంచుతున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్ల డించింది. ఈ బ్యాంకు ఇప్పుడు 7 రోజుల నుంచి 10సంవత్సరాల్లో మెచ్యూర్‌అయ్యే డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 2.75శాతం నుంచి 6.20 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 3.25శాతం నుంచి 6.70శాతం వరకు అందిస్తోంది. 390 రోజుల కంటే 12 నెలల 25 రోజుల నుంచి 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు సాధారణ వ్యక్తులకు గరిష్టంగా 7.20శాతం వడ్డీ, సీనియర్ సిటి జన్లకు 7.70శాతం వడ్డీరేటు అందిస్తుంది. 91-120 రోజులమధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 4శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే 180 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6.50 శాతం అందిస్తుంది. అయితే 181రోజుల నుంచి 363 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6శాతం వడ్డీరేటును అందిస్తుంది. 364 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 7శాతం వడ్డీ అందిస్తుంది. అలాగే 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీరేటు 7.00 శాతంగా ఉంది. మూడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై వడ్డీరేటు 6.50శాతం, కానీ నాలుగేళ్లలోపు ఉన్న డిపాజిట్లపై 6.25శాతం మాత్రమే వడ్డీ అందిస్తుంది. అయితే కోటక్ మహీంద్రా బ్యాంకు వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ కనిష్టంగా రూ.5వేలతో ప్రారంభించ వచ్చు. అయితే దీనికి గరిష్ట పరిమితి లేదు. అలాగే ఖాతాదారులు నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెట్టవచ్చని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.




## చాట్‌జిపిటి నుంచి శాంసంగ్ రహస్యాలు లీక్

**సియోల్, ఏప్రిల్ 8:** ప్రముఖ సౌత్ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్‌కు చెందిన రహస్య సమాచారం చాట్‌జిపిటి చేతికి చిక్కింది. కంపెనీకి చెందిన రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా శాంసంగ్ ఉద్యోగులు చాట్‌జిపిటికి అనుమతి ఇచ్చారు. ఇలా 20 రోజుల్లో మూడుసార్లు కాన్ఫిడెన్షియల్ డేటా చాట్‌జిపిటికి యాక్సెస్ ఇవ్వడంతో తప్పిదానికి కారణమైన ఉద్యోగుల్ని సంస్థ తొలగించినట్లు తెలుస్తోంది. కానీ ఉద్యోగుల తొలగింపుపై శాంసంగ్ స్పందిం చలేదు. సెమీ కండక్టర్ విభాగానికి చెందిన ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ విషయంలో ఏదైనా సమస్యలు తలెత్తి వాటిని పరిష్కరించేందుకు వీలుగా చాట్‌జిపిటిని వినియోగించేందుకు శాంసంగ్ అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఆ విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి కొత్త ప్రోగ్రామ్ గురించి సోర్స్‌కోడ్ కావాలని చాట్‌బాట్‌ను కోరాడు. అందుకు శాంసంగ్ సెమీకండక్టర్‌కు సంబంధించిన అత్యంత సున్నితమైన డేటాను చాట్‌జిపిటికి షేర్ చేశాడు. ఈ అంశంపై శాంసంగ్ సిఇఒ హాన్ జోంగ్ హీ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఒక నివేదిక వెల్లడించింది. చాట్‌జిపిటి వినియోగం విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదని వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొంది. అంతేకాకుండా చాట్‌జిపిటి లాంటి థర్డ్ పార్టీ చాట్‌బాట్‌ల అవసరం లేకుండా సొంత చాట్‌బాట్‌లను తయారుచేసే పనిలో శాంసంగ్ నిమగ్నమైందని రిపోర్ట్ తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14